


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త



50 కిలోల బాక్సింగ్‌లో గోల్డ్ సాధించిన నిఖత్ జరీన్



75 కిలోల బాక్సింగ్‌లో గోల్డ్ సాధించిన లవ్లీనా బోర్గోహెయిన్

6లో

epaper.vaartha.com WWW.VAARTHA.COM

రాజమహేంద్రవరం fb.com/vaartha

PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-3-2023 సోమవారం సంపుటి : 29 సంచిక : 55, పేజీలు : 12 వెల : 6.50


6వ 'బాహుబలి'

## రాకెట్ సక్సెస్

కక్ష్యలోకి 36 వన్‌వెబ్ ఉపగ్రహాలు

ఐదు నెలల్లో వెయ్యి కోట్ల వాణిజ్య లాభం

ప్రపంచం చూపు మన షార్ వైపు

ఈ విజయం గగన్‌యాన్‌కు సరికొత్త ఊపు: సోమనాథ్



ఆదివారం శ్రీహరికోట నుంచి అంతరిక్షానికి దూసుకెళ్లిన ఎల్‌విఎం3-ఎం3 రాకెట్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి/ శ్రీహరికోట**

భారత అంతరిక్ష పరిశోధనాసంస్థ అతిపెద్ద రాకెట్లను తయారు చేయడం ప్రారంభించిన తర్వాత డబుల్ హ్యాట్రిక్ సొంతం చేసుకుంది. వరుసగా ఆరు జీఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్లను విజయవంతంగా ప్రయోగించారు. ఆదివారం ఉదయం ముందుగా ప్రకటించిన దానికి 20 సెకన్లు ఆలస్యంగా 9 గంటల 20 సెకన్లకు శ్రీహరికోటలోని సెకండ్ లాంచ్‌ప్యాడ్ నుంచి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో రూపొందించిన జీఎస్ఎల్‌వి మార్క్3 రాకెట్ అంతరిక్షానికి దూసుకెళ్లింది. ప్రయోగ సమయంలో 43.5 మీటర్ల పొడవు, 643 టన్నుల బరువు ఉన్న ఈ మూడు దశల రాకెట్ 20 నిమిషాల వ్యవధిలోనే ఉపగ్రహాలను విడిచిపెట్టడం మొదలుపెట్టింది. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన అతిపెద్ద సంస్థ వన్‌వెబ్ వారి 36 ఉపగ్రహాలను ఈ రాకెట్ అంతరిక్షానికి మోసుకెళ్లింది. ఈ ఉపగ్రహాల బరువు 5వేల 805 కిలోలు కాగా, మన భారత బాహుబలి రాకెట్ కొంచెం తక్కువగా ఆరు టన్నుల ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలోకి సునాయాసంగా మోసుకెళ్లగలదని నిరూపించింది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్. సోమనాథ్‌తోపాటు స్వదేశీ, విదేశీ శాస్త్రవేత్తలు, ప్రముఖులు శ్రీహరికోటలోని మిషన్‌కంట్రోల్ సెంటర్ నుంచి ఈప్రయోగాన్ని వీక్షించారు. పూర్తి కమర్షియల్ ప్రయోగంకావడంతో భారత్‌కు ≫2



షార్‌లో మాట్లాడుతున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

## పెరుగుతున్న కరోనా

ఒక్క రోజులో 1890 కేసులు నమోదు



**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో కరోనా కేసులు మళ్లీ పెరుగుతున్నాయి. ఓవైపు ఎక్స్‌బిబి వేరియంట్ కేసులు రానురాను పెరుగుతున్నాయి. మరోవైపు ఇన్‌ఫ్లుయేంజా కేసులు కూడా ఉధృతం అవుతున్నాయి. గడచిన 149 రోజుల్లో ఎన్నడూ లేని విధంగా కరోనా కొత్తకేసులునమోదయ్యాయి. గడచిన 24గంటల్లో దేశంలో 1890కేసులు నమోదుకాగా ఏడుగురు చనిపోయారని కేంద్ర ఆరోగ్య శాఖప్రకటించింది. గత ఏడాది అక్టోబరులో ఇదే రోజు 2208 కేసులు నమోదయ్యాయని ఆరోగ్య శాఖ వివరించింది. మహారాష్ట్ర, గుజరాత్‌లలో ఇద్దరు చొప్పున మరణించారు. ముగ్గురు కేరళలోను మరణించినట్లు తేలింది. రోజువారి పాజిటివిటీరేటు 1.56శాతంగా ఉంటే వారం ప్రాతిపదికన చూస్తే 1.29శాతంగా ఉంది. కొవిడ్‌కేసులు మొత్తంగా ఇపుడు దేశంలో 4.47 కోట్లవరకూ ఉన్నాయి. ప్రకియాశీలకేసులు మొత్తంకేసుల్లో 0.02శాతంగా ఉన్నాయి. జాతీయస్థాయిలో కరోనా రికవరీ ≫2

## పాఠశాల బాలికల ఆరోగ్యానికి రక్ష

విద్యార్థుల సమస్యలపై ప్రత్యేక దృష్టి

7 నుంచి 12వ తరగతి విద్యార్థినులకు ఉచితంగా శానిటరీ నాప్‌కిన్స్

రక్తహీనత నివారణకు విటమిన్ ట్యాబ్లెట్లు: సీఎం జగన్



**విజయవాడ, మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని పాఠశాల విద్యార్థినిల ఆరోగ్యం పట్ల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది. వారికి వ్యక్తిగత భద్రతతో పాటుగా వారికి పౌష్టికాహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంది. బాలికల వ్యక్తిగత శారీరక పరిశుభ్రత కోసం కీలకంగా శ్రద్ధపెట్టింది. దాంతో పాటు వారిలో రక్తహీనత తదిర సమస్యల పరిష్కారానికి ప్రత్యేకంగా బి12 ఇతర ట్యాబ్లెట్లు అందిస్తోంది. విద్యార్థిని, విద్యార్థుల ఆరోగ్యానికి ప్రణాళికయుతంగా చర్యలు చేపట్టింది. సీఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా పాఠశాలల విద్యార్థుల ఆరోగ్య పరిస్థితుల పట్ల ప్రభుత్వం పూర్తి శ్రద్ధను కనబరుస్తోంది. తరచు ఆరోగ్యకార్యకర్తలు. ఎఎన్ఎంలు విద్యాసంస్థలను తనిఖీ చేయాలి. వారికి అవసరమైన వైద్యపరీక్షలు. ఆరోగ్య సమస్యలు పరిష్కరించాలని సీఎం జగన్ సమగ్ర అవగాహనతో ప్రాథమిక వైద్య ఆరోగ్య శాఖ వ్యవహరించాలని ఆదేశించారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలలను నిత్యం తనిఖీ చేసే దిశలో వైద్యఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థుల్లో విటమిన్ లోపాలు, కంటి. దంత సమస్యలుంటే గుర్తించి తదనుగుణంగా చర్యలు తీసుకోవాలన్నారు. కంటివెలుగు, చిరునవ్వు కార్యక్రమాల ద్వారా దృష్టిలోప నివారణకు మన ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు అనుగుణంగా కార్యచరణ చేపట్టాలన్నారు. బాలిక ఆరోగ్య సంరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. వేసవి తీవ్రత ఇతరంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అభివృద్ధి సలహామండళ్ళు విద్యార్థుల ఆరోగ్యంపై దృష్టి పెటాలన్నారు. రాష్ట్రంలో విద్యా, వైద్యఆరోగ్యసేవలపైన. ఇతర సంక్షేమ కార్యక్రమాలపైన సంబంధిత అధికారులకు సీఎం వైఎస్ జగన్మోహనరెడ్డి ఆదేశించారు. విద్యాసంస్థల్లో ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారాన్ని ఆరోగ్య సిబ్బంది ప్రత్యేకంగా తీసుకోవాలన్నారు. ఆశా వర్కర్లు, ఎఎన్ఎంలు పాఠశాలలను తరచుగా సందర్శించాలన్నారు. అక్కడి పరిస్థితులపై అవగాహనతో పాటుగా ఆరోగ్య భద్రత విషయంలో ఎప్పటికప్పుడు మార్గదర్శనం చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. దేశంలో కరోనా కొత్త వెరెంట్ ఉందనే కథనాల నడుమ. ప్రతి పాఠశాలల్లో విద్యార్థులు మాస్కులు ధరించి వస్తున్నారా లేదా. శానిటైజేషన్, భౌతిక దూరం పాటిస్తున్నారా లేదా అన్న అంశంపై శ్రద్ధ పెట్టాలన్నారు. వీటితో పాటు విద్యార్థుల సాధారణ ఆరోగ్య పరిస్థితులు, వారికి ఆరోగ్యవంతమైన, నాణ్యమైన పోషక విలువలతో కూడిన ఆహారం అందుతున్నది లేనిది గమనించాలన్నారు. ఆరోగ్య కార్యకర్తలు, ఎఎన్ఎంలు తరచు విద్యార్థులకు హెల్త్ చెకప్‌లు ≫2

## అది మరో 'డ్రామా'!

కోడికత్తి, బాబాయి హత్యలా కొత్త రాజకీయానికి తెరలేపుతున్నారు

ప్రశ్నించేవారి గొంతు నొక్కడానికి సజ్జల వంటివారున్నారు

మాజీమంత్రి ఆనం ధ్వజం



**నెల్లూరు,మార్చి26,ప్రభాతవార్త:** రాష్ట్రంలో రాజకీయ అవసరాలకోసం కోడికత్తి, బాబాయి హత్య లాగా కొందరు వైసిపి నేతలు మరో డ్రామాకి తెర లేపుతున్నారని మాజీమంత్రి, వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి విమర్శించారు. నాలుగు దశాబ్దాల తన రాజకీయ ప్రస్థానం ప్రజల కోసమే పనిచేసినట్లు ఆనం చెప్పుకొచ్చారు. ఆదివారం తూర్పు గోదావరికి చెందిన రాపాక వరప్రసాద్ తనకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పదికోట్లు టిడిపి నేతలు ఇవ్వజూపారని ఆరోపించడం, వైసిపి నేతలు మరో డ్రామాకి తెరతీయడమేనని ఆనం వివరించారు. గత రెండు, మూడు రోజులుగా వైసిపి నేతలు ఎమ్మెల్సీ ఎన్నికలపై బహిష్కరణ నేతలైన ఆనం రామానారాయణరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డిలపై పలు ఆరోపణలు చేశారు. దీంతో శ్రీధర్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి ఈ పాటికే వైసిపి నేతలపై విమర్శలు సందిస్తూనే వివరణ ఇచ్చారు. కానీ ఆనం మాత్రం ఆదివారం తనను కలిసిన పాత్రికేయులతో పలు విషయాలను ప్రస్తావించారు. నేరుగా ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డిని టార్గెట్ చేసి మాట్లాడారు. ప్రశ్నిస్తే గొంతునొక్కడానికి సజ్జల లాంటి వారు ఉన్నారన్నారు. నా ఓటు ఎవ్వరికి వేశానో సజ్జల రామకృష్ణారెడ్డి ఎలా చెబుతారో తెలియజేయా లన్నారు. ఆత్మప్రమోదం మేరకే ఓటు వేశానని చెప్పారు. తన నియోజకవర్గంలో రాజ్యాంగేతర శక్తిగా ఒకరిని నియమించారని ఆ రోజు నుంచే వైసిపికి దూరంగా ఉన్నానన్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి టిడిపి, జనసేన ఎమ్మెల్యేలకు ఎంత ఇచ్చి ఓట్లు వేయించుకున్నారో వివరించాల్సిన అవసరం ఉందన్నారు. సామాన్య జర్నలిస్టుగా ఉన్న సజ్జల వేల కోట్లకు అధిపతి ఎలా అయ్యాడో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని అటువంటి వ్యక్తి తనపై ఆరోపణలు చేయడం సిగ్గుచేటు విషయమన్నారు. గతంలోనూ, ఇప్పుడు, రేపు తన రాజకీయ ప్రస్తానం జిల్లా ప్రజలు ఆకాక్షం మేరకే ఉంటుందన్నారు. సిబిఐ, ఈడి, కుటుంబసభ్యులను హత్యచేసి వేలకోట్లు వెనకేసుకుని కోర్టుల చుట్టూ తిరుగుతున్న వ్యక్తులా తనపై వ్యాఖ్యలు చేయడం పరోక్షంగా సీఎం జగన్‌ను ఉద్దేశించి ఆనం కామెంట్ చేయడం విశేషం.

**సామాజిక వర్గీయులతో సమావేశం:** నెల్లూరు జిల్లాకు చెందిన పారిశ్రామిక వేత్తలు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఆర్థికంగా నిలదొక్కుకున్న కొందరు ఇటీవల బెంగుళూరులో రాజకీయ అంశాలపై సమావేశం నిర్వహించినట్లు విశ్వసనీయ సమాచారం. ఎమ్మెల్సీ ఎన్నికల ముందు జరిగిన ఈ సమావేశానికి ఉదయగిరి శాసనసభ్యుడు చంద్రశేఖర్‌రెడ్డి సారథ్యంలో జరిగినట్లు సమాచారం. జిల్లాలో ఒక సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధులను సొంత పార్టీ వారే ఇబ్బందులకు గురిచేయడం పలు కేసుల్లో ఇరికించడం జరుగుతోందని అక్కడికి వచ్చిన సామాజిక పెద్దలతో పలువురు నేతలు వాపోయినట్లు తెలియవచ్చింది. నాలుగేళ్లుగా అధికారంలో ఉన్నా విలువలేకుండా పోయిందని వారితో పలువురు ప్రజాప్రతినిధులు చెప్పుకున్నారు. నెల్లూరు జిల్లాలో జరుగుతున్న పరిణామం గురించి వారు సుధీర్ఘంగా చర్చించారు. ఇందులో భాగంగా ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డిపై సిబిఐ కేసు నమోదు తనయుడు రాఘవరెడ్డిని తీహార్ జైలుకు పంపించడం మరో మాజీఎంపీకి రాజ్యసభ ఇవ్వకుండా కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి ఆ పదవి కట్టబెట్టడం ఏమిటని పలువురు నేతలు ఆ సమావేశంలో చర్చించుకున్నారని సమాచారం. అలాగే జిల్లాకు చెందిన పారిశ్రామిక వేత్తలనుకూడా వైసిపి అధిష్టానం ఇబ్బందులకు ≫2



## ఆ ఎమ్మెల్యేలను ఆధారాలతోనే సస్పెండ్ చేశాం

ఎంపి మిధున్ రెడ్డి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌సీ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడిన నలుగురు ఎంఎల్ఏలను ఆధారాలతో గుర్తించిన తరువాతే సస్పెండ్ చేసామని వైకాంగ్రెస్ పార్టీ ఎంపీ మిధున్‌రెడ్డి తెలిపారు, వారి, వారి నియోజకవర్గంలో తగిన పనితీరు కన్పర్చలేదన్నారు. అందుకు తగిన ఫీడ్ బ్యాక్ ఉన్నందున ఆ. ఎంఎల్ఎలుకు వచ్చే ఎన్నికల్లో సీటు ఇవ్వమని సీఎం జగన్ ఖండితంగా చెప్పేసారన్నారు. మిధున్‌రెడ్డి ఆదివారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతూ వారికి సీటు ఇవ్వడం సాధ్యం కాదని సీఎం జగన్ నిజాయితీ వారి వివరించి చెప్పారన్నారు. పని తీరు మార్చుకోవాలని తెలిపారన్నారు. సీటు ఇస్తే ఓటు వేస్తామని ఎమ్మెల్యేలు చెప్పారన్నారు. జగన్ వారిని ప్రోత్సహించలేదన్నారు. ఒక ≫2



తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి

## చాడీలు విని బయటకు పంపారు

భద్రత కోసమే హైదరాబాద్‌కు: ఎమ్మెల్యే శ్రీదేవి

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ఎంఎల్‌సీ ఎన్నికల్లో తాను క్రాస్ ఓటింగ్ చేసాననే అభియోగం పూర్తిగా నిరాధారమని తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి పునరుద్ఘాటించారు. ఆ ఆరోపణ ఒక సాకుగా చూపి కొంతమంది తనను పార్టీ నుంచి బయటకు పంపించారన్నారు. తాను ఇప్పటికి సీఎం జగన్‌ను అభిమానిస్తున్నానన్నారు. ఆయనకు కొందరు తనపై అనుమానం కలిగించే మాటలు చెప్పారన్నారు. డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చన్నల మాదిరిగా తాను చనిపోకూడదనే ఉద్దేశంతో కొన్ని రోజులు తాను బయట కన్పించలేదని వివరించారు. తనకు ఏమైనాహాని జరిగితే అందుకు ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వహిస్తారన్నారు. తనకు ప్రాణహానీ ఉందన్నారు. ఉండవల్లి శ్రీదేవిని ఇటీవల వైకాంగ్రెస్‌పార్టీ అధిష్టానం ఎంఎల్‌సీ ఎన్నికల్లో క్రాస్‌ఓటింగ్‌కు పాల్పడినందుకు పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. ఆ తరువాత ≫2

## వారు..భూకేటుగాళ్లు!

అడ్డంగా దొరికిన వైనం

వందల ఎకరాలు ఆక్రమించిన రెవెన్యూ అధికారులు



రాయచోటి రోడ్డు నుండి ఆకేపాడుకు వెళ్లేదారిలో కిలోమీటరు దూరం ఆక్రమణ కంచె

**రాజంపేట అర్బన్, మార్చి 26 ప్రభాతవార్త:** కొందరు అవినీతి రెవెన్యూ అధికారులు శాఖకే మచ్చ తెస్తు న్నారు. వ్యవస్థ అంటే భయం లేకుండా అక్ర మాలకు పాల్పడుతున్నారు. తమ సొంత ఆస్తుల న్నట్లుగా ప్రభుత్వ భూములను ఇతరులకు రాసి స్తున్నారు. కరెన్సీ కట్టలకు కక్కుర్తిపడి బరి తెగి స్తున్నారు. క్షేత్రస్థాయి అధికారులకు తెలియకుండా తమ అవినీతి గుట్టు బయటపడకుండా అక్రమా ర్కులకు ప్రభుత్వ భూములను కట్టబెట్టారు. రెవెన్యూ వెబ్‌ల్యాండ్ సాక్షిగా అసైన్‌మెంట్ రికార్డుల సాక్షిగా... తహశిల్దారులు పక్కాగా అక్రమాలకు పాల్పడి అడ్డంగా దొరికిపోయారు. ఒకరికి కాదు... ఎకరా కాదువందలాది ఎకరాల ప్రభుత్వ భూములు అధికారికంగానే దోచిపెట్టారు. అన్నమయ్య జిల్లా రాజంపేట మండలం ఆకేపాడు, శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల్లో జరిగిన భూ ఆక్రమాలపై 'వార్త' అందిస్తోన్న పరిశోధనాత్మక కథనమిది. రాష్ట్ర ప్రభుత్వం భూమిలేని పేదలకు అసైన్‌మెంట్ కమిటీల ద్వారా దశాబ్దాలుగా భూములను మంజూరు చేస్తోంది. భూముల పంపిణీలో అసైన్‌మెంట్ విధానంలో తప్ప మరేవిధంగానూ జరగదు. ప్రత్యేక పరిస్థితుల్లోనే సైనికులకు, ఇతరులకు కేటాయించడం జరుగుతుంది. అయితే కొందరు రెవెన్యూ అధికారులు అసైన్‌మెంట్ కమిటీల్లో ఆమోదించే భూములను సాకుగా చూపి అధికారికంగానే అక్రమాలకు పాల్పడ్డారు. రాజంపేట నియోజక వర్గంలో 7వ విడత భూముల పంపిణీ జరిగింది. అందులో రాజంపేట మండలంలో అత్యధికంగా ఆకేపాడు, శ్రీరంగరాజుపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో 99 మందికి సుమారు 145 ఎకరాల భూములు పంపిణీ చేశారు. కిచ్చమాంబపురం రెవెన్యూ గ్రామపరిధిలో 30 ఎకరాల భములు 30 మందికి, గుండ్లూరు రెవెన్యూ పొలంలో 5 మందికి 9.39 ఎకరాల భములు పంపిణీ చేశారు. అయితే ఆకేపాడు, శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో సర్వేనంబరు 1256-1 నుంచి 1258, 1259, 1260, 1261, 1262, ≫2

## మంత్రి సురేష్‌కు తప్పిన ప్రమాదం

2లో




ఆదివారం న్యూఢిల్లీలో రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన సత్యాగ్రహ దీక్షలో కాంగ్రెస్ అగ్రనేతలు ఖర్గే, ప్రియాంక గాంధీ తదితరులు

## గాంధీ కుటుంబీకులకు ఇంత అవమానమా!

- వెంటాడి వేధిస్తున్న బిజెపి
- రాహుల్‌ను నిత్యం కించపరుస్తున్నారు
- సత్యాగ్రహ దీక్షలో ప్రియాంక
- దేశవ్యాప్తంగా మొదలైన ఆందోళనలు

**న్యూఢిల్లీ, మార్చి 26:** ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్‌గాంధీపై బిజెపి ప్రభుత్వం కుట్రచేసి అనర్హతవేటు వేసిందని ఆరోపిస్తూ కాంగ్రెస్ శ్రేణులు దేశవ్యాప్తంగా రాష్ట్ర కేంద్రాల్లో సత్యాగ్రహాలకు పిలుపునిచ్చారు. ఆదివారం రాష్ట్రాల ముఖ్య కేంద్రాల్లో ఈ సత్యా గ్రహ నిరసనలు నిర్వహిం చారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద నిర్వహించిన సత్యాగ్రహ దీక్షలో పలువురు కాంగ్రెస్ సీనియర్లు, మాజీ మంత్రులు పాల్గొని బిజెపి చర్యలను ఎండగట్టారు. ఎఐ సిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అధ్యక్షతన జరిగిన ఈ సత్యాగ్రహదీక్షలో ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా మాట్లాడుతూ గాంధీ కుటుంబాన్ని బిజెపి ఎన్నోసార్లు అవమానాలకు గురిచేసిందన్నారు. నెహ్రూ గాంధీ కుటుంబ నేపథ్యాన్ని భరించలేని బిజెపి అమరుడి కుమారుడు అంటూ రాహుల్‌ను నిత్యం కించపరు స్తూనే ఉందన్నారు. రాహుల్‌గాంధీపై అనర్హత వేటు అప్రజాస్వామికమని ఏనాటికైనా నిజం వెలుగులోకి వస్తుందని ఆమె అన్నారు. జాతీయ సమైక్యతకోసం వేలకిలోమీటర్లు పాదయాత్రచేసిన ఆ అమర ప్రధాని కుమారుడు మాత్రం దేశాన్ని ఎన్నడూ అవమానించలేదని ప్రియాంక అన్నారు. అమరప్రధాని కుమారుడు ద్రోహి, మీర్‌జాఫర్ అంటూ నా సోదరుడిని ఎన్నో పేర్లతో పిలుస్తున్నారని బిజెపి మంత్రులు కూడా మా తల్లిని పార్లమెంటులో అవమానించారని, కొందరు నేతలు మా ≫2



ఆదివారం షార్‌లో బాహుబలి రాకెట్ ప్రయోగాన్ని వీక్షించేందుకు వచ్చిన వేలాది మంది

# పాఠశాల బాలికల ఆరోగ్యానికి రక్ష

>> నిర్వహించాలన్నారు. అంగన్‌వాడీల్లో విద్యార్థులకు పోషకాహారం అందుతున్న లేని గమనించాలన్నారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదువుతున్న 7 నుంచి 12 తరగతుల విద్యార్థినిలకు బ్రాండెడ్ కంపెనీ శానిటరీ నేప్‌కిన్స్‌ను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. బాలికల ఆరోగ్యంపై మరింత శ్రద్ధను వహించాలని సీఎం జగన్ ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, గురుకుల పాఠశాలల విద్యార్థినులకు శానిటరీ నేప్‌కిన్స్‌ను పంపిణీ చేయాలన్నారు. సీఎం జగన్ అధికారుల వివరణ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా ఉచితంగా శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ కార్యక్రమాన్ని అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. నెలకు 10 చొప్పున ఏడాదికి 120శానిటరీ నేప్‌కిన్స్ పంపిణీ చేయనున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఇదే సందర్భంలో చేయూత కిరాణా దుకాణాల ద్వారా తక్కువ ధరకే శానిటరీ నేప్‌కిన్స్ అందుబాటులోకి తీసుకుని వస్తామన్నారు. చేయూత దుకాణాల్లో అందించే నాప్‌కిన్స్ బ్రాండెడ్ కంపెనీలకు చెందినవి ఉంటాయన్నారు. ఇందుకు అనుగుణంగా వీటి తయారీలో అత్యుత్తమ కంపెనీలుగా గుర్తింపు పొందిన వాటితో మెప్మా, సెర్ప్ ఎంఓయూ చేసుకుంటున్నారు. రాష్ట్రంలోని అన్ని పాఠశాలల్లో పరిశుభ్రమైన టాయిలెట్లు ఉండాలన్నారు. టాయిలెట్లు లేకపోవడం, ఉన్నవాటిని సక్రమంగా నిర్వహించకపోవడం వల్ల చాలా వరకు పిల్లలు పాఠశాలలకు వెళ్లలేని పరిస్థితి నెలకొందన్నారు, దాంతో మరుగుదొడ్ల నిర్వాహణను ప్రాధాన్యం తంశంగా కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. పాఠశాలల్లో ఆరోగ్యకరమైన పరిస్థితులను తీసుకురావడానికి టాయిలెట్ ఫండ్‌ను ఏర్పాటు చేసామన్నారు, తద్వారా వాటిని పరిశుభ్రంగా నిర్వహించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. టాయిలెట్ల పర్యవేక్షణకు ప్రత్యేకంగా మొబైల్‌యాప్ తయారు చేసినట్లు ఈ సందర్భంగా అధికారులు సీఎం జగన్ తెలిపారు. రెండవ విడుత మనబడి, నాడు, నేడు కార్యక్రమాన్ని ఏప్రిల్ నుంచి ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు. ఈవిడతల46వేల ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కాలేజీలను, ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఈ కార్యక్రమం కింద బాగుచేస్తున్నట్లు వివరించారు.

# 6వ 'బాహుబలి' రాకెట్ సక్సెస్

>> భారీగా డాలర్ల పంట పండినట్లయింది. ఇదే తరహా ప్రయోగం గత ఏడాది అక్టోబర్ 23న శ్రీహరికోట నుంచే చేపట్టారు. అప్పుడు వన్‌వెబ్ కంపెనీకి చెందిన 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి చేర్చారు. ఆదివారం నాటి ప్రయోగంలో మరో 72 ఉపగ్రహాలను విజయవంతంగా ప్రయోగించడంతో న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో వన్‌వెబ్ మొదటి ఒప్పందం రెండవదఫాలూ విజయవంతం అయ్యింది. తద్వారా వన్‌వెబ్ కంపెనీ రూ.వెయ్యి కోట్లను చెల్లించినట్లుగా చెప్పొచ్చు. ఇప్పటికి వన్‌వెబ్ సంస్థ ప్రపంచంలోని వివిధ అంతరిక్ష కేంద్రాల నుంచి 18 సార్లు తమ కమ్యూనికేషన్ శాటిలైట్లను ప్రయోగించి ఉన్నారు. అందులో భారత్ భాగం కూడా ఉంది. ఈ వన్‌వెబ్‌లో మన దేశానికి చెందిన ఒక సంస్థ కూడా భాగస్వామిగా ఉండటం విశేషం.

**అలవోకగా అంతరిక్ష యానం:** తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి ఆదివారం ఉదయం ప్రయోగించిన ఎల్‌వీఎం3-ఎం3 రాకెట్ అలవోకగా అంతరిక్ష కక్ష్యకు చేరుకుంది. శాస్త్రవేత్తలు ముందుగా నిర్దేశించినట్లే ఈ రాకెట్ ప్రయాణం సాగింది. మొదట రాకెట్‌లోని ఒక్కొక్కటి 200 టన్నుల బరువు ఉన్న ఘన ఇంధన బూస్టర్లు మండుకున్నాయి. ఆ వెంటనే రాకెట్ నిటారుగా ఎగిరింది. అనంతరం ఎల్110గా పిలిచే మధ్య ద్రవ ఇంధన దశ అంటుకోవడంతో రాకెట్ వేగం పెరిగింది. ముందుగా ద్రవ ఇంధన మోటార్లు విడిపోగా, అనంతరం ద్రవ ఇంధన దశ కూడా ముగిసింది. అయితే కీలకమైన 25 టన్నుల క్రయోజనిక్ ఇంధనం ఉన్న మూడవ దశ సుదీర్ఘంగా సాగింది. ఈ దశఅంతరిక్షంలో చేరిన తర్వాత 36 ఉపగ్రహాలను ఒక్కోసారి నాలుగేసి చొప్పున తొమ్మిది భాగాలుగా విడిచిపెట్టడం విశేషం. ఈ దశ మీదనే శాస్త్రవేత్తలు ఊపిరిబిగబట్టి వీక్షించారు.

**సమాచారం ఆలస్యంగా..** అంతరిక్షంలోని 450 కిలోమీటర్ల దూరంలో ఉన్న సర్క్యులర్ లోఎర్త్ ఆర్బిట్‌లో రాకెట్ మూడవ దశతో కూడిన 36 ఉపగ్రహాలు ప్రవేశించడానికి 20 నిమిషాల సమయం పట్టింది. ఆ సమయంలో మొదటగా అందులోని నాలుగు ఉపగ్రహాలను క్షేమంగా జారవిడిచిన దృశ్యాలు ఆన్‌బోర్డు కెమెరాల ద్వారా శాస్త్రవేత్తలకు సమాచారం అందింది. ఆ వెంటనే మరో నాలుగు ఉపగ్రహాలు కూడా అదేవిధంగా ప్రవేశించాయి. ఆ సమయాన ఇస్రో ఛైర్మన్ సోమనాథ్‌తో పాటు పలువురు శాస్త్రవేత్తలు ఒకరికొకరు అభినందనలు తెలుపుకున్నారు. అయితే అనంతరం మళ్లీ మళ్లీ నాలుగు ఉపగ్రహాలు చొప్పున ఖచ్చితమైన ఆర్బిట్‌లో ప్రవేశించే దృశ్యాలు చూడటం ఆలస్యమైంది. ఇది గతంలో జరిగిన ఇదే తరహా ప్రయోగం గంటలోనూ చోటుచేసుకుంది. భూకేంద్రాలు కాకుండా ఈ అంతరిక్ష కక్ష్యకు దగ్గరగా ఉండే సముద్రంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్ స్టేషన్లకు సిగ్నల్స్ అందిన తర్వాత ఉపగ్రహాలన్నీ విజయవంతమైనట్లు లెక్కిస్తారు. ఆదివారం రాకెట్ ప్రయోగించిన అనంతరం మొదట 16 ఉపగ్రహాలు క్షేమంగా కక్ష్యకు చేరిన తర్వాత మిగిలినవి అదే తరహాలో కక్ష్యలో ప్రవేశించి ఉంటాయన్న నమ్మకంతో శాస్త్రవేత్తలు ప్రయోగం విజయవంతమైనట్లు ప్రకటించారు. అనంతరం 10 గంటల 20 నిమిషాల సమయానికి మిగిలిన 20 ఉపగ్రహాలు కూడా ఐదు దశల్లో కక్ష్యలోకి చేరి ఈ ప్రయోగం సంపూర్ణంగా సక్సెస్ అయినట్లు గుర్తించారు. అప్పుడే ఇస్రో కూడా దీన్ని అధికారికంగా ప్రకటించింది.

**క్రయోజనిక్ దశతో చంద్రయాన్‌కు ఊపు-సోమనాథ్:** ఆదివారం జరిగిన రాకెట్ ప్రయోగం విజయవంతం కావడంతో పాటు క్రయోజనిక్ దశ కక్ష్య పెంపును ప్రత్యేకంగా ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ కొనియాడారు. ఈ క్రయోజనిక్ దశ పనితీరు మరింత మెరుగుపడటం వల్ల త్వరలో జరగనున్న చంద్రయాన్ ప్రయోగానికి ఇది తమకు సరికొత్త బలాన్ని తీసుకొచ్చిందని చెప్పారు. అతి త్వరలోనే షార్ నుంచి జరపనున్న చంద్రయాన్-3 ప్రయోగంలోనూ క్రయోజనిక్ దశ కీలకం కానుందని ఛైర్మన్ పేర్కొన్నారు. ప్రభుత్వం, ప్రత్యేకంగా ప్రధాని మోడీ సహకారంతో ఇటువంటి భారీ ప్రయోగాలు, కమర్షియల్ ప్రయోగాలు విజయవంతంగా జరుపుతున్నామని ఆయన చెప్పారు. ఎస్200 మోటార్ల అభివృద్ధి, పదేపదే ప్రయోగించుకోవడానికి అవకాశం కలిగిందన్నారు. ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ వారు తమ మీద పెట్టిన నమ్మకం ఫలించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఎన్ఎస్ఐఎల్ ఛైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డి.రాధాకృష్ణన్ మాట్లాడుతూ త్వరలో జరగనున్న పలు ప్రయోగాలకు కూడా ఇస్రో ముందుకు వస్తోందని పేర్కొన్నారు. ఈ ప్రయోగాలు కొన్ని క్లిష్టమైనవిగా ఉండటంతో ఎన్నో సవాళ్లను విజయవంతంగా ఎదుర్కొంటున్నట్లు చెప్పారు. మిషన్ డైరెక్టర్ మోహన్‌కుమార్ మాట్లాడుతూ 72 రోజుల వ్యవధిలోనే తాము ఎల్‌వీఎం3- ఎం3 రాకెట్‌ను రూపొందించి ప్రయోగించామని, ఇందుకు ఇస్రో ఛైర్మన్‌తో పాటు దేశంలోని వివిధ ఇస్రో కేంద్రాల శాస్త్రవేత్తలు, ప్రత్యేకించి షార్ శాస్త్రవేత్తలు తమకెంతో సహకరించారని చెప్పారు.

# మంత్రి సురేష్‌కు తప్పిన ప్రమాదం



**విశాఖపట్నం, మార్చి 26, ప్రభాతవార్త:** విశాఖ పర్యటనలో ఉన్న ఏపీ మంత్రి ఆదిమూలపు సురేష్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. విశాఖ ఆర్కే బీచ్‌లో పారా మోటరింగ్‌కు వెళ్లేందుకు సిద్ధమవ్వగా ఇసుక తిన్నెల్లో ఒరిగిపోయింది. ఈ ఘటనతో మంత్రి సురేష్‌తో పాటు అక్కడే వున్న ఇతర మంత్రులు షాక్ అయ్యారు. జి-20 సదస్సుల్లో భాగంగా విశాఖలో మారథాన్, సాహసక్రీడలు జరుగుతున్నాయి. ఆదివారం కావడంతో ఆర్కే బీచ్‌లో ఉత్సాహంగా జి-20 మారథాన్ ప్రారంభం అయింది. మారథాన్ ప్రారంభించారు. మంత్రులు ఆదిమూలపు సురేష్, విడదల రజిని గుడివాడ అమర్నాథ్ ఉదయం మారథాన్ ప్రారంభించిన సురేష్ నిర్వాహకులు ఆహ్వానం మేరకు పారా మోటరింగ్ రైడ్‌కు బయ లుదేరారు. ఈ ఈవెంట్స్‌ను మంత్రి విడదల రజని జెండా ఊపీ ప్రారంభించారు. అయితే పారా మోటరింగ్ ఫస్ట్ రైడ్‌కు వెళ్లేందుకు ఉత్సాహం చూపించారు మంత్రి ఆదిమూలపు సురేష్. అయితే విండ్ డైరెక్షన్ సహ కరించకపోవడంతో కుదుపులకుగురైంది. మంత్రిక్షేమంగా ఉండటంతో అధికారయంత్రాంగం ఊపిరి పీల్చుకుంది.

# వారు..భూకేటుగాళ్లు!

>> 1263, 1264, 1265, 1266, 1267, 1268, 1269, 1270, 1271, 1272, 1273, 1274, 1275, 1276 లను 99 ముంది సుమారు 145 ఎకరాల భూములు కేటాయించారు. అయితే ఈ అసైన్ మెంట్‌కు ముందే ఆకేపాడుకు చెందిన దొరా నేత ఒకరు పక్కా స్కెచ్ వేశారు. రెవెన్యూ, సర్వే అధికారులతో ఓ భారీ బ్లాక్‌ను సర్వే చేయించి సబ్‌డివిజన్ చేయించారు. ఆకేపాడు ప్రాంతానికి చెందిన వారి పేర్లతో భూములు దండుకోవడానికి పక్కా స్కెచ్ వేశారు. ఆకేపాడులో ప్రజలకు కూడా తెలియకుండా స్వాహా చేసేందుకు రెవెన్యూ అధికారులు సహకరించారు. 7వ విడత అసైన్ మెంట్‌లో 1256 సర్వేనంబరు నుంచి భూముల పంపిణీ జరిగాగా, అంతకంటే ముందు సబ్‌డివిజన్ చేసిన 1194/1లో 5 ఎకరాలు, 990, 991, 1125, 1126, 1127, 1193, 1211 1212, 1213, 1215, 1216, 1217, 1219, 1220, 1221, 1228, 1229, 1230, 1231, 1232, 1233, 1234, 1235, 1236, 1237, 1238, 1239 సర్వే నంబర్లలో ఒక్కొక్కరి పేరుతో 1.50 ఎకరాలు చొప్పున అలాగే 2.87 ఎకరాల చొప్పున మరికొందరి పేర్లతో వెబ్‌ల్యాండ్‌లో దర్జాగా ఎంట్రీ చేశారు. అందుకుగాను అక్రమంగా రెవెన్యూ రికార్డుల్లోకి ఎక్కిన భూములను కొందరు అవినీతి అధికారులతో అసైన్ చేసి అక్రమాలను అధికారికంగా సరిచేశారు. 'వార్త' పరిశీలనలో ఈ విషయం బహిర్గతమైంది. ఇకపోతే 1వ విడత అసైన్‌మెంట్‌లో పాటు 2, 3 విడతల అసైన్‌మెంట్ సమావేశాల్లో ఆకేపాడు, శ్రీరంగరాజపురం రెవెన్యూ గ్రామాల పరిధిలో భూమి అసలు మంజూరు కాలేదు. 4వ విడతలో సర్వేనంబరు 129, 130, 131, 132లలో శ్రీరంగరాజపురం పొలంలో 10.90 ఎకరాలు మాత్రమే మంజూరు చేశారు. 5వ విడత అసైన్‌మెంట్‌లో అసలు మంజూరు చేయలేదు. 6వ విడతలో మాత్రం సర్వేనంబరు 10లో శ్రీరంగరాజపురంలో 3 ఎకరాలు మంజూరు చేసి ఉన్నారు. ఈ మేరకు జిల్లా రెవెన్యూశాఖ రాష్ట్రవ్యాప్తంగా చేస్తోన్న సమగ్ర భూసర్వే కోసం రాజంపేట రెవెన్యూ అధికారులు గత 7 విడతల్లో అసైన్‌మెంట్ కమిటీ సమావేశాల్లో మంజూరు చేసిన భూముల వివరాలను జిల్లా కలెక్టరేట్‌కు స్కానింగ్ చేసి పంపారు. ఈ జాబితా కూడా 'వార్త' సేకరించడం జరిగింది. దీన్నిబట్టి చూస్తే ఆకేపాడులో భూ అక్రమాలకు అధికారులు అక్రమాలకు పాల్పడ్డారో స్పష్టమవుతోంది. సెంటు భూమిలేని పేదలు ఎకరా భూమి కోసం రెవెన్యూ కార్యాలయాల చుట్టూ, నేతల చుట్టూ ప్రదక్షిణలు చేస్తుంటే అవినీతి రెవెన్యూ అధికారులు మాత్రం మూడో కంటికి తెలియకుండా బినామీ పేర్లతో భూదాహం ఉన్న నేతలకు బరితెగించి ఎలా అక్రమాలకు సహకరించారో రెవెన్యూ వెబ్‌ల్యాండ్ పరిశీలిస్తే వాస్తవాలు వెలుగు చూస్తాయి. రెవెన్యూశాఖ నిర్వీర్యమయ్యేలా వ్యవస్థలో చీడపురుగుల్లా మారిన ఆకేపాడులో ప్రభుత్వ భూములను పరాధీనం చేసిన అధికారులపై ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకొంటుందో వేచి చూడాల్సిందే.

# ఆ ఎమ్మెల్యేలను ఆధారాలతోనే సస్పెండ్ చేశాం

>> ఎమ్మెల్సీ కంటే సీఎం జగన్ వ్యక్తిత్వం ముఖ్యమనుకున్నారన్నారు. చంద్రబాబు క్యారెక్టర్‌లేని వ్యక్తి, అనైతికంగా ఎమ్మెల్యేలను కొని ఎన్టీఆర్‌ను దించేసారో అందరికి తెలుసునన్నారు. పాదయాత్రకు స్పందన లేకున్నా అడ్డగోలుగా మాట్లాడుతున్న నారా లోకేష్‌కు తన సొంతజిల్లా చిత్తూరులో పోటీ చేసే దమ్ముందా ? అని ప్రశ్నించారు. గతంలో చంద్రబాబుకు అమ్ముడుపోయిన 23 మంది ఎమ్మెల్యేలకు పట్టిన గతే క్రాస్ ఓటింగ్ చేసిన ఎంఎల్‌ఏలకు పడుతుందన్నారు. సీఎం జగన్ సంక్షేమాభిలాషి, ప్రజలకు మంచి చేస్తున్నారన్నారు.

ప్రజలపై ఆయనకు అమిత విశ్వాసం ఉందన్నారు. 2024లోను సీఎం జగన్ నేతృత్వంలో తమ పార్టీ ఘన విజయం సాధిస్తా మని ఆయన తెలిపారు. ప్రజలు ఎప్పుడు తమను వెన్నంటి ఉంటారన్నారు. ఒక్క ఎంఎల్‌సీ గెలుపుతో టీడీపీ చేసే హడావిడి చూస్తుంటే ఆశ్చర్యం వేస్తుందన్నారు.

# పెరుగుతున్న కరోనా

>> రేటు 98.79శాతంగా ఉంది. ఇక దేశవ్యాప్తంగా రికవరీలు 4,41,63,883గా ఉన్నాయి. మరణాలుకూడా 1.19శాతంగా ఉన్నట్లు ఆరోగ్యశాఖ వివరించింది. ఇప్పటివరకూ 220.65 కోట్ల డోసుల కరోనా టీకాలువేసినట్లు కూడావెల్లడించింది. దేశంలో మొత్తంఇప్పటివరకూ 5,30,831 మందిచనిపోయారని తేలింది.

# అది మరో 'డ్రామా'!

>> గురిచేస్తున్నట్లు గుర్తించారు. త్వరలో మరోసారి సమావేశమై అందరితో చర్చించి ఒక నిర్ణయానికి రావాలని ఆ సామాజిక వర్గ పెద్దలు ఈ సమావేశంలో తీర్మానించుకున్నట్లు పలువురు చెబుతున్నారు. ఇది ఇలా ఉంటే సమావేశం జరిగిన అనంతరం ఆ సమాజికి వర్గానికి చెందిన ముగ్గురు శాసనసభ్యులను బహిష్కరించడంతో చెన్నైలో మరోసారి పెద్దలందరూ సమావేశం కానున్నారు. అనంతరమే బహిష్కరణకు గురైన శాసనసభ్యులు తమ రాజకీయ ప్రస్తావన ఎటువైపు వెళ్లేందుకు నిర్ణయం తీసుకుంటారని పలువురు నేతలు విశ్వసనీయ సమాచారం అందించారు.

# చాడీలు విని బయటకు పంపారు

>> ఆమె నిన్నటి వరకు ఎవ్వరికి అందుబాటులో లేరు. ఈ నేపథ్యంలోఆదివారం ఉదయం ఆమె తాడేపల్లిల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత వర్గానికి చెందిన మహిళ అనేది చూడకుండా తనపై ఇష్టారీతిన విమర్శలు చేస్తున్నారని శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేసారు. భద్రత కోసం హైదారాబాద్ వెళ్ళితే తాను అజ్ఞాతంలోకి వెళ్ళినట్లు సామాజిక మాధ్యమాల్లో ప్రచాం చేసారన్నారు. తాను ఏమన్నా గ్యాంగ్ స్టర్ నా అని ప్రశ్నించారు. హైదారాబాద్ సహరా ఎడారి కాదన్నారు. తాను సమాజంలో బాధ్యతగల వైద్యురాలినన్నారు. హైదారాబాద్‌లో టాప్ 10 వైద్యుల్లో తన పేరు ఉంటుందన్నారు. వైద్యురాలిగా తన సేవలకు గుర్తించే ముఖ్యమంత్రి జగన్‌తను తాడికొండలో పోటీ చేసే అవకాశం ఇచ్చారన్నారు. తనపై ఆఫీసుపై కొన్ని అరాచకశక్తులు దాడి చేసిన విషయం అందరికి తెలుసనన్నారు. వాస్తవానికి ప్రజా సేవ చేయడానికి తాను రాజకీయాల్లోకి వచ్చానన్నారు. అయితే తాను ఎంఎల్‌ఏగా ఎన్నికైన దగ్గర నుంచి కొందరు ఇబ్బందులు పెడుతూ వచ్చారన్నారు. తనపై పార్టీలో కుట్రలు మొదలు పెట్టారన్నారు. ముక్కు సూటిగా ఉండే తనను ఎలాగైనా రాజధాని ప్రాంతం నుంచి తప్పించాలని పార్టీలోన కొంతమంది కుట్రలు పన్నారని చెప్పారు. ప్రజాసేవ కోసం వచ్చిన తనను తన్ని రోడ్డు పడేశారన్నారు. తనను పిచ్చి కుక్కతో సమానంగా చూసారని ఆవేదన వ్యక్తం చేసారు, ఎమ్మెల్సీకి జీతం ఎంత ఉంటుందని విలేకరులను ప్రశ్నించారు. రూ.లక్ష లేదా రూ.లక్షన్నర వస్తుందన్నారు. అటువంటి ఎమ్మెల్సీని గెలిపించుకోవడానికి రూ.కోట్లులో డబ్బులు ఎవరు ఇస్తారని ప్రశ్నించారు. తాను ఎవ్వరికి ఓటు వేసానో తనపై ఆరోపణలు చేస్తున్న వారికి ఎలా తెలుసన్నారు. తన కోసం స్పెషల్‌గా పోలింగ్ బూత్‌లో సీసీటీవీ కెమెరాలు ఏవైనా పెట్టారా? అని ప్రశ్నించారు. రహస్యంగా జరిగే ఓటింగ్‌లో ఎవరు ఎవరికి ఓటేసారో ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. తనపై క్రాస్ ఓటింగ్ ఆరోపణలు ఎందుకు చేస్తున్నారని నిలదీసారు. పార్టీ నుంచి తనను సస్పెండ్ చేయడంపై శ్రీదేవి ఆవేదన వ్యక్తం చేసారు. ఇక తాను ఈ రోజు నుంచి స్వతంత్ర ఎమె ్మల్యేనన్నారు. తనతో పాటు మొన్నటి వరకు ఉన్న వారే తన కార్యాలయంపై దాడి చేసారన్నారు. తనపై సోషల్ మీడియాలో ఉద్దేశ పూర్వకంగా తప్పుడు వార్తలు పెడుతున్నారన్నారు. ఉద్దండరాయుని పాలెం ఇసుక మాఫియాను అడ్డుకున్నందుకే కొందరు సీఎం జగన్‌కు చాడీలు చెప్పి పార్టీ నుంచి సస్పెండ్ చేయించారన్నారు. ఇకపై తాను ఇండిపెండెంట్ ఎంఎల్‌ఏ అమరావతి రైతుల హక్కుల పరిరక్షణకు పోరాడతానన్నారు.

# ఇంత అవమానమా?

>> తల్లిని కించపరుస్తూ మాట్లాడారని, పార్లమెంటు సాక్షిగాప్రధానమంత్రి నెహ్రూ కుటుంబంపేరును వీళ్లెందుకు ఉపయోగించరంటూ ప్రశ్నించారని, ఇలా ఎన్నో రకాలుగా మమ్మల్ని అవమానపరిచిన వారిపై మాత్రం ఒక్కకేసు కూడా నమోదుకాలేదని ప్రియాంక గుర్తుచేసింది. అయినా మేం మౌనంగానే ఉన్నామని, రాహుల్‌గాంధీ వేసే ప్రశ్నలకు భయపడుతున్న బిజెపి సమాధానం చెప్పలేకనే ఆయన్ను వేధిస్తోందని, దేశం కోసం నా కుటుంబం పోరాడిందని, ఈభూమిలో నాకుటుంబసభ్యుల రక్తం ఉందని ఈదేశ ప్రజాస్వామ్యం నాకుటుంబ రక్తంతోముడిపడి ఉందని ప్రియాంక ధ్వజమెత్తారు. అహంకార ప్రభుత్వానికి నిరసనగా గళమెత్తే తరుణం వచ్చిందన్నారు. కర్ణాటకలో చేసిన వ్యాఖ్యలపై సూరత్‌లో కేసునమోదుచేసి విచారణలపేరుతో రాహుల్‌ను వేధించారన్నారు. రాహుల్‌ను రాజకీయాల్లో లేకుండా చేయాలని బిజెపి చూస్తోందని ఆయన గొంతుకను మూగబోయేలాచేయాలన్నదే బిజెపి కుట్ర అని ఆమె అన్నారు. ఎవ్వరికీ భయపడరని, శిరస్సు ఖండించినా తలవంచని అలవాటు తన సోదరుడిదని ఆమె అన్నారు. దేశాన్ని స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని కాపాడేందుకు ఎలాంటి త్యాగాలుచేయాల్సి వచ్చినా మేం చేస్తామని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే అన్నారు. ఢిల్లీలోని రాజ్‌ఘాట్‌వద్ద జరిగిన ఈ సంకల్ప్ సత్యాగ్రహకు మల్లిఖార్జున్ ఖర్గేతోపాటు మాజీ కేంద్ర మంత్రులు చిదంబరం, సల్మాన్‌ఖుర్షీద్, జైరామ్‌రమేష్, పవన్‌కుమార్ బన్సాల్, ముకుల్ వాస్నిక్ ఇతర సీనియర్లు అందరూ పాల్గొన్నారు. అలాగే రాజస్థాన్‌లో ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోత్ ఆధ్వర్యంలోను, చత్తీస్‌ఘర్‌లో భూపేష్‌భాగెల్ ఆధ్వర్యంలోను సత్యాగ్రహ సంకల్ప్ దీక్షలు నిర్వహించారు.

# తెలంగాణ స్టేట్ పవర్ లిఫ్టింగ్‌లో 3 స్వర్ణాలు సాధించిన పి.రాజారావు




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి26:** తెలంగాణ స్టేట్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్-2023లో మూడు స్వర్ణాలు జిమ్ ట్రెయినర్ పి.రాజారావు సాధించారు. ఆదివారంనాడు రవీంద్ర భారతి ఆవరణలో పవర్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ స్పోర్ట్స్ ఈవెంట్ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మూడు కేటగిరీల్లో గోల్డ్‌మెడల్స్ అందుకున్నారు. ఇండియన్ పవర్‌లిఫ్టింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలోని స్పోర్ట్స్ పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ తెలంగాణ జోన్ జనరల్ సెక్రటరీ జగ్గా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మేడ్చల్ సెక్రటరీ ఎం.రమేశ్‌రెడ్డి, జోన్ ప్రెసిడెంట్ బి.ఓం ప్రకాశ్, నిర్మల్ రాజ్, ప్రదీప్, రాకేశ్, శ్రీనాథ్ తదితరులు సహకరించారు.

## వారం - వర్జ్యం

27-3-2023 సోమవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
చైత్ర మాసం, శుక్ల పక్షం, కార్తి ఉత్తరా భాద్ర
షష్ఠి రా.07-23; రోహిణి సా.04-25
వర్జ్యం ఉ.09-04 ల 10-44
తిరిగి వర్జ్యం రా.11-23 ల 01-05
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** ఆర్థిక వ్యవహారాలు బాగుంటాయి. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**మిథునం:** సామాన్య ధన లాభం. ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**కర్కాటకం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. శుభ యోగం.

**సింహం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. రుణాలు లభిస్తాయి.

**కన్య:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం బాగుంటుంది. ఆర్థికంగా బాగుంటుంది.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. వ్యాపారులకు శ్రమ అధికం.

**వృశ్చికం:** ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**ధనుస్సు:** ప్రశాంతంగా గడుస్తుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**మకరం:** ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి చేస్తారు. స్వల్ప సమస్యలుంటాయి.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మీనం:** ఉద్యోగులకు ఆర్థికంగా బాగుంటుంది. వృత్తి విద్యలు అభ్యసించిన వారికి లాభం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

## SINGAM KUIL BLUE SUNDAY
DrawDate on:26/03/23

DAY - SINGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 247515
2nd Prize Rs.7000/- 26315
3rd Prize Rs.3500/-
18542 36026 37170 37961 48472
49504 71586 79238 91643 95509
4th Prize Rs.200/-
0373 1076 1589 3136 3856 5228 5750
7421 7536 8773
5th Prize Rs.100/-
2515 4245 4471 6011 6077 6922 7003
7169 7291 7609
6th Prize Rs.50/-
0023 1637 3255 4532 6354 8187 9476
0270 1667 3389 4545 6578 8240 9505
0296 1931 3440 4562 6581 8347 9522
0330 2038 3497 4637 6684 8412 9531
0347 2072 3514 4688 7137 8425 9596
0397 2085 3570 5042 7292 8436 9666
0546 2288 3657 5050 7499 8437 9678
0682 2301 3770 5238 7529 8520 9806
0790 2405 3781 5508 7699 8560 9813
0803 2577 3945 5537 7718 8690 9879
0812 2581 4084 5909 7760 8726
0971 2641 4113 6053 7819 8887
1245 2707 4142 6073 7905 9006
1256 2897 4203 6096 7924 9012
1390 3138 4269 6128 7956 9140

DAY - KUIL SERIES Dr No:179
1st Prize Rs.100000/- 415648
2nd Prize Rs.7000/- 99993
3rd Prize Rs.3500/-
06957 25434 34019 36753 49357
71578 72698 91735 92508 97959
4th Prize Rs.200/-
0978 2802 3102 3401 3451 3741 6899
7301 9681 9695
5th Prize Rs.100/-
0783 2891 3100 4360 4840 6662 6815
7706 7837 7986
6th Prize Rs.50/-
0012 2194 3613 4817 5713 7310 8930
0087 2243 3798 4860 5737 7426 9223
0221 2322 3822 4914 5888 7480 9231
0230 2346 3953 4960 5973 7509 9376
0259 2363 3986 5083 6017 7654 9393
0493 2608 3994 5123 6061 7731 9394
0818 2784 4031 5219 6166 8144 9562
1174 2948 4046 5272 6178 8171 9708
1337 2957 4093 5298 6294 8237 9816
1440 3278 4181 5301 6350 8433 9848
1467 3377 4194 5326 6545 8454
1585 3418 4280 5336 6778 8527
1687 3439 4349 5389 6809 8540
1895 3563 4396 5393 6830 8661
2105 3593 4505 5680 6917 8849

## ROSA DEAR SILVER SUNDAY
DrawDate on:26/03/23

DAY - ROSA SERIES Dr No:179
1st Prize Rs.100000/- 769259
2nd Prize Rs.7000/- 64809
3rd Prize Rs.3500/-
05501 14356 23166 23675 24039
33210 33471 72495 78911 84763
4th Prize Rs.200/-
1405 2256 2345 2693 3479 4966 6563
7555 7718 9360
5th Prize Rs.100/-
0046 0128 1158 1894 2120 4261 4844
5587 6896 7174
6th Prize Rs.50/-
0280 1616 3507 4565 6000 7993 9068
0288 1861 3511 4620 6118 8230 9243
0388 2007 3534 4764 6199 8302 9249
0568 2008 3606 4899 6255 8400 9272
0583 2314 3643 4901 6497 8496 9319
0759 2497 3728 4956 6677 8505 9353
0951 2504 3910 5006 6762 8516 9548
0953 2517 3941 5095 7042 8579 9714
1014 2700 4031 5222 7172 8600 9745
1121 2730 4058 5404 7314 8724 9800
1225 2734 4100 5486 7651 8883
1273 2845 4143 5508 7798 8891
1322 3061 4165 5883 7813 8922
1425 3362 4286 5907 7926 8930
1586 3436 4343 5983 7954 9042

DAY - DEAR SERIES Dr No:179
1st Prize Rs.100000/- 858426
2nd Prize Rs.7000/- 48248
3rd Prize Rs.3500/-
01648 02044 05257 20794 23555
68790 69237 72182 89123 95220
4th Prize Rs.200/-
0024 0799 4466 4548 5424 6467 7453
8315 8714 8817
5th Prize Rs.100/-
0332 0670 1072 1724 1943 2191 3539
4257 4597 7903
6th Prize Rs.50/-
0007 1936 3382 4472 5753 7319 9135
0008 2053 3489 4695 5830 7435 9159
0015 2064 3523 4702 5881 7573 9261
0148 2103 3530 4704 6003 7625 9547
0149 2371 3590 4913 6019 7687 9569
0253 2476 3606 5045 6118 7727 9583
0433 2490 3656 5201 6351 7773 9587
0626 2505 3901 5212 6413 7891 9628
0789 2695 3933 5241 6606 8300 9681
0855 2741 3945 5346 6677 8340 9962
1373 2773 4043 5371 6792 8349
1437 3004 4091 5593 6904 8418
1497 3162 4120 5683 7106 8483
1882 3296 4277 5684 7211 8526
1900 3349 4363 5706 7316 8908

## THANGAM VAIRAM EFFORT SUNDAY
DrawDate on:26/03/23

DAY - THANGAM SERIES Dr No:179
1st Prize Rs.100000/- 695963
2nd Prize Rs.7000/- 76891
3rd Prize Rs.3500/-
10636 18375 30443 44816 48152
54871 56921 64091 83761 98102
4th Prize Rs.200/-
0133 1087 2985 6449 7544 7720 8040
8050 8315 9626
5th Prize Rs.100/-
0287 3336 3408 4373 6550 6554 7189
8453 8672 9516
6th Prize Rs.50/-
0216 1187 2420 4296 5862 7075 9138
0370 1257 2755 4964 5931 7113 9191
0408 1404 2868 5027 6025 7328 9245
0424 1462 3139 5040 6051 7441 9289
0432 1928 3149 5198 6095 7443 9380
0526 1967 3215 5239 6156 7474 9395
0546 2053 3341 5330 6224 7632 9426
0707 2079 3449 5430 6276 7739 9429
0748 2204 3481 5456 6422 7834 9822
0757 2209 3730 5463 6439 8089 9940
0793 2234 3855 5468 6703 8274
0875 2262 3864 5595 6834 8359
0961 2361 3945 5609 6986 8558
1076 2377 4064 5698 7007 8569
1128 2404 4257 5756 7040 8836

DAY - VAIRAM SERIES Dr No:38
1st Prize Rs.50000/- 613597
2nd Prize Rs.7000/- 27768
3rd Prize Rs.3500/-
12120 19224 21239 37270 39440
41315 44285 63339 78308 93073
4th Prize Rs.200/-
0820 1040 1158 1278 4105 4197 4291
7457 8218 9960
5th Prize Rs.100/-
0388 0582 0973 1844 2188 4111 4278
5637 6072 7703
6th Prize Rs.50/-
0042 1838 3287 4829 5952 7484 8871
0054 2118 3307 4903 5953 7545 8965
0099 2233 3347 4962 6000 7575 8997
0124 2251 3393 5004 6115 7722 9099
0155 2266 3771 5183 6301 7826 9117
0243 2324 3779 5223 6334 7919 9337
0259 2462 3861 5256 6337 8237 9359
0394 2499 3894 5278 6368 8247 9621
0954 2706 3981 5395 6420 8309 9856
1098 2742 4117 5405 6424 8314 9917
1369 2801 4249 5434 6434 8436
1563 3017 4328 5606 6889 8479
1644 3053 4545 5619 6957 8501
1704 3055 4595 5722 7174 8601
1808 3249 4759 5926 7302 8644

## NALLANERAM MANI EFFORT SUNDAY
DrawDate on:26/03/23

DAY - NALLANERAM SERIES Dr No:179
1st Prize Rs.50000/- 834621
2nd Prize Rs.7000/- 08590
3rd Prize Rs.3500/-
03578 09685 15151 22408 32598
40962 62873 71138 85298 97642
4th Prize Rs.200/-
0118 1276 3211 3354 3573 4666 5768
7527 8433 9760
5th Prize Rs.100/-
0660 1090 1805 4863 6548 7195 7515
9562 9721 9733
6th Prize Rs.50/-
0019 1469 2262 3915 5815 7925 9187
0152 1488 2416 3974 5930 7964 9233
0245 1574 2514 4130 5979 8061 9248
0501 1754 2571 4201 6285 8155 9264
0545 1765 2818 4306 6329 8156 9295
0587 1784 2890 4317 6359 8161 9365
0778 1826 2900 4731 6515 8442 9532
0805 1863 3015 4999 6579 8508 9608
0839 1887 3031 5192 7020 8534 9714
0842 1945 3298 5290 7242 8577 9919
0919 2021 3358 5370 7489 8595
0947 2026 3386 5454 7689 8810
0985 2149 3470 5654 7772 8835
1140 2166 3663 5688 7842 9066
1158 2216 3880 5737 7887 9121

DAY - MANI SERIES Dr No:38
1st Prize Rs.50000/- 442343
2nd Prize Rs.7000/- 91698
3rd Prize Rs.3500/-
23439 29482 53835 59592 65844
71214 75887 93938 94551 95191
4th Prize Rs.200/-
0167 0197 0788 0813 0973 2553 6141
6848 7318 8747
5th Prize Rs.100/-
0734 3225 3357 4702 5750 6385 6401
6710 9051 9726
6th Prize Rs.50/-
0296 1841 3077 4562 5521 7304 8438
0361 1901 3221 4588 5656 7330 8696
0448 2102 3290 4682 5669 7463 8977
0532 2213 3424 4699 6007 7479 9094
0677 2317 3585 4777 6317 7497 9164
0945 2371 3707 4878 6341 7603 9638
1121 2401 3758 4909 6407 7701 9727
1156 2424 3790 4936 6528 7727 9741
1163 2440 3799 4945 6574 7807 9778
1197 2451 3809 5021 6605 8101 9922
1378 2557 3846 5031 6689 8135
1603 2759 4038 5058 6870 8137
1728 2843 4096 5127 7010 8158
1742 2888 4453 5348 7185 8238
1768 2916 4479 5391 7223 8286

## KUMARAN VISHNU THUNDER SUNDAY
DrawDate on:26/03/23

DAY - KUMARAN SERIES Dr No:179
1st Prize Rs.50000/- 233445
2nd Prize Rs.7000/- 37427
3rd Prize Rs.3500/-
12458 17540 26412 28104 42214
51500 64256 66677 71785 74674
4th Prize Rs.200/-
0048 1178 4682 5314 5839 6707 7639
8649 9314 9619
5th Prize Rs.100/-
0754 0938 1163 2557 6198 6774 6952
6979 8497 8717
6th Prize Rs.50/-
0172 1237 2740 4611 5397 6782 8410
0280 1373 2837 4617 5510 6812 8517
0449 1636 3098 4673 5653 6908 8731
0475 1836 3161 4706 5704 7136 8841
0484 1878 3222 4734 5718 7166 9012
0527 2048 3371 4767 5762 7196 9183
0530 2096 3561 4879 6032 7231 9367
0602 2272 3724 4918 6125 7329 9640
0609 2368 3878 5074 6240 7505 9647
0680 2378 4137 5079 6266 7689 9878
0792 2473 4283 5099 6270 7858
0859 2484 4285 5244 6334 7923
0915 2492 4434 5303 6460 8033
1044 2539 4447 5384 6649 8066
1071 2646 4603 5393 6709 8175

DAY - VISHNU SERIES Dr No:179
1st Prize Rs.50000/- 368264
2nd Prize Rs.7000/- 56262
3rd Prize Rs.3500/-
02427 18986 30320 31912 55654
81688 82498 83688 94632 99380
4th Prize Rs.200/-
1748 2750 3522 4993 5278 6058 6314
6500 7293 9198
5th Prize Rs.100/-
0035 0734 0832 2703 2825 5958 6130
6379 7593 8362
6th Prize Rs.50/-
0217 1826 3018 4287 5346 7250 8646
0277 1928 3033 4348 5464 7466 9070
0336 1986 3085 4353 5773 7476 9256
0348 2021 3116 4411 5810 7550 9308
0698 2114 3142 4635 5883 7663 9337
0851 2136 3287 4644 6179 7673 9460
0931 2171 3294 4673 6227 7836 9587
0940 2210 3305 4734 6374 8022 9596
1005 2328 3420 4848 6460 8026 9712
1050 2396 3585 5007 6515 8184 9987
1170 2613 3833 5009 6681 8198
1242 2636 3920 5257 6757 8228
1524 2719 3965 5273 6886 8233
1589 2835 3990 5275 7094 8492
1744 2994 4271 5327 7195 8523

## SWARNALAXMI LION RUBY SUNDAY
DrawDate on:26/03/23

SWARNALAXMI SERIES Dr No:179
1st Prize Rs.50000/- 153618
2nd Prize Rs.7000/- 85764
3rd Prize Rs.3500/-
14784 25965 32564 36869 46963
55909 67937 75031 85208 91723
4th Prize Rs.200/-
1651 1802 2888 3922 4732 5441 6428
7919 9554 9969
5th Prize Rs.100/-
0265 1433 1628 5423 6162 7345 7458
9177 9179 9596
6th Prize Rs.50/-
0133 1406 2427 3583 6154 7708 9425
0196 1474 2456 3648 6294 8064 9520
0234 1572 2600 3769 6339 8171 9535
0311 1584 2639 4190 6362 8374 9559
0356 1616 2643 4456 6554 8726 9566
0439 1702 2832 4512 6585 8762 9602
0490 1733 3019 4555 6733 8766 9639
0515 1809 3068 4819 6744 8818 9660
0544 1832 3131 4869 6761 8823 9769
0582 1878 3178 4925 6772 8913 9995
0724 2074 3266 5013 7005 9078
0767 2105 3430 5078 7240 9099
1288 2164 3473 5158 7348 9149
1339 2358 3496 5340 7504 9254
1362 2422 3527 5808 7590 9284

DAY - LION SERIES Dr No:38
1st Prize Rs.50000/- 241869
2nd Prize Rs.7000/- 45895
3rd Prize Rs.3500/-
13456 25780 36908 43568 56832
61249 72825 73034 85314 94235
4th Prize Rs.200/-
1173 1448 1648 1808 2149 3648 6521
7001 9331 9989
5th Prize Rs.100/-
2943 4786 4899 5451 5845 6087 6945
7293 7295 8456
6th Prize Rs.50/-
0048 1373 2966 4159 5402 6452 8820
0126 1390 3000 4170 5410 6533 9126
0168 1425 3172 4203 5622 6738 9196
0256 1587 3183 4280 5643 6989 9426
0279 1687 3318 4505 5663 7115 9462
0356 1865 3406 4910 5813 7289 9721
0508 1974 3475 4959 5996 7396 9730
0545 2016 3483 4974 5998 7835 9738
0554 2363 3513 4979 6041 7976 9861
0576 2523 3556 4982 6120 7997 9882
0695 2801 3625 5125 6137 8044
1093 2840 3790 5230 6285 8518
1103 2937 3867 5233 6345 8534
1153 2941 3985 5308 6357 8596
1207 2963 4000 5334 6378 8641

# భళి భళి.. బాహుబలి

## పేరు మారినా స్పీడు తగ్గలే



**శ్రీహరికోట (తడ), మార్చి 26 ప్రభాతవార్త:** బాహుబలి..ఈ పేరు భారత్‌కు బాగా కలిసొచ్చింది. ముఖ్యంగా అంతరిక్ష పరిశోధనలో బాహుబలి రాకెట్లు భళిభళి అనిపించుకుంటున్నాయి. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ గత 60 ఏళ్లుగా ఎన్నో రాకెట్లు రూపొందించి విజయవంతంగా ప్రయోగిం చినప్పటికీ బాహుబలి జోరు అంతా ఇంతా కాదు. ఈ తరహా రాకెట్లు వరుసగా ఆరు విజయవంతం కావడం సరి కొత్త చరిత్రగా నిలిచింది. భారత శాస్త్రవేత్తలకు ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతులు తీసుకొచ్చిన పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పిఎస్ఎల్‌వి)లు కూడా మొదట వైఫల్యంతోనే ప్రారం భమయ్యాయి. అయితే భారీ రాకెట్ బాహుబలి మాత్రం విజయంతోనే బోణీకొట్టింది. ఇప్పటికి అలా అలా ఆరు గఘన విజయాలు సొంతం చేసుకుంది. జిఎస్ఎల్‌వి మార్క్3 పేరుతో మొదట ఈ రాకెట్‌ను రూపొందించారు. జియో సింక్రనస్ లాంచ్ వెహికల్‌లో క్రయోజనిక్ దశ అత్యంత క్లిష్టమైనది. ఈ దశ వైఫల్యంతో మొదట జిఎస్ఎల్‌వి రాకెట్లు కొన్ని విఫలం చెందాయి. అయితే మార్క్3 పేరు పెట్టిన తర్వాత జిఎస్ఎల్‌వి తరహా రాకెట్‌లో మార్పులు చేసిన అనంతరం అపజయమే లేదు. గత ఏడాది అక్టోబర్ 23న ఇదే తరహా రాకెట్ విజయవంతంగా ప్రయోగించినప్పుడు ఇస్రో ఛైర్మన్ మాట్లాడుతూ దాన్ని ఐదవ తిరుగులేని విజయంగా ప్రస్తావించారు. ఆదివారం ఆ విజయాల సంఖ్య ఆరుకు చేరింది. వాస్తవానికి గత తొమ్మిదేళ్ల వ్యవధిలో ఈ తరహా రాకెట్లు ఆరు మాత్రమే తయారయ్యాయి.ప్రస్తుతం మాత్రం అత్యంత ప్రతిష్టాత్మక ప్రయోగాలన్నీ ఈ బరువైన రాకెట్ ద్వారానే జరపాల్సిన అవసరం ఇస్రోకు ఏర్పడింది. కమర్షియల్ లాభాలు కూడా పెంచుకునే దిశలో ఇస్రో మార్క్3 తరహా రాకెట్లను రూపొందించుకుంటోంది. గత ప్రయోగానికి ఎల్‌విఎం3-ఎం2 అని పేరు పెట్టగా ఈసారి ఎల్‌విఎం3-ఎం3 పేరుతో రూపొందించారు. అతి త్వరలో జరగనున్న చంద్రయాన్3 ప్రయోగానికి ఎల్‌విఎం3-ఎం4 పేరు పెట్టనున్నారు. ఆరు టన్నుల ఉపగ్రహాలను కూడా అంతరిక్షంలో చేర్చగలుగుతున్న ఈ బాహుబలి రాకెట్ మొదటిసారి 2014 డిసెంబర్ 18న జరపగా, రెండో జిఎస్ఎల్‌వి మార్క్3ని 2017 జూన్ 5న విజయవంతంగా ప్రయోగించారు. ఆ తర్వాత 2018 నవంబర్ 14న మూడో మార్క్3 ప్రయోగం జరిగింది. నాలుగోసారి 2019 జూలై 14న అర్థరాత్రి చంద్రయాన్2 ఉపగ్రహాన్ని ఈ రాకెట్ ద్వారా ప్రయోగించాలని ప్రయత్నిస్తే చివరి క్షణాల్లో గ్యాస్ లీక్ వల్ల నిలిచిపోయింది. దీంతో శాస్త్రవేత్తలు మళ్లీ అకుంఠిత దీక్షతో కష్టపడి అదే ఏడాది జూలై 22న జాబిల్లిపైకి ఈ రాకెట్ ద్వారానే చంద్రయాన్2ను ప్రయోగించారు. చంద్రయాన్2 ఉపగ్రహం అనుకున్న రీతిలో అంతరిక్షకక్ష్యకు చేర్చడంలో జిఎస్ఎల్‌వి



మార్క్3 విజయవంతమైంది. ఆ తర్వాత ప్రస్తుతం ఐదు, ఆరు ప్రయోగాలను వన్‌వెబ్ వారి కోసం కమర్షియల్‌గా విజయవంతంగా ప్రయోగించారు. దీనితో మన బాహుబలి సత్తా మరోసారి ప్రపంచానికి చాటిచెప్పినట్లయింది.

### రాకెట్ ప్రయోగం విజయవంతం పట్ల
## గవర్నర్, సిఎం హర్షం

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీహరికోట,షార్‌నుంచి ఆదివారం ఉదయం ప్రయోగించిన ఎల్వీఎం-3-3రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఇస్రో అధికారులను ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నశీర్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అభినందించారు.గవర్నర్ రాజ్‌భవన్ నుంచి విడుదల చేసిన ప్రకటనల్లో ,సీఎం జగన్ ట్విటరు ద్వారా ఎల్వీఎం-3-3రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేసారు. భారత అంతరిక్ష చరిత్రలో ఒక ముఖ్యమైన రోజుగా వారు అభివర్ణించారు. ఎల్వీఎం-3-3రాకెట్ ప్రయోగం ఇస్రోకు ఎంతో గర్వకారణమన్నారు.దేశ ప్రతిష్టను మన సాంకేతికతను ఈ రాకెట్ ప్రయోగం విజయవంతం కావడం ద్వారా విశ్వవ్యాప్తంగా పెరిగిందన్నారు.అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ తిరుగులేని శక్తిగా అవతరించిందన్నారు.ఇస్రో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.



స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్.ఎస్.ఎస్.ఛీఫ్ మోహన్‌భగవత్

## సంగమేశ్వర్‌లో మోహన్ భగవత్ ప్రత్యేక పూజలు
### పోలీసుల వలయంలో సంగమేశ్వరం

**కొత్తపల్లి,మార్చి 26,ప్రభాతవార్త:** రాష్ట్రీయ స్వయం సేవక్ చీఫ్ మోహన్ భగవత్ సంఘ చాలక్ నంద్యాల జిల్లా సంగమేశ్వరం పర్యటన విజయ వంతమైంది. ఆదివారం ఆయన సప్తనదుల సంగమేశ్వరం రావడంతో ఆలయ అర్చకులు తెలకపల్లి రఘురాంశర్మ మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గర్భాలయంలోని దేవతా మూర్తులను దర్శించుకొని వేప దారుని శివలింగానికి సప్త నదుల జలాభిషేకం, పాలాభిషేకం, కుంకుమార్చన, పుష్పార్చనతో ప్రత్యేక పూజలు చేసి స్వామివారికి మంగళ హారతి ఇచ్చారు. భీమలింగ ప్రదేశంలో సప్తనదులు కలిసే ప్రాంతాన్ని పరిశీలించగా ఆలయ అర్చకులు ఆలయ విశిష్టతను ఆయనకు వివరించారు. అనంతరం గోకవరం గ్రామంలోని భక్తకన్నప్ప గురుకులం అవాస్‌ను సందర్శించి మొక్కలు నాటారు. అవాస్ కమిటీ సభ్యులతో గిరిజన విద్యార్థులు స్వాలంభనంగా ఎదిగేలా చూడాలనిసూచించారు. ఆర్.ఎస్.ఎస్. చీఫ్ రాక సందర్భంగా సంగమేశ్వరంలో భారీ భంధోబస్తు ఏర్పాట్లను జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి, డియస్పీ శృతి, ఆర్డీఓ ఎం.దాసు బందోబస్తు పరిశీలించారు. కార్యక్రమంలో నందికొట్కూరు విభాగ గ్రామవికాస్ అల్వాల బాలయ్య, కర్నూలు విభాగ్ ప్రచారక్ సురేంద్ర, నంద్యాల విభాగ్ సంపర్క్ శివప్రసాద్, సంఘమిత్ర అవాస్ శ్రీనువాసులు పాల్గొన్నారు.

## టిటిడిపై అధికారపార్టీ ఎమ్మెల్యే సంచలన వ్యాఖ్యలు!
### ఎమ్మెల్యేలకు, టిటిడి బోర్డుకు గౌరవం ఇవ్వడంలేదంటూ అన్నా రాంబాబు ఆగ్రహం



గిద్దలూరు ఎమ్మెల్యే అన్నారాంబాబు


**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** అధికారపార్టీకి చెందిన గిద్దలూరు ఎమ్మెల్యే అన్నారాంబాబు తిరుమలలో టిటిడి అధికారుల తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. ఏకంగా ఓ ఉన్నతాధికారి వ్యవహారం ఒంటెద్దుపోకడగా మారిందని, ఆయన తీరుతో టిటిడిలో అధికారులు ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు చివరకు బోర్డుసభ్యులకు కూడా సముచిత గౌరవం ఇవ్వడంలేదని, విలువ లేకుండా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ విషయంపై ఫిర్యాదు చేస్తానని అన్నారు. వైసిపి ఎమ్మెల్యే అన్నారాంబాబు ఆదివారం ఉదయం కుటుంబసభ్యులతో కలసి విఐపి బ్రేక్ దర్శనం కోసం సిఎంఒలోని ఓ ఉన్నతాధికారి నుంచి సిఫార్సు లేఖను తెచ్చానని, ఆ లేఖకు తగిన విలువ లేకుండా,తాను ఎమ్మెల్యేననే ప్రాధాన్యత కూడా లేకుండా చేశారని అసహనం చెందారు. అంతేగాక ఎమ్మెల్యేల వాహనాలను అలిపిరి తనిఖీ కేంద్రంలో తనిఖీ చేసి పంపుతుండటం బాధాకరమని, ప్రోటోకాల్‌లో ఉన్న తమ వాహనాలకు విఐపి గేట్‌లో ప్రవేశం లేదంటున్నారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏకంగా టిటిడిలో ఓ ఉన్నతాధికారి, కొందరు అధికారులు తీరు ఇష్టారాజ్యంగా మారిందని విమర్శించారు. టిటిడి ఆ అధికారి ఎస్టేట్ కాదని, సిఎంఒ సిఫార్సును కాదనడం ఆయన ఎవరని ఆగ్రహంతో మీడియాముందు ఆవేదన వెల్లగక్కారు. ఏకంగా ఆ అధికారిపై ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ఫిర్యాదు చేస్తానని,ఏదో ఒకటి తేల్చుకుంటానని అన్నారాంబాబు ఘాటు వ్యాఖ్యలు చేయడం ఇప్పుడు టిటిడిలో సంచలనం రేకెత్తిస్తోంది. సామాన్య భక్తులకు ప్రాధాన్యతకల్పించడాన్ని స్వాగతిస్తున్నామని, ప్రోటోకాల్‌లో ఉన్న తమకు జనరల్ కేటగిరిలో దర్శనాలు చేయించడమేంటని సూటిగా ప్రశ్నించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్నపుడు టిటిడిలో ప్రోటోకాల్ గౌరవం ఇచ్చారని గుర్తుచేశారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఈ వ్యవహారంపై దృష్టి సారిం చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## డిప్యూటీ డైరెక్టర్ మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు
### రాయచోటి డిఎస్పీ శ్రీధర్



**రాయచోటి, మార్చి 26ప్రభాతవార్త:** అన్నమయ్యజిల్లా రామాపురం మండలం గువ్వలచెరువు ఘాట్‌లో అనుమానస్పదంగా మృతి చెందిన పశుసంవర్ధకశాఖ డిప్యూటి డైరెక్టర్ చిన్న అచ్చన్న మృతిపై అన్ని కోణాల్లో దర్యాప్తు ముమ్మరం చేసినట్లు రాయచోటి డిఎస్పీ శ్రీధర్ తెలిపారు. రాయచోటిలో ఆదివారం విలేకరుల సమావేశంలో డిఎస్పీ శ్రీధర్ మాట్లాడుతూ చిన్న అచ్చన్న గువ్వల చెరువు ఘాట్ రోడ్ రక్షణ గోడకు 15 అడుగుల కింద భాగంలో శవం బోర్లపడి ఉండడం గ్రామ పంచాయతీ విఆర్వో ఫాతిమా ఫిర్యాదు మేరకు లక్కిరెడ్డిపల్లి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్, రామాపురం ఎస్ఐ కాండారెడ్డి సంఘటనా స్థలంలో పరిశీలించి పంచమాన నిర్వహించి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు శవాన్ని అందజేసినట్లు డిఎస్పీ తెలిపారు. మృతిపై పలు అనుమానాలు ఉన్నట్లు ఆయన తెలిపారు. మృతుడు చిన్నఅచ్చన్న మహబూబ్‌నగర్ జిల్లా వనపర్తి వెటర్నరి ఆస్పత్రి అసిస్టెంట్‌గా పనిచేస్తూ సస్పెండ్‌కు గురైనట్లు తెలిసిందన్నారు. మృతుడు నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ రామచంద్రమిషన్ దగ్గర నివాసం ఉన్నట్లు తెలి పారు. తమ దర్యాప్తులో వాస్తవాలు వెలుగులోకి వస్తాయన్నారు. చిన్న అచ్చన్న గోడపై నుంచి ప్రమాదవశాత్తు కింద పడడం ఎవరైనా త్రోయడం జరిగిందా లేక ఇటీవల సస్పెన్షన్‌కు గురికావడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడా లేక హత్య చేశారా అని అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఈనెల 14వ తేదీ కడప వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌లో చిన్నఅచ్చన్న కనిపించడం లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారన్నారు. త్వరలో వాస్తవాలు వెలుగులోకి వస్తాయని తెలిపారు.

## తిరుమలలో గంజాయి వ్యాపారం జగన్ ప్రభుత్వ వైఫల్యం: నెట్టెం రఘురామ్



**జగ్గయ్యపేట, మార్చి 26, ప్రభాతవార్త:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామివారి క్షేత్రంలో గంజాయి వ్యాపారాలు జరుగుతుండటం పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమేనని, పాలకుల చేతకానితనానికి ఇది నిదర్శమని మాజీమంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురామ్ ఆరోపించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేటలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశం మొత్తంలోపట్టుబడిన గంజాయిలో 26 శాతం ఆంధ్రాలోనే పట్టుబడిందని, పోలీసులు మాత్రం 1775 కేసులు నమోదుచేశారని, రోజూ టన్నుల కొద్దీ గంజాయి వ్యాపారాలు జరుగుతుండటం అత్యంత హేయమైనదన్నారు. వైఎస్ఆర్ జిల్లా పోలీసులు 11మంది స్మగ్లర్లను అరెస్ట్ చేయటం బట్టి వైఎస్ ఆర్‌సిపి నాయకులు స్మగ్లర్లకు సహకరిస్తున్నారనేది సుస్పష్టమవుతుందన్నారు. జగన్మోహనరెడ్డి పరిపాలనలోకిరాకముందు 2018లో చంద్రబాబుపాలనలో 6600 కిలోలు, 2020లో 97వేల కిలోలు పట్టుబడగా, జగన్మోహనరెడ్డి పరిపాలనలో 2021లో 2 లక్షల కిలోలు పట్టుబడటం బట్టి ఎంత దారుణం జరుగుతుందో తేటతెల్లం అవుతుందన్నారు. దేశం మొత్తంలో ఎక్కడ పట్టు బడినా దాని మూలాలు ఆంధ్రప్రదేశ్ ఉండటం శోచనీయమన్నారు. రాష్ట్రం అధోగతిపాలు కాకముందే ఈదుర్మార్గాన్ని నివారించుకోవాల్సి వుందన్నారు. ఇందుకు ప్రజలను చైతన్యవంతుల్ని చేసి గంజాయి వ్యాపారాలను తుద ముట్టించేందుకు తెలుగుదేశం పార్టీ ప్రణాళికా బద్ధంగా కృషిచేస్తుందన్నారు. జగన్మోహనరెడ్డి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

# ఎమ్మెల్యే ఏకపక్ష నిర్ణయాలపై ధ్వజం

### శ్రీకాళహస్తి టిడిపి నేత బొజ్జల

**శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి శాసనసభ్యుని ఆరాచకాలపై తామేమి చేయలేకపోయాము.అయితే భగవంతుని స్క్రిప్టు తయారు అవుతుంది. దేవుడు వదలిపెట్టడని శ్రీకాళహస్తి తెలుగుదేశం ఇన్‌చార్జి బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు.ఆదివారం ఎన్‌టిఆర్‌భవన్‌లోనిపార్టీ కార్యాలయంలో ఆయన పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేసారు.ఈ సందర్భంగా ఆయన శాసనసభ్యుని ఏకపక్ష నిర్ణయాలపై శివమె త్తారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా ఉన్న ప్రసన్నవరదరాజస్వామి ఆలయం పునర్నిర్మాణంకు పడగొట్టిన సమయంలో ప్రతిపక్షాలకు గాని పట్టణ ప్రముఖులకు ఆహ్వానించక ఏకపక్షంగా నిర్ణయం తీసుకోవటానికి ఇదేమైనా శాసనసభ్యుని జాగీరా? అని ప్రశ్నించారు. ఇక ఇక్కడ పడగొట్టిన రాళ్ళకు సంబంధించి పురాతన రాళ్ళపై నెంబరింగ్ కూడా వేయకపోవటాన్ని గమనిస్తే వారి ఏకపక్ష నిర్ణయాలు అర్థమౌతాయన్నారు. ఇక్కడ ఏం దొరికింది? ఎంత దొరికింది? అనేది ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ఇక్కడ భారీ ఎత్తున నిధులు బంగారునాణేములు దొరికితే వాటిని హైదరాబాదుకు చేర్చి అమ్ముకోవటానికి శాసనసభ్యుడు ప్రయత్నిస్తున్నారని ధ్వజమెత్తారు. భగవంతుడు వదలిపెట్టడని స్క్రిప్టు తయారు అవుతుందన్నారు.

**అవినీతి పాలనకు రోజులు దగ్గర పడ్డాయి:** శ్రీకాళహస్తిలో అవినీతి పాలనకు కొందరు అధికారులు వత్తాసు పలుకుతూ తెలుగుదేశం వారిపై అక్రమంగా దళిత,గిరిజన వేధింపు కేసులను బనాయించి వేధిస్తున్నారన్నారు. ఇందుకు ఏర్పేడు సిఐ శ్రీహరి ముందుండి నడిపిస్తున్నారని ఆయన అవినీతి భాగోతాన్ని బయటపెట్టుటకు ఆధారాలు సేకరించామన్నారు.ఆయన అవినీతికి అంతు లేకుందన్నారు. నెలకుకనీసం రూ.30లక్షలు సంపాదిస్తున్నారని వివరించారు. ఆతను ఒక పోలీసు ఆఫీసర్‌గా పని చేయటం లేదని స్వర్ణముఃి నుంచి ఇసుక అక్రమ రవాణాను ఆయనే దగ్గరుండి నడిపిస్తున్నట్లు వివరించారు. ఆయన వ్యాపార లావాదేవిలన్నీ తిరుపతి కేంద్రంగా సాగిస్తున్నారని ఆరోపించారు. కాగా ఎంఎల్‌సి ఎన్నికల రోజు పోలింగ్ సరళిని పరిశీలించుటకువెళ్ళిన తాము పోలింగ్ కేంద్రంలో సిఐ వ్యవహారిస్తున్న తీరును ప్రశ్నించామన్నారు. అక్కడ వైకాపా నాయకులకు ఏం పని అని ప్రశ్నించాము. పోలీసుల విధి నిర్వహణను సక్రమంగా చేయమంటే సిఐకుమద్దతుగా మాపార్టీ నుంచి వెళ్లిన దామోదరం అడ్డుపడ్డాడని తాను ఆతన్ని ఎంతో గౌరవంగాసంబోధించానన్నారు.కానీ ఆతను చొక్కా చించుకొని తనపై 70 సంవత్సరాల వృద్ధుడు హత్యాప్రయత్నం చేసాడంటూ హంగామాచేస్తే దాన్ని ఆసరా తీసుకొని సిఐ ఎస్‌సి ఎస్‌టి అట్రాసిటికేసును శాసనసభ్యుని ఆదేశాలతో నమోదు చేసి ఇబ్బంది పెడుతున్నారని సుధీర్‌రెడ్డి ధ్వజమెత్తారు.ఇవన్ని లెక్క పెడుతున్నాము. తాను శ్రీకాళహస్తి శాసనసభ్యుడుగా గెలవటం తథ్యం. అందరి లెక్కలు తేల్చటం ఖాయమన్నారు.



ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న బొజ్జల సుధీర్‌రెడ్డి

**లాంకో నజరానాల మాటేమిటి?:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని రాచగన్నేరి వద్ద ఇసిఎల్ కంపెనీ రాజ్యాంగ విరుద్ధంగా ప్రభుత్వ రోడ్డును ఆక్రమించుకుంటూ ఓ గ్రామానికి(చిందేపల్లి) దారి లేకుండా అడ్డంగా గోడ నిర్మిస్తుంటే శాసనసభ్యుని మౌనంలో అంతర్యమేమిటని సుధీర్‌రెడ్డి ప్రశ్నించారు. ఇక్కడ నుంచి ఆయనకు కంపెనీ నజరానాలు,ప్లాట్ల బహూకరణ వల్లనే మౌనం వహించారని ధ్వజమెత్తారు.ఓ ప్రభుత్వానికి సంబంధించిన రోడ్డునుజిల్లా కలెక్టర్ ఎలా అనుమతిస్తారని ప్రశ్నించారు.తాము ప్రజా పక్షమని ప్రజల సంక్షేమానికి సమాజికాభివృద్ధికి వెనుకాడేది లేదన్నారు. ఎన్నికేసులు పెట్టినా జంకేది లలేదన్నారు.నియోజకవర్గంలో ఆక్రమణలకు సంబంధించి అన్ని ఆధారాలుసేకరించామన్నారు. త్వరలోనే శ్రీకాళహస్తిలో జరిగిన అవినీతి కుంభకోణాలను మీడియాకు విడుదల చేస్తామన్నారు.

## శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం భక్తుల నిరీక్షణ




శ్రీకాళహస్తీశ్వరుని దర్శనం కోసం నిరీక్షిస్తున్న భక్తులు

**శ్రీకాళహస్తి, మార్చి 26 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయం ఆదివారం భక్తులతో కిటకిట లాడింది. దక్షిణ కైలాసంలో వెలసిన వాయులింగేశ్వరుడు భక్తులు తమ ఇష్టదైవం ముక్కంటీశునికి దర్శించుకొని శుభాలు పొందాలని పరుగులు తీశారు. ఓ వైపు సామాన్యభక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడితో ఆలయం కిట కిట లాడింది.అడుగు తీసి అడుగు వేయలేని స్థితి చోటు చేసుకుంది. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఆలయ ఇఓ వికె సాగర్ బాబు, వారి సిబ్బంది ఇంకోవైపు భక్తుల సదుపాయాల్ని పర్యవేక్షించారు.అలాగే తన సిబ్బందిని సమాయత్త పరచారు.తిరుమలేశుని దర్శనానికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం అవుతుండటంతో సమీపంలోని ఆలయాల దర్శనానికి రద్దీ ఏర్పడింది. ఒక్కసారిగా జనం తండోపతండాలుగా కదలి తరంగాల్లా కదలి వచ్చారు. రెండు రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల రద్దీ అధికమైంది. ఆదివారం ఉదయం నుంచి శ్రీకాళహస్తి పట్టణంలోని ఎటు చూసినా జనం జనం. ఆలయాధికారుల అంచనాల మేరకు ఆదివారం సుమారు 30 వేల మంది భక్తులు దర్శనం చేసుకొని ఉండవచ్చునని అంచనా. ఏ లాడ్జిలో చూసినా ఏ హోటల్‌లో పరిశీలించినా, ఫాస్ట్ ఫుడ్ సెంటర్లలో చూసినా జనమే జనం. ఆదివారం భక్త జనులు తండోపతండాలుగా శ్రీకాళహస్తికి తరలివచ్చారు. పంచభూత లింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసిన దివ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయం. శ్రీకాళహస్తీశ్వరాలయంతో పాటు పరిసర దేవాలయాలు భక్తులతో కిట కిట లాడుతున్నాయి. ఈ నేపథ్యంలో తమిళనాడు, కర్నాటకల సరిహద్దుల్లో ఉన్న' దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం భక్త జనంతో కిటకిట లాడింది'. కలియుగ దైవమైన వెంకటేశ్వరస్వామిని దర్శించుకునే భక్తులు సమీపంలోని శాంతి సౌఖ్యాల్ని అందించే ముక్కంటీశుని దర్శనానికి తరలి వస్తున్నారు.తిరుమలేశుని సన్నిధికి వచ్చిన భక్తులకు దర్శనం ఆలస్యం కావటంతో సమీపంలోని ముక్కంటీశుని దర్శనానికి విచ్చేస్తున్నారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి ఇబ్బంది లేకుండా సిబ్బంది ఆలయ ఎఇఓ సతీష్‌మాలిక్,టెంపుల్ ఇన్స్‌పెక్టర్లు హరియాదవ్,సుదర్శనం వారి సహచరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఆయనే స్వయంగా సిబ్బందితో కలసి కంచుగడప వద్ద, రాహుకేతుదోష నివారణ పూజలు జరిగే చోట ప్రత్యేకంగా తిరుగుతూ పర్యవేక్షించగా గేట్ల వద్ద సిబ్బంది అప్రమత్తమయ్యారు.అలాగే ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు క్యూలైన్లను సమీక్షించారు.అలాగే క్యూలైన్లలో దళారులనుక్రమబద్ధీకరించాలని సిబ్బందికి సూచించారు.

**భక్తుల ఇక్కట్లు:** శ్రీకాళహస్తీశ్వరుని దర్శనానికి వస్తున్న భక్తులు స్థానికంగా ఓ వైపు ఆటోలు, మరోవైపు లాడ్జిల యజమానులు, ఇంకోవైపు దుకాణం దారులు విచ్చల విడిగా దోపిడి చేస్తున్నారు. ఇక్కడ విధి విధానాలు లేదు. పోలీసుల అదుపు లేదు. ఎవరికి తోచిన విధంగా వారు దోచుకోవటమే లక్ష్యంగా మారింది. బస్సు దిగిన యాత్రికుల్ని ఆటోల డ్రైవర్లు ఇష్టం వచ్చినట్లు మభ్యపెడుతున్నారు.దేవస్థానంకు సంబంధించిన బస సదుపాయాలకు సంబంధించి విస్తృత ప్రచారం నిర్వహించాల్సి ఉంది. లేకుంటే ఇంకా భక్తులు దోపిడికి గురౌతూ దేవస్థానం అభాసుపాలయ్యే ప్రమాదం ఉంది. ఆలయానికి సంబంధించి దళారుల రాజ్యమనే విమర్శలు వచ్చినపుడు పరిశీలించి పరిష్కరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారు.దాంతో ఇక్కడకు వచ్చిన భక్తులు నిలువు దోపిడికి గురౌతున్నారు. భక్తులు త్వరత్వరగా దర్శనం చేసుకొని వెళ్ళాలనే తపనతో దళారులను ఆశ్రయిస్తూ జేబులు ఖాళీ చేయించుకుంటున్నారు. అధికారుల పర్యవేక్షణేమో సూపర్ కానీ ఫలితం మాత్రం శూన్యం అన్నట్లు మారింది.

## వేసవి ఆరంభంతో.. మళ్లీ తిరుమల ఘాట్‌లో చిరుతలు



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** యధేచ్ఛగా శేషాచలం అటవీప్రాంతంలో సంచరించే అడవిజంతువులు రెండున్నరసంవత్సరాల క్రిందట కరోనా వైరస్ లాక్‌డౌన్ సమయంలో భక్తుల సంచారం లేకపోడంతో తిరుమల కొండపై, ఘాట్‌రోడ్లలో చిరుతలు బెంబేలెత్తించాయి. ఇవేగాక ఏనుగులు, ఎలుగుబంట్లు, హైనాలు,దుప్పులు అడవిని వదలి ఘాట్‌రోడ్డు బాట పట్టిన విషయం విదితమే. తాజాగా మళ్ళీ తిరుమల నుంచి తిరుపతికి వెళ్ళే మొదటిఘాట్‌లో 35వ మలుపువద్ద చిరుతపులి కనిపించడంతో వాహ నదారులు హడలిపోయారు. గతంలో చిరుతపులులు ఏకంగా మొదటి ఘా ట్‌లో ఏనుగుల ఆర్చి వద్ద, 7వమైలు ప్రాంతంలో రోడ్డు దాటుతూ వాహ నదారులకు కనిపించడం, ద్విచక్రవాహనాలను కొన్నిగంటల పాటు నిలిపివేయడం జరిగింది. తాజాగా మళ్ళీ వేసవికాలం రావడంతో మార్చిచివరి వారంలోనే శేషాచలం అడవిని వదలి జంతువులు ప్రధానంగా చిరుత పులులు జనావాసాల్లోకి వస్తుండటం భక్తులకు వణికిస్తున్నాయి. రెండేళ్ళ క్రిందట రెండోఘాట్‌లో చిరుతపులి ద్విచక్రవాహనదారులపై దాడి చేయడం, ఇద్దరు ట్రాఫిక్ పోలీసులు బాధితులు కావడం తప్పించుకోవడంతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డారు. ఇప్పుడు మళ్ళీ తిరుమలఅడవుల్లో ఉన్న చిరుతపులులు అడ వినుంచి ఘాట్‌రోడ్డుబాట పట్టడంతో ఎప్పుడు,ఎక్కడ నుంచి వచ్చి దాడి చేస్తాయోననే భయం స్థానికుల్లోనేగాక యాత్రికుల్లో కలవరపెడుతోంది. ముఖ్యంగా తిరుమల మొదటి ఘాట్‌లో భక్తులు సమయం, సందర్భం లేకుండా వెంకన్న దర్శనం ముగించుకుని ద్విచక్రవాహనాల్లోనేగాక వాహ నాల్లో తిరుగుప్రయాణమవుతుంటారు. ఏకంగా తిరుమలకొండపై వ్యాపా రాలు చేసుకునేవారు, హోటళ్ళు, దుకాణాలలో పనిచేసే సిబ్బంది, టిటిడి ఉద్యోగులు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 7గంటల వరకు ద్విచక్ర వాహనాలపై క్రిందకువెళుతుంటారు. ఇలాంటి సమయంలో చిరుత భయం వెంటాడుతోంది.

**ఆహారం,నీటికోసం జనసంచారంలోకి!:** శేషాచలంఅటవీప్రాంతం విస్తరించిన తిరుమల,తిరుపతి మధ్యలో దాదాపు 50కిపైగా చిరుతలు ఉన్నట్లు అటవీశాఖ గుర్తించింది. అంతేగాక ఈ మధ్య కాలంలో చిరుతలు కొన్ని పిల్లలకు జన్మనిచ్చినట్లు కూడా చెబుతున్నారు. సుమారుగా 60కిపైగా చిరుతలు తిరుమల అడవిలో ఉన్నట్లు పాదముద్రలను బట్టి అంచనా వేస్తున్నారు. వేసవిలో అడవిలో ఆహారం దొరకక, నీరుదొరకకపోవడంతో ఇలా దారితప్పి ఘాట్‌లో వచ్చేస్తున్నాయనేది అటవీశాఖ అధికారుల సమాచారం. అడవిలో ఉన్న చిరుతలు ఎటువైపు నుంచి ఎలా వస్తాయనేది కనుక్కోవడం కొంత కష్టమేనని చెబుతూన్నారు.భక్తులు ,ద్విచక్రవాహనదారులు వీలైనంత వరకు చీకటిపడకముందే కొండదిగడం మంచిదని, ఇద్దరుముగ్గురు కలసి గుంపుగా వాహనాల్లో దిగాలని కోరుతున్నారు. చిరుతపులుల జాడ కనిపిస్తే అడవిలోకి మళ్ళించేందుకు చేస్తామని చెబుతున్నారు. మొత్తంమీద రెండేళ్ళ తరువాత మళ్ళీ మొదటిఘాట్‌లో చిరుతల సంచారంతో భక్తులు భయం వ్యక్తం చేస్తున్నారు.

### ప్రధాని మోడీ,అమిత్‌షాల చేతిలో
## సిబిఐ, ఇడిలు కీలుబొమ్మలు
### పిసిసి అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు

**విజయవాడ,మార్చి26,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రధాని నరేంద్రమోడీ,హోంమంత్రి అమిత్‌షాల చేతిలో సీబీఐ.ఈడీలు కీలుబొమ్మలుగా మారాయని ఏపీపీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ఆరోపించారు.నరేంద్రమోడీ పాలనకు వ్యతిరేకంగా, రాహుల్‌గాంధీ ఏంపీ పదవిపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఏపీ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు జరిగాయి. విజయవాడలో ఏపీ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో సంకల్ప సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు మాట్లాడుతూ కేంద్ర వ్యవస్థల ద్వారా సోనియాగాంధీ, రాహుల్‌గాంధీని ఇబ్బంది పెట్టేందుకు ప్రయత్నించి మోడీ,అమిత్‌షా విఫలమయ్యారన్నారు.రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడం ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడటమే అన్నారు. అదానీ, అంబానీలకు దేశసంపదను మోడీ దోచిపెడుతున్నారని రాహుల్ పార్లమెంట్‌లో వివరించారన్నారు.అందుకే కక్షపూరితంగా ఆయనపై అనర్హత వేటు వేసారన్నారు. రాహుల్ భారత్‌జోడో యాత్రతో ఆయన ఎంత దృఢమైనేతో దేశ ప్రజలకు అర్థమైందన్నారు.అనర్హత వేటు వేసినా ఆయన నిబ్బరంగా దేశం కోసం పోరాడాతనని ప్రకటించారన్నారు.దేశంలో కాంగ్రెస్‌పార్టీ పరిపూర్ణ ప్రజాదరణ పొందుతుందన్నారు. మోడీ కుట్రపూరిత రాజకీయాలకు ఇక కాలం చెల్లిందన్నారు. కేంద్రంలో ఆయన ప్రభుత్వాన్ని ప్రజలు వచ్చే ఎన్నికల్లో గద్దె దింపడం ఖాయమన్నారు.రాజకీయాల్లో పెనుమార్పులు సంభవిస్తాయన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలపడుతుందన్నారు.పార్టీ పిలుపు మేరకు పలు ఉద్యమాలకు ప్రజలు మద్దతు పలుకుతున్నారన్నారు.మోడీ,అమిత్‌షా విధానాలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ విశాఖ, గుంటూరు, తిరుపతి, రాజమండ్రితో సహా పలు ప్రాంతాల్లో ఆందోళనను నిర్వహించింది.



## స్మగ్లర్లు పరార్: 16 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని తిరుమలగిరుల్లో అటవీప్రాంతంలో విస్తరించిన ఎర్రచందనం వృక్షాలను నరికి దుంగలను అక్రమంగా తరలిస్తున్న స్మగ్లర్లు ఆదివారం తెల్లవారుజామున తప్పించుకున్నారు. అడవిలో పరారవడంతో వారు తరలిస్తున్న 16 ఎర్రచందనం దుంగలను తిరుపతి అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ విభాగం స్వాధీనం చేసుకుంది. తిరుపతి టాస్క్‌ఫోర్స్ ఎస్పి కె.చక్రవర్తికి అందిన సమాచారం మేరకు డిఎస్పీ మురళీధర్ ఆధ్వర్యంలో ఆర్ఐ కె.సురేష్‌కుమార్‌రెడ్డి సిబ్బంది సంయుక్తంగా కూంబింగ్ చేపట్టారు. పాపవినాశనం పరిధిలోంచి దుంగలను తరలిస్తున్న స్మగ్లర్లు 16 ఎర్రచందనం దుంగలను వదలి పరారయ్యారు.



## ఏప్రిల్ 1న బాలకాండ అఖండపారాయణం

**తిరుమల,మార్చి 26ప్రభాతవార్తప్రతినిధి:** లోకకల్యాణం కోసం ప్రపంచంలోని ప్రజల ఆయురారోగ్యం కోసం ఏడుకొండల్లోని నాదనీరాజనం వేదికపై ఏప్రిల్ 1వతేదీ శనివారం ఉదయం15వ విడత బాలకాండ అఖండపారాయణం జరగనుంది. ఆ రోజు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు బాలకాండలోని 71నుంచి 73వ సర్గల వరకు 89శ్లోకాలను ఏకధాటిగా పారాయణం చేస్తారు. యోగవాశిష్టం, ధన్వంతరి మహామంత్రం కలిపి 25 శ్లోకాల పారాయణం జరుగుతుంది. మొత్తం 114 శ్లోకాలను పారాయణం చేయనున్నారు.

వార్త

మనిషిలో పశువు అంతరించినప్పుడు
దేవుడు కన్పిస్తాడు.
-స్వామి శివానంద

# పుతిన్ అరెస్టుపైనే ఫోకస్

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్‌పుతిన్‌పై అంతర్జాతీయ క్రిమినల్‌నేరాల కోర్టు జారీచేసిన అరెస్టు వారెంటు ఇపుడుప్రపంచ దేశాల్లో చర్చకు నాందిపలికింది. గతవారంలోనే హేగ్‌లో ఉన్న అంతర్జాతీయకోర్టు ఈవారంట్లను జారీచేసింది. రష్యా తాము ఈ కోర్టును పరిగణనలోనికే తీసుకోవడం లేదని, ప్రపంచంలోని చాలాదేశాలు ఈకోర్టును తీర్పులను ఆమోదించడంలేదన్న వాదనను తెరపైకి తెచ్చింది. పైగా అమెరికా, చైనాతోసహా ప్రపంచంలోని అత్యధిక దేశాలు గుర్తించని అంతర్జాతీయ క్రిమినల్‌కోర్టుకు చట్టబద్ధతలేదన్న వాదనను తెరపైకితెచ్చింది. ఐసిసి వారంట్‌జారీతో ఏక్షణంలో అయినా పుతిన్‌ను ఎక్కడయినా అదుపులోకి తీసుకునే అవకాశంఉంది. మరోపక్క జర్మనీ ఐసిసి వారంట్‌కు మద్దతునిచ్చింది. తమ దేశంలో పుతిన్‌పర్యటించినపక్షంలో వెంటనే అదుపులోకి తీసుకుంటామని అంతర్జాతీయ కోర్టు అరెస్టువారంట్‌ను గౌరవిస్తామంటూ ప్రకటించింది. ఇదే తరహాలో అత్యధిక యూరోపియన్‌దేశాలు వ్లాదిమిర్‌పుతిన్ ఉక్రెయిన్‌పైచేస్తున్న దండయాత్రను అంగీకరించడంలేదు. అలాగే ఆంక్షలుకూడా ప్రకటించాయి. ప్రపంచంలోని అగ్ర రాజ్యాలుగా చెపుతున్న అత్యధిక దేశాలన్నీ కూడా ఇపుడు ఉత్తరకొరియా తరహాలో రష్యాపై ఆంక్షలు విధించాయి. అయినా కూడా పుతిన్ వెనకడుగు వేయడంలేదు. ఉక్రెయిన్‌ను ఆసాంతం ధ్వంసంచేసి స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా దండయాత్రనుకొన సాగిస్తున్నారు. పూర్తిగా విధ్వంసానికి గురైన ఉక్రెయిన్‌ను ఆధునీకరించి యధాతథ స్థితికి తీసుకురావాలంటే 40 లక్షలకోట్ల డాలర్లు నిధులు అవసరమవుతాయని ఐఎంఎఫ్ వంటి సంస్థలు ప్రకటించాయి. ఇక ఈ వివాదాలు అలాఉంటే ఈ వారంలో జారీఅయిన అరెస్టు వారంట్ పైనే ఇపుడు ప్రపంచ దేశాలు జరగబోయే పరిణామాలను ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. ఉక్రెయిన్‌లోని చిన్నారులను రష్యా సైనిక దళాలు కిడ్నాప్‌చేసి తమస్థావరాలకు తరలించారని ఐసిసి కోర్టుకు రుజువులతో నివేదికలు అందాయని ఆ కోర్టు చెపుతోంది. దీనికితోడు ఐసిసి ప్రత్యేక ప్రాసిక్యూటర్ కూడా ఉక్రెయిన్‌లో పర్యటించి వాస్తవపరిస్థితులపై పరిశీలనచేసి నివేదికలను కోర్టుకు అందచేసారు. వీటి ఆధారంగాను, మానవహక్కుల కమిటీల నుంచి అందుతున్న నివేదికల ఆధారంగా కోర్టు ముందు అరెస్టు వారంటును జారీచేసింది. దీనిపై పుతిన్ పరంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయకపోవడం వెనుక ఆయన తలబిరుసుతనమేనని స్పష్టం అవుతోంది. ఓపక్క ఉక్రెయిన్‌రష్యా యుద్ధం ముగింపుకోసం మధ్యవర్తిగా చైనా రంగంలోకి దిగింది. అధ్యక్షుడు జిన్‌పింగ్ మాస్కో పర్యటనలో పుతిన్‌తో ప్రత్యేక భేటీనిర్వహించి వెళ్లారు. మరోవైపునుంచి స్పెయిన్, మెక్సికో వంటి దేశాధినేతలను కూడా రంగంలోకి దించేందుకు చైనా తనవంతు ప్రయత్నాలు చేస్తోంది. ఇవన్నీ ఒకఎత్తయితే ఉక్రెయిన్‌పై క్షిపణి దాడులు, డ్రోన్ల దాడులతో ఆదేశప్రజలను రష్యాదళాలు ఊపిరి తీసుకోనివ్వడంలేదు. రాజధాని క్యీవ్‌నగరాన్ని స్వాధీనం చేసుకోవడమే లక్ష్యంగా ముందుకువెళుతున్నా ఉక్రెయిన్‌దళాలు కూడా అందుకు తగినట్లుగానే పోరాటంచేస్తున్నాయి. అమెరికా, జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్ వంటి దేశాలనుంచి అందుతున్న నాటో ఆయుధ సాయం తో ఉక్రెయిన్‌కూడా రష్యాకు ధీటుగా బదులిస్తోంది. ఈ వాతావరణం ఇలా కొనసాగుతుంటే ఇపుడు అకస్మాత్తుగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌పై జారీ అయిన అరెస్టువారంట్ తెరపైకి వచ్చింది. ఇదే జరిగితే హేగ్‌పై తమ క్షిపణిదాడులు దూసుకుపోతాయని, అలాగే జర్మనీ ఛాన్సలర్ కార్యాలయం వైపునకు కూడా క్షిపణిదాడులు రావాలని ఆదేశాలు భావిస్తున్నాయంటూ రష్యాభద్రతా మండలిడిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్ హెచ్చరికలవంటి సందేశాలిచ్చారు. ఐసిసి జారీచేసిన అరెస్టు వారంట్‌తో ఏదేశమైనా తమ అధ్యక్షుడు పుతిన్‌ను అరెస్టుచేస్తే ఆదేశంపై యుద్ధం ప్రకటించడమే తరువాయి అని చెపుతూ రష్యా డిప్యూటీ ఒకవిధంగా నాటో, ఐరోపాదేశాల కూటమిలకు హెచ్చరికలు చేసినట్లుగానే భావించవచ్చు. ఈహెచ్చరికలు అటుంచితే ఈవారంట్ జారీ అయిన తర్వాతనే రష్యాఅధ్యక్షుడు పుతిన్ రష్యా సేనలు ధ్వంసంచేసిన ఉక్రెయిన్‌లోని మారియుపోల్ నగరాన్ని సందర్శించారు. పైగాస్వయంగా ఆయనే కారునడుపుకుంటూ నగర వీధులను పరిశీలించడం అంటే ఐసిసి వారంట్‌ను ఒకవిధంగా సవాల్ చేసినట్లే భావించాలి. పైగా ఈ దేశాలు పుతిన్‌ను అరెస్టుచేయాలని తహతహలాడుతున్నాయని, వారికల ఎప్పటికీ నెరవేరదని కూడా మెద్వెదేవ్ చెపుతూ ఒకవేళ అరెస్టు అనేభావిస్తే అది రష్యా సమాఖ్యపైయుద్ధం ప్రకటించినట్లేనని పరిగణిస్తామన్నారు. అంతేకాకుండా ఏదేశం అరెస్టుచేస్తే ఆదేశం వైపు రష్యా క్షిపణులు దూసుకుపోతాయని చెప్పడం, పైగా అణుయుద్ధానికి నాందిపలికినట్లవుతుందని చేస్తున్న హెచ్చరికలు చూస్తుంటే ఉక్రెయిన్‌రష్యా యుద్ధం మరోవినాశనానికి దారి తీయనున్నట్లు తెలుస్తోంది. పైగా భద్రతామండలి డిప్యూటీ అణుముప్పు తొలగిపోలేదని, పాశ్చాత్యదేశాలుఉక్రెయిన్‌కు ఆయుధాలు పంపిస్తున్నకొద్దీ ఈ అణుముప్పు మరింత బలపడుతున్నదని ఆయన చెప్పడాన్ని చూస్తే రష్యా తన రక్షణకోసం అవసరమైతే అణుయుద్ధానికైనా సిద్ధమేనని చెపుతున్నట్లుగా భావించాలి. రష్యాపతనం తర్వాత తమ సమాఖ్యపై ఈ పాశ్చాత్యదేశాలదే పెత్తనమని కలలుకన్నాయని వాటన్నింటినీ తమ అధ్యక్షుడు పుతిన్‌పటాపంచలు చేసారని రష్యా అధ్యక్షుడిని భుజానికెత్తుకున్నారు. ఇంతకీ ఈ అరెస్టు వారంట్‌తో రష్యాఅధ్యక్షుడు ఇపుడు ఏదేశానికెళ్లినా అరెస్టు అవుతారా, అదిసాధ్యమేనా అన్నది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం నిర్ణయాలపై ఆధారపడిఉంది. ఉక్రెయిన్ పర్యటన తర్వాత పుతిన్ చైనాలో కూడా పర్యటించేందుకు సమాయత్తం అవుతున్నారు. ఈ క్రమంలో చైనాలోఐసిసివారంట్‌కు మద్దతులభిస్తుందా? లేక పుతిన్‌కు అండగా చైనానిలబడుతుందా అన్నది భవిష్యత్తు కాలమే నిర్ణయిస్తుందనడంలో ఎలాంటి సందేహంలేదు.

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

ఉదయం రాబోయే మధ్యాహ్నాన్ని సూచించినట్లే, బాల్యం భావితరాన్ని సూచిస్తుంది.



జాన్ మిల్టన్

## ప్రజావాక్కు

### పరువు నష్టం, ప్రచార లాభం

పరువు నష్టంకేసులో రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలుశిక్ష పడడం తాజా సంచలనం. 2019ఎన్నికల ప్రచారంలో ఆయన మాట్లాడుతూమోడీజీని గుర్తుచేసేలా అన్యాపదేశంగా'దేశంలో దొంగల పేర్లు మోడీగా ఉంటాయి ఎందుకో' అంటూ ఓ చెత్త వ్యాఖ్య చేశారు. నీరవ్‌మోడీ, లలిత్‌మోడీ ఉదంతాల్ని ఎత్తిచూపుతూ ఆయన మాటలు నూటికినూరు శాతంతప్పు. అందుకుగానూ మోడీ ఇంటిపేరుగల ఒకా యన వేసిన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు ఈ విధంగా తీర్పునిచ్చింది. అయితే ఆయన పార్లమెంట్ సభ్యుడు కనుక ఆయన సభ్యత్వంపై ప్రభావం ఉంటుంది. సుప్రీంకోర్టు తీర్పుననుసరించి ఎవరైనా చట్టసభల లోని సభ్యుడు రెండేళ్లజైలు శిక్షకు గురైతే వెనువెంటనే సదరు సభ్యత్వాన్ని కోల్పోతాడు. ఇంతకుముందు విండోపీరియడ్ ఉండేది. ఇప్పుడదలాలేదు. వెంటనే అమల్లోకివస్తుంది. ఈలోగాపై కోర్టునుండి స్టే తెచ్చుకుంటే పర్వాలేదు. పై కోర్టు కిందికోర్టు తీర్పుపై అభ్యంతరం చెప్పకపోతే అనర్హత తప్పదు. ఈ తీర్పు ద్వారానేతల ప్రసంగాల శైలిలో కొంత సంస్కరణ వస్తే మేలు.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### ఎస్టీహోదా ఎందుకు?

దేశంలో ఎక్కడలేని విధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఆదివాసుల రాజ్యాంగహక్కుల చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఆదివాసీల రాజ్యాంగ ఫలాలను అభివృద్ధి చెందిన గిరిజనయేతరుల కులాలకు దోచి పెడుతుంది. ఆర్టికల్ 342కి విరుద్ధంగా అధికార అహంకారంతో బోయ, వాల్మీకి కులాలను ఎస్టీ జాబితాలో చేర్చాలని నేడు అసెంబ్లీలో తీర్మానం చేయడం ఆదివాసీలకు తీరని లోటు. బిసిలో ఉన్న వారిని డైరెక్ట్‌గా ఎస్టీ హోదా ఇవ్వాలనిఎలా తీర్మానంచేస్తారు? ఒకవేళ ఇవ్వాల్సి వస్తే బిసి కులాలకు ఎస్సీ రిజర్వేషన్ ఇవ్వాలి కానీ ఎస్టీ రిజర్వేషన్ ఎలా ఇస్తారు? అంటే ఎస్సీలుఎస్టీల కంటే కొంచంచైతన్యం కలిగినవాళ్లు. వారి జోలికివెళ్తే ఆకమ్యూనిటీ ఎదురుదాడి చేస్తుంది.

-కుంజా శ్రీను, విజయవాడ

### సమాజంలో మార్పు రావాలి

వివిధ సాంస్కృతిక సంస్థలునిర్వహించే కార్యక్రమాలలో పాల్గొనడానికి వచ్చే సినిమా హీరోలని చూడటానికి ప్రేక్షకులు ఎగబడతారు. వారితో మాటకలపడానికి, సెల్ఫీలు దిగడానికి, ఆటోగ్రాఫులకోసం పరుగులుపెడతారు. కేంద్రమంత్రో, రాష్ట్రమంత్రో వచ్చినా ఇంతే. సమస్యలు చెప్పుకోవడానికి తమ పనులు చేయించుకోవడానికి వారి చుట్టూచేరుతారు. కానీ సన్మానగ్రహీతలను, ఐపిఎస్, ఐపిఎస్‌లను ఎవరూ పట్టించుకోరు.

-విరాగి, హైదరాబాద్

### కొరవడిన ప్రజాస్వామ్య స్ఫూర్తి!

రాష్ట్రమంత్రులు, పలువురు వైకాపానేతలుచంద్రబాబు అసెంబ్లీకి ఎందుకువచ్చారంటూ వెకిలివ్యాఖ్యలు చేస్తున్నారు. చంద్రబాబు సుదీర్ఘ రాజకీయ, పాలనానుభవం ఉన్న సీనియర్ నేత. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష పాత్ర కీలకం, అవశ్యం. ముఖ్యమంత్రి తనకు పాలన అనుభవం లేక భారీ పారితోషికాలు ఇచ్చి లెక్కకు మించి సలహాదారులను నియమించుకున్నారు. నిజంగా మెరుగైన పాలన ఇవ్వాలనుకుంటే చంద్రబాబు సలహాలు తీసుకుని, తనకు ఆమోదయోగ్యమైనవి పాటిస్తే ప్రజలకు ఎంతో మేలు జరిగేది. అంతమంది సలహాదారులను నియమించుకోవడంతో హైకోర్టు అక్షింతలు తప్పలేదు. ప్రజల్లో అభాసుపాలయ్యారు. ప్రతిపక్ష నేత అన్న కనీస గౌరవం లేకుండా ఆయనపై, ఆయన కుటుంబ సభ్యులపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేసి ఆయన సభకు రాకుండాఅడ్డుకున్నారు. ఇందువలన వారు సాధించిందేమిటో ఆత్మవిమర్శ చేసుకోవాలి. పాలకపక్షం వ్యవహారశైలి ప్రజలు ఛీ కొట్టే విధంగా ఉన్నాయని చెప్పకతప్పదు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### గ్రేటర్ విశాఖకు అరుదైన గౌరవం

ప్రతిష్టాత్మక జి-20 సదస్సు నిర్వహించే అవకాశం విశాఖ మహానగరానికి దక్కడం అరుదైన గౌరవంగా భావించవచ్చు. జి-20 అధ్యక్ష దేశంగా బాధ్యతలు చేపట్టిన భారత్ యేడాదిపాటు దేశంలోని 56నగరాలు, పట్టణాల్లో వివిధఅంశాలకు సంబంధించి 200సదస్సులు నిర్వహించబోతోంది. ఈనేపథ్యంలో మార్చి 28 నుంచి మూడు రోజులపాటు విశాఖలో జరిగే జి-20 సదస్సులో ఆర్థిక, వ్యవసాయం, పర్యావరణం, విద్య, వైద్యం తదితర అంశాలపై 37 సమావేశాలు జరగనున్నాయి. ఈ సమావేశాల్లో 40 దేశాల నుంచి 200 మంది దాకా దేశ, విదేశీ ప్రతినిధులు పాల్గొననున్నారు. ఈదృష్ట్యా రాష్ట్రప్రభుత్వం కూడా కోట్లాది రూపాయల ఖర్చు చేసి నగరాన్ని సుందరీకరించింది.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### యువతకు ఉపాధి కల్పించాలి

నేటి యువత చాలామంది ఎలాంటి ఉపాధిలేకుండా ఖాళీగానే ఉంటున్నారు. కంప్యూటర్ పరిజ్ఞానం, డిగ్రీ లాంటి విద్య చదివి కూడా ఉపాధి లేకుండా ఉండటం విస్మయానికి గురిచేస్తుంది. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వం చొరవ చూపాలి. యువత ప్రతిభను ఆధారం చేసుకొని వారికి తగు ఉపాధి అవకాశాలు కల్పించడానికి ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలి.

-షేక్ అస్లాంషరీఫ్, శాంతినగర్

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మొండి బకాయిల్లో ఎవరివి ఎంత!

**బ్యాంకుల్లో పెరుగుతున్న బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ సంస్థల మొండికాయిలను గమనిస్తే రైతులు చెల్లించాల్సిన బకాయిలు నామమాత్రమే. రుణాల ఎగవేతను బడాపారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా చేస్తుంటే, పంటలు కోల్పోయి అప్పులపాలైన రైతులు రుణాలు చెల్లించలేకపోవడంలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు చెల్లించాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను బ్యాంకులు, ప్రభుత్వం వసూలు చేయగలిగితే, రైతాంగం చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసినా బ్యాంకులకు ఎటువంటి సమస్య ఉండదు.**

బొల్లిముంత సాంబశివరావు

భారతదేశ వ్యవస్థలన్నీ బడా పెట్టుబడిదారుల, భూస్వాముల, కార్పొరేట్ సంస్థల ప్రయోజనాలకు కట్టుబడి పనిచేస్తున్నాయి. ఇది వాస్తవం కాదని చెప్పగల ధైర్యం ఎవరికీ లేదు. ఆ వ్యవస్థల్లో బ్యాంకింగ్ రంగం ఒకటి. భారతదేశంలోని ప్రభుత్వ, ప్రైవేట్ బ్యాంకులన్నీ బడా పరిశ్రమదారులకు, భూస్వాములకు, కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్లలో రుణాలు అందచేస్తున్నాయి. వ్యవసాయదారులైన రైతులకు మాత్రం నామమాత్రపు రుణాలు ఇచ్చేందుకు కూడా అనేక ఆంక్షలు, షరతులు పెడుతున్నాయి. వడ్డీ వసూళ్లలో కూడా బడా పారిశ్రామికవేత్తల, రైతుల మధ్య వ్యత్యాసం కొనసాగుతున్నది. రుణాల రికవరీలోనూ ఆ వ్యత్యాసం వివక్ష కొనసాగుతున్నది. గత పది సంవత్సరాలకుపైగా బ్యాంకుల్లో మొండిబకాయిలు పెరుగుతూ ఉన్నాయి. అందుకు కారణమైన బడా పారిశ్రామిక వేత్తలను, కార్పొరేట్లను వదలిపెట్టి ఆరుగాలం పొలంలో చెమట బిందువులు చిందించి దేశ ప్రజలకు అన్నం పెడుతున్న రైతాంగమే మొండి బకాయిలు పెరగడానికి కారణంగా కొందరు ప్రభుత్వ అనుకూల ఆర్థికవేత్తలు ప్రజలను నమ్మింపచేయ ప్రయత్నిస్తున్నారు. ఇది దుర్మార్గమైన, నీచాతినీచమైన ప్రచారం. మొండిబకాయిల్లో కార్పొరేట్ల, రైతుల రుణాలు పరిశీలిస్తే అనేక వాస్తవాలు బయటకు వస్తున్నాయి. ప్రభుత్వాల బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల ప్రయోజనాలు కాపాడుతున్న తీరు వెల్లడవుతున్నది. బ్యాంకింగ్ రంగంలో అత్యంత కీలకమైన అంశం నాన్ పెర్ఫార్మింగ్ అసెట్స్ (ఎన్‌పిఎ) బ్యాంకులు జారీ చేసిన రుణాలకు సంబంధించిన ఒక వర్గీకరణ ఇలాపేర్కొంది. రుణాలు తీసుకున్నవారు డిఫాల్ట్ అవడం లేదా సమయానుకూలంగా చెల్లింపులు జరపడంలో విఫలమైతే అలాంటి వాటిని ఎన్‌పిఎలుగా బ్యాంకులు పరిగణిస్తాయి. అయితే ఈ చెల్లింపులు కొంత నిర్దిష్టకాలంపాటు జరగకపోతే, వాటిని నాన్ పర్ఫార్మింగ్ అసెట్స్ (మొండి బకాయిలు)గా పేర్కొంటారు. అనేక విమర్శల నేపథ్యంలో మోడీ ప్రభుత్వం కూడా మొండి బకాయిల వివరాలు వెల్లడించక తప్పలేదు. ఒక ప్రశ్నకు సమాధానంగా గత ఐదు సంవత్సరాల కాలంలో బ్యాంకుల్లో మొండి బకాయిలు 10,09,511 కోట్లు ఉన్నట్లు దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 13.12.22న పార్లమెంటుకు తెలిపారు. ఈ మొండిబకాయిలన్నీ పెద్ద పారిశ్రామికవేత్తల కార్పొరేట్ల కంపెనీలవే కావడం గమనించాల్సిన అంశం. ప్రభుత్వరంగ బ్యాంకులు ఎన్ని ఉన్నాయి, ఒక్కో బ్యాంకు వసూలు చేయని మొండి బకాయిలు ఎన్ని లక్షల కోట్లు, పారిశ్రామికవేత్తలు ఎగనామం పెట్టిన అప్పులు ఎన్ని ఉన్నాయి అంటూ యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రిజర్వుబ్యాంకుకు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేశారు. అందుకు స్టేట్ బ్యాంక్ 16.12.22న సమాధానం ఇస్తూ 1,71,953 కోట్ల మొండి బకాయిలు ఉన్నాయని, వాటిని వసూలు చేయలేకపోతున్నామని, వీటికితోడు పారిశ్రామికవేత్తలకు నాన్ పర్ఫార్మ్‌డ్అసెట్స్ (ఎన్పీఎ) కింద అప్పులు ఇచ్చిన లోన్లు 1,06,804 కోట్లుగా ఉందని ఇంకా తిరిగి రాలేదని ఆ బ్యాంకు పిఐవో తెలిపారు. ఒక్క బ్యాంకులోనే మొండిబకాయిలు ఇన్ని కోట్లు ఉంటే మొత్తం బ్యాంకుల మొండి బకాయిలు ఎన్ని లక్షల కోట్లు ఉంటాయో ఊహించవచ్చు. లక్షల కోట్ల మొండి బకాయిలు ఉన్న బడాపారిశ్రామికవేత్తల, కార్పొరేట్ల గురించి మాట్లాడకుండా బ్యాంకులు ఎదుర్కొంటున్న సమస్యలకు రైతుల మొండిబకాయిలు కారణమని అధికారులు చెప్పడం వాస్తవాలను మరుగుపర్చడమే. బ్యాంకుల లెక్కల ప్రకారం 2017 ఆర్థిక సంవత్సరంలో 11,400 కోట్ల రైతుల మొండిబకాయిలు ఉన్నాయని అవిప్పుడు 60వేల కోట్లకు చేరుకున్నాయని బ్యాంకు



అధికారులు లెక్కలు చెబుతున్నారు. అందుకు కారణం కూడా అధికారులే చెప్పారు. అతివృష్టి, అనావృష్టి వలన పంటలు నష్టపోయారని, అంతేకాకుండా పంట ఖర్చులు పెరిగాయని దాని ఫలితంగా వ్యవసాయరంగంలో మొండిబకాయిలు పెరుగుదలకు కారణమన్న వాస్తవాన్ని బ్యాంకులు తెలియచేశాయి. ఈ పెరిగిన మొండిబకాయిల్లో కూడా చిన్న, సన్నకారు రైతులు చాలా తక్కువ. వ్యవసాయ రుణాల పేరుతో భూస్వాములు, కోల్డ్‌స్టోరేజీ యాజమానులు, సంపన్న వర్గాల రుణాలే మొండిబాకీలుగా 90 శాతం పైగా ఉన్నాయి. రైతులు ఎప్పుడు తీసుకున్నా అప్పు ఎగ్గొట్టే ఆలోచన చేయరు. తలతాకట్టుపెట్టి అయినా అప్పు తీరుస్తారు. పంటలు నష్టపోయి, అప్పుల పాలైన రైతులు ఆత్మహత్యలే పరిష్కారమని భావిస్తున్న పరిస్థితుల్లో, బ్యాంకుల అప్పులు కట్టడం ఆలస్యం అయితే వారిని ఎగవేతదారులుగా ముద్రవేయడం నీచమైనదే కాక, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. అహ్మదాబాద్‌లో జరిగిన 173వ ఎస్‌ఎల్‌బిసి (రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ)లో సమర్పించిన తాజా నివేదిక ప్రకారం వ్యవసాయరంగాల్లో నిరర్థక ఆస్తులు 2021లో 5,696 కోట్లు. 2021-22 ఆర్థిక సంవత్సరంలో 6,572 కోట్లుగా ఉన్నాయి. రుణాల చెల్లింపులో కార్పొరేట్లతో పోలిస్తే రైతులు చాలా మెరుగ్గాఉన్నారని పేర్కొంది. ఉద్దేశపూర్వకంగా రుణాలు ఎగ్గొడుతున్న 1,913మంది కార్పొరేట్ వ్యాపారుల వద్ద పేరుకుపోయిన మొండి బకాయిలు కొన్నికోట్లు. ఈ కార్పొరేట్ల పేరు కూడా చెప్పరు. అప్పులపాలై రుణాలు చెల్లించలేకపోయిన రైతులకు మాత్రం అరెస్టు వారెంట్లు జారీ చేస్తున్నారు. అలా పంజాబ్‌లో రెండువేల మంది రైతులపై అరెస్టు వారెంట్లు జారీ చేశారు. పంజాబ్‌లోని 71వేల మంది రైతుల మొత్తం బకాయిలు 3,200 కోట్లు మాత్రమే. బకాయిలు చెల్లించని రైతుల ఇళ్లముందు ధర్నాలు చేస్తున్న బ్యాంకు అధికారులు, కార్పొరేట్ సంస్థలముందు ఎందుకు చేయడం లేదు. గుజరాత్‌లో ఒక రైతు 31పైసలు చెల్లించలేదని ఎస్‌బిఐ నో డ్యూ సర్టిఫికెట్ ఇవ్వలేదు. ప్రైవేట్, ప్రభుత్వ రంగ బ్యాంకులు కార్పొరేట్ సంస్థలకు మాత్రం ఎవరికీ తెలియకుండా 2020-21 ఆర్థికసంవత్సరంలో 2.02లక్షల కోట్ల మేరకు వారు చెల్లించాల్సిన బకాయిలను రద్దుచేశాయి. 2021-22 ఆర్థిక సంవత్సరంలోని ఆరు నెలల్లో వరుసగా బ్యాంకులు 46,382 కోట్ల 39వేల కోట్ల మొండిబకాయిలు రద్దు చేశాయి. రెండు సెక్షన్ల బ్యాంకు రుణాల ఎగవేతకు రెండు రకాల నిబంధనలు ఉన్నాయి. భారతీయ రిజర్వుబ్యాంకు చట్టం 1934 సెక్షన్ 45ఇఉపయోగించి కార్పొరేట్ డిఫాల్టర్ల గుర్తింపును బహిర్గతం చేయడానికి బ్యాంకింగ్ రెగ్యులేటర్ తిరస్కరిస్తుంది. దీనికి గోప్యత కారణం అంటున్నారు. న్యాయస్థానాలు ఆదేశించడంతో కొంతమంది పేర్లు బయట పెట్టారు. వారిలో వేలకోట్ల రూపాయలు ఎగ్గొట్టి విదేశాలకుపారిపోయిన విజయ్ మాల్యా, నీరవ్‌మోడీ లాంటివారు ఉన్నారు. కార్పొరేట్ సంస్థల బకాయిల్లో బ్యాంకులు పది శాతం కూడా వసూలు చేయలేదని పలుఆర్‌బిఐ ఆధారిత నివేదికలు తెలుపుతున్నాయి. బ్యాంకుల మరొక పాలసీ నిర్ణయం స్పష్టమైన వివక్షతను ఎత్తిచూపుతున్నది. కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, రైతుల పంటలను మద్దతు ధరలకు కొనుగోలు చేసిన తర్వాత చెల్లించాల్సిన డబ్బులో కిసాన్ క్రెడిట్ కార్డు కింద ఇచ్చిన రుణాన్ని మినహాయించి చెల్లిస్తున్నారు. ఇది రైతును తొక్కిపడవేయడమే. కాని పరిశ్రమాధిపతులకు తాజాగా రుణాలు మంజూరు చేసేటప్పుడు, వారి నిరర్థక రుణాల మొత్తాన్ని బ్యాంకులు ఎందుకు తీసుకోవడం లేదు. ఇది వివక్ష కాదా! నిరర్థక రుణాలను రికవరీ చేసే ఒక సాధనమైన ఐబిసి ప్రొసీడింగ్స్ ప్రకారం పరిశ్రమాధిపతులు సగటున 65 నుండి 95 శాతం నిరర్థక ఆస్తులు కలిగి ఉన్నాయి. అయినా అవి బ్యాంకుల నుంచి రుణాలు పొందుతున్నాయి. అదే విధంగా రైతులకు తిరిగి రుణాలు ఇచ్చి రైతుల సేద్యానికి ఎందుకు తోడ్పటం లేదు. రైతుల ఎడల వివక్ష ఎందుకు చూపుతున్నారు. బ్యాంకుల్లో పెరుగుతున్న బడా పారిశ్రామికవేత్తల, కార్పొరేట్ సంస్థల మొండికాయిలను గమనిస్తే రైతులు చెల్లించాల్సిన బకాయిలు నామమాత్రమే. రుణాల ఎగవేతను బడాపారిశ్రామికవేత్తలు, కార్పొరేట్ సంస్థలు ఉద్దేశపూర్వకంగా చేస్తుంటే, పంటలు కోల్పోయి అప్పులపాలైన రైతులు రుణాలు చెల్లించలేకపోవడంలో ఉన్న వ్యత్యాసాన్ని ప్రజలు గమనించాలి. బడా పారిశ్రామికవేత్తలు, కార్పొరేట్లు చెల్లించాల్సిన లక్షలాది కోట్ల రూపాయలను బ్యాంకులు, ప్రభుత్వం వసూలు చేయగలిగితే, రైతాంగం చెల్లించాల్సిన రుణాలు రద్దు చేసినా బ్యాంకులకు ఎటువంటి సమస్య ఉండదు. ●

# టిఎస్‌పిఎస్‌సి తీరు మారదా?

డాక్టర్ తిరునావారి శేషు

తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన ఈ ఎనిమిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వం భర్తీ చేసిన ప్రభుత్వ ఉద్యోగాల పట్ల కొత్త ఉద్యోగాల కల్పన పట్ల నిరుద్యోగులు, యువత, విద్యార్థులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారనేది రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయడంలో కొత్త జిల్లాల ఏర్పాటు ద్వారా కొత్త ఉద్యోగాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందనే అభిప్రాయం వ్యక్తమవుతుంది. ప్రభుత్వంపైన వివిధ సందర్భాలలో పార్టీల నుండి సంఘాల నుండి వస్తున్న ఒత్తిడి మేరకు 11వేల కాంట్రాక్టు ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేయడంతోపాటు ఒకేసారి నోటిఫికేషన్స్ ద్వారా 80వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి అసెంబ్లీలో ప్రకటన చేయడంతో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతూ ప్రభుత్వం నిర్వహించే పరీక్షలకు హాజరవుతున్న తరుణంలో టిఎస్‌పిఎస్‌పి నిర్వహించిన వివిధ పరీక్షా పత్రాల లీకేజీ ఆరోపణలు రావడం, నిర్వహించిన కొన్ని పరీక్షలను రద్దు చేయడంతో రాష్ట్రంలోని నిరుద్యోగులు తీవ్ర నిరుత్సాహానికి గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు ఇచ్చి ఉద్యోగాలను భర్తీ చేసే ప్రధాన రిక్రూట్మెంట్ ఏజెన్సీ అయిన టిఎస్‌పిఎస్‌సి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన దగ్గర నుండి 155 నోటిఫికేషన్స్ విడుదల చేసి 90 పరీక్షలు నిర్వహించి 35వేల ఉద్యోగాలను భర్తీ చేశామని చెబుతుంది. కానీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు ప్రశ్నపత్రాలలో తప్పులు, ప్రశ్నపత్రాల రూపకల్పనలో ప్రమాణాలు పాటించకపోవడం ప్రశ్నపత్రాల లీకేజీ కోర్టుల జోక్యంతో నియామకాలలో తీవ్రజాప్యం అవినీతి, ఆరోపణలతో టిఎస్‌పిఎస్‌సి తన విశ్వసనీయతను దెబ్బతీసుకుంది. సమైక్య ఆంధ్రప్రదేశ్‌లో ఎపిపిఎస్సీపై ఎలాంటి ఆరోపణలు వచ్చాయో తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన అనేక రకాలైన పరీక్షలపై కూడా అవే అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. ప్రస్తుతం టిఎస్పిఎస్సి ఇచ్చిన గ్రూప్ నోటిఫికేషన్ ప్రకారంగా 11వేలకుపైగా ఉద్యోగాలు భర్తీ చేయాలి. కానీ 503 ఉద్యోగాలకు నిర్వహించిన గ్రూప్–1 ప్రశ్నపత్రం లీక్ అవడంతో ఆ పరీక్షను రద్దుచేసిన టిఎస్‌పిఎస్‌సి మిగతా పరీక్షలను ఎలా సమర్థవంతంగా నిర్వహించగలుగుతుంది అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. గ్రూప్ పరీక్షే కాదు అసిస్టెంట్ ఇంజినీరింగ్ ఎగ్జామ్స్ సింగరేణి జూనియర్ లైన్‌మెన్ వైద్యశాఖలలో నిర్వహించిన పరీక్షల నిర్వహణపై కూడా అనేక అవినీతి ఆరోపణలు వచ్చాయి. 2011లో గ్రూప్–1 పరీక్ష జరిగితే ఆ పరీక్షపై ఆరోపణలు వచ్చిన దరిమెల అదే నోటిఫికేషన్‌తో మళ్లీ 2016లో గ్రూప్‌వన్‌పరీక్ష నిర్వహించి 2017లో ఫలితాలు ప్రకటించి పోస్టింగులు ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రం వచ్చినతర్వాత నిర్వహించిన ఒకేఒక్క గ్రూప్‌వన్ ఎగ్జామ్ పేపర్ కూడా లీక్ కావడం రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ డొల్లతనాన్ని బయటపెడుతుంది. 1926లో ఏర్పాటు అయిన యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేంద్ర సర్వీసులకు ఉద్యోగులను ఎంపిక చేస్తుంది. కానీ యూపిఎస్‌సి పరీక్షల నిర్వహణపై గాని ఉద్యోగాల ఎంపిక ప్రక్రియపై కానీ ఇంటర్వ్యూలు నిర్వహించే విధానంపై గాని ఇప్పటివరకు ఎలాంటి ఆరోపణలు రాలేదు. అవినీతి ఆరోపణలకు తావులేకుండా పూర్తి పారదర్శకంగా పరీక్షలు ఉద్యోగాలు ఎంపిక చేస్తున్న యుపిఎస్సీ తరహాలో రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్లు ఎందుకు పరీక్షలు నిర్వహించలేకపోతున్నాయి అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక్క తెలంగాణలోనే కాదు వివిధ రాష్ట్రాలలో పబ్లిక్ సర్వీస్ కమిషన్లపై అవినీతి ఆరోపణలు ఒక ప్రహసనంగా మారిపోయినాయి. ●

# ఎమ్మెల్సీల తీర్పు అధికార పార్టీకి గుణపాఠం!

చిమ్మె.జాన్ బర్నబాస్

మార్చి 13న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన మండలి (ఎమ్మెల్సీ) ఎన్నికలు జరిగాయి. అందులో నాలుగు స్థానిక సంస్థల నుంచి, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గం, మూడు గ్రాడ్యుయేషన్ నియోజకవర్గాల నుంచి ప్రాతినిధ్యం వహించారు. స్థానిక సంస్థల నియోజకవర్గాల నుంచీ అందరూ అధికార వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు గెలిచారు. రెండు ఉపాధ్యాయనియోజకవర్గాల నుంచీ ఎన్నికైన వారు కూడా అధికార పార్టీ బలపరచిన వారే కావడం కొంత ఆందోళన కలిగించే విషయం. అయితే రాష్ట్రంలో 9 జిల్లాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రాడ్యుయేట్ నియోజకవర్గానికి చెందిన ముగ్గురుఅభ్యర్థులు ప్రతిపక్షపార్టీ అయిన తెలుగుదేశంపార్టీకి చెందిన అభ్యర్థులు గెలుపొందడం, నిరుద్యోగయువత, పట్టభద్రులు ఈ రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై ఎంత వ్యతిరేకంగా ఉన్నారనే దానికి అద్దంపడుతుంది. పూర్వం ఎమ్మెల్సీ ఎన్నికలలో రాజకీయ పార్టీల జోక్యం ఎక్కువగా ఉండేదికాదు. అయితేఈసారి ఉపాధ్యాయ నియోజకవర్గాలలోనూ, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాలలోనూ ఓటర్లుగా నమోదు మొదలు ఎన్నికలలో పోటీకి అభ్యర్థుల ఎంపిక, పోలింగ్, నిర్వహణ అన్నీ కూడా అధికార పార్టీ వారు తమ చెప్పుచేతల్లోకి తీసుకొన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు, మోడల్ కోడ్ ఆఫ్‌కండక్ట్ అన్నీ గాలికొదిలేసి, ప్రభుత్వ ఉద్యోగాలలో ఉన్నత పదవుల్లో ఉన్నవారు సైతం ఎన్నికల ప్రచారం బహిరంగంగానే నిర్వహించారు. డిఇఒలు, ఆర్‌జెడిలు ఉపాధ్యాయులతో సమావేశాలు నిర్వహించి అధికార పార్టీ బలపరిచే అభ్యర్థికి ఓట్లు వేయవలసిందిగా అభ్యర్థించారు. అంతేకాకుండా తాయిలాలు, డబ్బు, బహుమతులు బహిరంగంగానే పంచారు. దీనిపై ఎన్నికల సంఘం కూడా ఫిర్యాదు చేసినప్పటికీనీ కొన్ని చోట్ల స్పందించారు. మరికొన్ని చోట్ల చూసీచూడనట్లు వ్యవహరించారు. అన్నింటికన్నా మిన్న ఉపాధ్యాయులు సైతం ఈసారి ధన ప్రలోభాలకు లొంగినట్లు వచ్చిన ఫలితాలను బట్టి తెలుస్తున్నది. అంతేగాక అధికార పార్టీ తరపున గెలిచిన ఉపాధ్యాయ ప్రతినిధులు ఇరువురూ కూడా ప్రైవేట్ విద్యాసంస్థలు నడుపుతున్న ప్రతినిధులే. అంతేకాకుండా ప్రైవేట్ విద్యాసంస్థల్లో పనిచేస్తున్న వారినీ, కొంత మందిని నిరుద్యోగులనూ, విద్యార్థులనూ కూడా ఓటర్లుగా నమోదు చేయించారు. ఏదో ఒక పాఠశాలలో పాఠాలు చెబుతున్నట్లు సర్టిఫికెట్లను సృష్టించుకొని, డిఇఓలతో సంతకాలు చేయించి ఓటర్లుగా నమోదు చేయించారు. ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, ఉపాధ్యాయ గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో దాదాపు 20వేల దొంగ ఓట్లు నమోదయినట్లు పోటీలో ఉన్న ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు గుర్తించి ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేయగా అందులో కొన్నింటిని తొలగించారు. అధికార పార్టీ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఇంతగా చొరబడి అక్రమాలకు పాల్పడినట్లు గతంలో ఎన్నడూ జరగలేదు. పోలింగ్ సమయంలో అధికారులను సైతం బెదిరించి, వివిధ పార్టీలఏజెంట్లను చివర్లో పోలింగ్ సమయంముగించే సమయంలో బయటకు పంపించాలని పోలీసుల ద్వారా బెదిరించారు. అయినప్పటికీనీ అభ్యర్థులు చాలా చోట్ల అధికార పార్టీ అవినీతి, అక్రమాలను ఎదుర్కొని, ప్రాణాలకు తెగించి పోరాడారు. తిరుపతి నగరంలో కూరగాయలు అమ్మే నిరక్షరాస్య మహిళలతో ఓట్లు వేయించుకోవడానికి ప్రయత్నించి మీడియాకు బహిరంగంగా దొరికిపోయారు. ఇలాంటి సంఘటనలు కోకొల్లలు. అన్నింటికీ మించి చాలా చోట్ల పోలీసులు అధికార పార్టీ వారికి వత్తాసు పలుకుతూ ఇండిపెండెంట్ అభ్యర్థులను ఇబ్బందులకు గురి చేశారు. ఎన్నికల నిబంధనల ప్రకారం ప్రతి అభ్యర్థితోపాటు, చీఫ్ ఎన్నికల ఏజెంట్ సౌకర్యంఉన్న ఇరువువ్యక్తులను పోలింగ్ బూత్‌లలోకి వెళ్లి పోలింగ్ సరళిని పరిశీలించే హక్కు ఉన్న వారిని, పోలింగ్ స్టేషన్లలోనికి వెళ్లకుండా బయటనే నిలిపివేశారు. చాలా చోట్ల పోలింగ్ బూత్‌లో కూర్చున్న పిడిఎఫ్, ప్రతిపక్షపార్టీ ఏజెంట్లు అధికార పార్టీ ఏజెంట్లతో ఘర్షణకు దిగాల్సి వచ్చింది. అక్రమ ఓట్లను అడ్డుకోవడం పెద్ద సమస్యగా మారింది. ఒక్కొక్క గ్రాడ్యుయేట్ నియోజకవర్గం మూడు జిల్లాల ఓటర్లను కలిగి యుండడం చేత ఈ ఎన్నికలు సాధారణ ఎన్నికల మాదిరి ప్రజలపై ప్రభావితం అయ్యాయి. వాస్తవానికి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, కడప, అనంతపురం, రెండు ఉపాధ్యాయ నియోజకవర్గాల్లో పిడిఎఫ్ అభ్యర్థులు గెలువవలసి ఉండింది. అయితే ఉపాధ్యాయ సంఘాలలో చీలికల వల్ల ఓట్లు చీలిపోయిఅధికారపార్టీ అభ్యర్థులే గెలిచే పరిస్థితి ఏర్పడింది. దీనికి గెలిచిన అభ్యర్థుల అనైతిక చర్యల కన్నా, ప్రజలతో నిరంతరం మమేకమైన కమ్యూనిస్ట్‌పార్టీల అనుబంధం ఉన్న ఉపాధ్యాయ సంఘాల అనైక్యత ప్రధాన కారణం. ఉదాహరణకు ఇప్పుడు గెలిచిన తెలుగుదేశంపార్టీ బలపరిచిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థులంతా ద్వితీయ ప్రాధాన్యత ఓటుతో గెలిచినవారే. అనగాప్రధాన రాజకీయ పార్టీ అయిన వై.ఎస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికివచ్చిన ఓట్లు మినహాయించి మిగతా ప్రతిపక్ష పార్టీల ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు లెక్కించితే గెలువగలిగింది తెలుగుదేశం పార్టీ. అంతే తప్ప సొంత బలం మాత్రంకాదు. కానీ వాస్తవానికి ప్రాంతీయ ప్రాధాన్యతా ఓట్లు కూడా సరిగా వేయబడలేదు. తెలుగుదేశం పిడిఎఫ్ అభ్యర్థులు ఒక అవగాహనకు వచ్చినప్పటికీ ఇరువురు కూడా ద్వితీయ ప్రాధాన్యతా ఓటు సరిగా పంచుకోలేదు. ఉత్తరాంధ్రలో బిజెపి అభ్యర్థికి వచ్చిన ఓట్లు, చెల్లని ఓట్ల కన్నా చాలా తక్కువగా ఉన్నవి. బిజెపి అభ్యర్థికి మొదటి ప్రాధాన్యతా ఓటు వేసిన వారు, ద్వితీయ ప్రాధాన్యతా ఓటు వచ్చేసరికి మూడు విధాలుగా విభజించబడింది. బిజెపి అభ్యర్థులు ఉన్న చోట ద్వితీయ ప్రాధాన్యతా ఓటు 30 శాతం అధికార పార్టీ అభ్యర్థులకే వేశారు. పిడిఎఫ్ అభ్యర్థుల ద్వితీయ ప్రాధాన్యతా ఓటు కూడా కొంత అధికార పార్టీకి బదలీ అయింది. ఇప్పుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ స్థానాలలో గెలిచిన అభ్యర్థులంతా గతంలో పెద్దగా ప్రజ లకు పరిచయం లేనివారు. ఒక స్థానంలో గెలిచిన అభ్యర్థిభూమిరెడ్డి రామగోపాల్‌రెడ్డి ముఖ్యమంత్రి సొంత ప్రాంతమైన పులివెందులకు చెందిన వారు కావడం చేత గెలిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థి ముఖ్యమంత్రిపై గెలిచినట్లుగా ఉంది. కర్నూలు, కడప, అనంతపురం మూడు జిల్లాల్లో రెండు స్థానాలు ఉరవకొండ హిందూపురం మినహా అన్నీ అధికార వైకాపా ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాలే కావడం చేత ఈ ఎమ్మెల్సీ స్థానం సునాయాసంగా గెలువవచ్చనే అభిప్రాయంతో అధికార వైకాపా ఉండింది. అంతేకాకుండా అధికార దుర్వినియోగం, ధనబలం, ప్రలోభాలు, పోలీసులచేత ప్రతిపక్ష, పిడిఎఫ్ అభ్యర్థులను బెదిరించడం, వారి ఏజెంట్లను అక్రమంగా నిర్బంధించడం వంటి అనేక అక్రమాలకు పాల్పడినప్పటికినీ ప్రతి పక్ష టిడిపి అభ్యర్థి గెలుపొందడం వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి వ్యతిరేకత ఉన్నట్లే స్పష్టమవుతున్నది. చివరకు 755 ఓట్ల తేడాతో భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గెలిచినప్పటికీ డిక్లరేషన్ సర్టిఫికేట్ ఇవ్వకుండా రిటర్నింగ్ ఆఫీసర్ అయిన అనంతపురం కలెక్టర్‌ను బెదిరించి దాదాపు 12 గంటలపాటు ధృవీకరణ పత్రం ఇవ్వకుండాచేశారు. కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయగా అప్పుడు మరుసటి రోజు ఉదయం పదిగంటల సమయంలో ధృవీకరణ పత్రం రాంగోపాల్‌రెడ్డికి అందచేశారు. ఇక్కడ ఓడిపోయిన వైకాపా అభ్యర్థి వెన్నపూస రవీంద్రరెడ్డి తండ్రి ప్రస్తుత ఎమ్మెల్సీ ఇదే గ్రాడ్యు యేట్ నియోజకవర్గం నుంచి ప్రస్తుతం ప్రాతినిధ్యంవహిస్తున్నారు. వారసత్వంగా తండ్రి తర్వాత కుమారుడు ఎమ్మెల్సీ కావాలని భావించారు. అయితే ఇక్కడ పట్టభద్రులు తిరస్కరించారు. ఈమూడు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలలో ప్రతిపక్ష పార్టీ అభ్యర్థులు గెలుపొందడం, కేవలం అధికార వైకాపా మీద వ్యతిరేకతనే కాకుండా అధికారపార్టీని రాబోయే ఎన్నికలలో ఎలా ఓడించాలో కూడా ప్రజలు తీర్పునిచ్చారు. ●

(రచయిత: ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది)

# వసంత 'కను' విందు



యు.కొత్తపల్లి, మార్చి 26 (ప్రభాతవార్త) : ప్రకృతి తెచ్చే నవ వసంతం 'కను'విందు చేస్తుంది. వచ్చిన వసంతం నూతన శోభ, ఆహ్లాదం పంచుతుంది. ఆకురాలే కాలం, లేత చిగురుల నవనవల సోయగం, పూత, పూతకు పూసే పూలు ప్రతి ఒక్కరి మనసును పులకింప చేస్తోంది. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఉన్న ఒక చెట్టు ఒక్క ఆకు కూడా లేకుండా చెట్టంతా పూసిన పూలతో నిండి చూపర్లను కట్టిపడేస్తోంది.



తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# శునకాలతో ప్రాణసంకటం



- కొమరగిరిపట్నం గ్రామంలో బెంబేలెత్తుతోన్న ప్రజలు
- కలెక్టరు దత్తత గ్రామంలో ఇదీ దుస్థితి

- మిగతా 8 లో..



## నేమాం గ్రామంలో జనసేన పార్టీ

# జన ప్రభంజనం

- ప్రజా సమస్యలు తక్షణం పరిష్కరించాలని జనసేన డిమాండ్
- అక్రమమట్టి తవ్వకాల పై దృష్టి సారిస్తున్న సర్పంచ్

కాకినాడ రూరల్, మార్చి 26 (ప్రభాతవార్త) : రూరల్ మండలం నేమాం గ్రామంలో ఆదివారం జనం కోసం పవన్ పవన్ కోసం మనం కార్యక్రమం లో కాకినాడ రూరల్ జనసేన పార్టీ ఇంచార్జ్, పిఎసి సభ్యులు పంతం నానాజీ పాల్గొన్నారు. అధిక సంఖ్యలో జనసైనికులు , జనసేన పార్టీ కార్యకర్తలు హాజరై గ్రామం అంతా జన ప్రభంజనంగా మారిపోయింది. ఈ కార్యక్రమంలో నానాజీ పర్వత వర్ధిని సమేత ఉమా

తరువాయి 2లో..

## టేస్టింగ్ సాల్ట్‌తో

# డేంజర్ బెల్స్

**నిషేధం ఉన్నా వంటకాల్లో వాడకం**

అమలాపురం రూరల్, మార్చి 26, (ప్రభాతవార్త):

ఆహా ఏమి రుచి.. తినరా మైమరిచి అంటూ భోజనం ప్రియులు ఇటు విందు వినోదాలకు అటు రెస్టారెంట్లకు వెళ్లి మరీ లొట్టలేసుకుంటు భుజిస్తారు.. కానీ ఆ రుచులు వెనుక ప్రమాదం పొంచి ఉందన్న విషయం వారికి తెలియదు. గుమగుమలాడే రుచులు వచ్చేందుకు వంటకాల్లో వాడే టేస్టింగ్ సాల్ట్ డేంజర్ బెల్స్ మ్రోగిస్తోంది.. క్యాన్సర్, దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడక తప్పదని ఈ టేస్టింగ్ సాల్ట్ చెప్పకనే చెబుతోంది. టేస్టింగ్ సాల్ట్ పై నిషేధం ఉన్నా బిజినెస్ ఆరటంతో బరితెగించి మరి రుచి కోసం కూరలు, బిర్యానీలు, పాస్ట్ ఫుడ్స్ లో యథేచ్ఛగా ఉపయోగిస్తున్నారు. ఇటీవల కాలంలో ఎవ్వరికీ అనుమానం రాకుండా సాల్ట్ లోనే ఈ టేస్టింగ్ సాల్ట్ ను మిళితం చేసి వాడుతున్నారు. వీటిని కట్టడి చేయాల్సిన ఫుడ్ ఇన్స్పెక్టర్ చూసి చూడనట్లు వదిలేస్తున్నారు. టేస్టింగ్ సాల్ట్ అంటే ఏంటి, ఇందులో ఎటువంటి రసాయనాలు కలుస్తాయి, ప్రతీ వంటకాల్లో ఎందుకు వాడతారు అన్న విషయాలపై అమలాపురం రూరల్ మండలం పేరూరు పిహెచ్సీ వైద్యాధికారిణి డాక్టర్ వెన్నెల సాహితీ ప్రభాతవార్త కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు...

- మిగతా 8 లో..



## సర్పవరం రామాలయం సప్తాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు

# దంపతులు

**నూతన రామాలయ నిర్మాణానికి 50 లక్షల నిధులు మంజూరు**





కాకినాడ రూరల్, మార్చి 26 (ప్రభాతవార్త) : రూరల్ మండలం సర్పవరం గ్రామంలో కాపుల రామాలయం సప్తాహ మహోత్సవానికి కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు దంపతులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు పుల్లా జగన్నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యే కన్నబాబు దంపతులకు గజమాలతో ఘన స్వాగతం పలికారు. నూతన భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేస్తున్నట్లు కాకినాడ రూరల్ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. ఆదివారం గ్రామంలో నిర్వహించిన సప్తాహ భజనల ముగింపు కార్యక్రమంలో భాగంగా సుమారు వెయ్యి మందికి

తరువాయి 8లో..



## అక్షయ్ రామ్‌కు పూర్వపు విద్యార్థుల 40,700రూ.

# చేయూత..

గోకవరం, మర్చి,26 ప్రభాత వార్త :

అనారోగ్యంతో గత కొంతకాలంగా చెన్నై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పాట్నూరి సతీష్ దంపతుల కుమారుడు రెండున్నర సంవత్సరాల అక్షయ్ రామ్ బోన్ మేరో వ్యాధితో చెన్నై వేలూరు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఈ నేపథ్యంలో చిన్నారికి వైద్యానికి నిమిత్తం సుమారుగా 30 లక్షల వరకు ఖర్చు అవుతుందని వైద్యులు తెలిపారు. తమ బిడ్డకు వైద్యం చేయించే స్తోమత లేక దాతల సహాయం కోరారు. దీనికి స్పందించి జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థులు 1996-2001 బ్యాచ్ ఫ్రెండ్స్ హెల్పింగ్ యూత్ ద్వారా బాబు కుటుంబ సభ్యుల పెద్ద పాట్నూరి సత్తిబాబు కు 40,700 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో హైస్కూల్ చైర్మన్ కణితి శ్రీనివాస్, ముమ్మిడివరపు భాస్కర్, అరిగిలసాంబ, కంది సూరిబాబు,నెల్లిపూడి జగదీష్, బత్తులసతీష్,కుప్పిరెడ్డి వెంకటేష్,మల్లువలస కృష్ణ, గోపిశెట్టి బాబీ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు

# జన్మదిన వేడుకలు..



అంబాజీపేట మార్చి 26 ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, టెక్కలి ఎమ్మెల్యే కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను అంబాజీపేట మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఆదివారం ఘనంగా నిర్వహించారు. స్థానిక నాలుగు రోడ్ల సెంటర్లో పుట్టినరోజు కేకును కట్ చేసి,మిఠాయిలు పంచిపెట్టారు. పార్టీ సీనియర్ నాయకుడు వక్కలంక బుల్లియ్య సమకూర్చిన నూతన వస్త్రాలను పేదలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సిక్కోలు సింగంగా పేరొందిన అచ్చెన్నాయుడు అధికార వైసీపీని తన వాగ్దాటితో పరుగులు పెట్టిస్తున్నారన్నారు. తూర్పు, ఉత్తర రాయలసీమతో పాటు ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో మూడు ఎమ్మెల్సీ సీట్లు, ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ ని గెలుచుకుని విజయడంకా మోగించడంలో అచ్చెన్నాయుడు కృషి ఎంతో ఉందన్నారు. ఎమ్మెల్సీల గెలుపుతో తెలుగుదేశం పార్టీలో నూతన ఉత్సాహం వెల్లివిరుస్తుందన్నారు.రాబోయే శాసనసభ ఎన్నికల్లో అధికార వైసిపిని మట్టికరిపించి, టిడిపిని అధికారంలో కూర్చోపెట్టేందుకు పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడుల ఆధ్వర్యంలో తీవ్రంగా కృషి చేస్తామన్నారు. అనంతరం జై తెలుగుదేశం.. జై జై తెలుగుదేశం.. జై చంద్రబాబు.. జై లోకేష్ ..జై అచ్చెన్నాయుడు. అంటూ నినాదాలు చేశారు. టిడిపి మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు దంతులూరి శ్రీనురాజు,

తరువాయి 8లో..



## ఘనంగా అచ్చెన్నాయుడు జన్మదినవేడుకలు

**కోరుకొండ మార్చి 26 (ప్రభాతవార్త) :** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలను రాజానగరం నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెందుర్తి వెంకటేష్ ఆధ్వర్యంలోఘనంగానిర్వహించారు. కోరుకొండ బస్టాండ్ సమీపంలో ఉన్న ఎన్టీ రామారావు విగ్రహం వద్ద కోరుకొండ మండల నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి వేడుకగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలగంశెట్టి శ్రీను, అడపా వీరబాబు, కొయ్యాసామ్యూల్, రొంగలి శ్రీను, కటకంచలం,మల్ల అప్పల నరసారావు, కొచ్చెర్ల చక్రపాణి, మింగి లక్ష్మీనారాయణ, బడగళ్లపాటి శ్రీను, కట్టా సత్తిబాబు, పీతా శ్రీను, కందికట్ల మణి, కామిశెట్టి దొరబాబు, కోర్పు బుజ్జి,శివ, దాశెట్టి శ్రీను, మాతా ప్రభు, కొండేటి ధర్మరాజు,జాజుల సుబ్రహ్మణ్యం, వాతాడ గోపి, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## స్వచ్ఛంద ప్రజా సేవకులు శ్రీనివాస్

### జనసేన జిల్లా సభ్యుడు సుబ్రమణ్యం



**శంఖవరం మార్చి 26 ప్రభాత వార్త :** స్వచ్ఛంద ప్రజా సేవకులు జ్యోతులు శ్రీనివాస్ అని జనసేన జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు మండలంలోని కత్తిపూడి లో ఆదివారం పిఠాపురం నియోజకవర్గం జనసేన నాయకుడు జ్యోతుల శ్రీనివాసు ను కత్తిపూడి జనసేన నాయకులు కార్యకర్తలు సత్కరించారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు,జిల్లా ప్రోగ్రామింగ్ కమిటీ సభ్యులు కరణం వెంకట సుబ్రహ్మణ్యం, మాట్లాడుతూ సమాజంలో మార్పు జనసేన తోనే సాధ్యమని ఎటువంటి లాభాన్ని ఆశించకుండా నిత్యం ప్రజా శ్రేయస్సు కై పోరాడుతున్న జ్యోతుల శ్రీనివాస్ జనసేన పార్టీలోకి రావడం మంచి శుభ సూచకమని అని పేర్కొన్నారు.. అనంతరం జ్యోతుల శ్రీనివాసు మాట్లాడుతూ జనసేనకార్యకర్తలకు,ప్రజలకు ఏవిధమైన కష్టం వచ్చిన నాదృష్టి కి తెస్తే నేను తగిన విధంగా నా స్దాయికి తగ్గ లిసహాయసహకారాలు అందిస్తానని హామి ఇచ్చారు. అనంతరం మండల జనసేన పార్టీ అధ్యక్షులు గాబు సుబ్రమణ్యం మాట్లాడారు. అనంతరం దుస్సాలువా వేసి పూలమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీలకర్ర శ్రీను ,శివర్చన రమేష్ ,పోసిన వినయ్ ,గనిశెట్టి శ్రీను ,జీలకర్ర శ్రీను ,గాబు కృష్ణఅర్జున్ , తోట దుర్గ ,పిల్లి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకోవాలి

### సర్పంచ్ గుర్రాజు

### రామాలయానికి ఉత్సవ విగ్రహాలు బహుకరణ

**శంఖవరం మార్చి 26 ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరూ నిత్య జీవితంలో ఆధ్యాత్మిక భావనలు పెంపొందించుకోవాలని వజ్ర కోటం సర్పంచ్ సకురు గుర్రాజు పేర్కొన్నారు మండలంలోని గ్రామంలో గల రామాలయానికి శ్రీరామనముని పురస్కరించుకొని రాముడు సీతాదేవి లక్ష్మణుడు ఆంజనేయస్వామి ల కంచ ఉత్సవ విగ్రహాలుకు ఆలయంలో ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. విగ్రహాలను గుర్రాజు మల్లికా దంపతులు మేళ తాళల మధ్య ఆలయం వద్దకు తీసుకురాగా గ్రామ పురోహితులు ద్వివేదుల కృష్ణ విగ్నేశ్వర పూజ మండపారాధన పుణ్యాహవాచనం పంచామృత అభిషేకం అష్టోత్తర పూజ మంత్రపుష్పం నీరాజనం వంటి పూజా కార్యక్రమాలను దంపతుల చేతుల మీదుగా నిర్వహించారు. అనంతరం విగ్రహాలను ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ రాముల వారి కళ్యాణం ఉత్సవ విగ్రహాలకు అత్యంత వైభవంగా గ్రామస్తులు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని భక్తులందరూ పాల్గొని స్వామివారి నీదర్శించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వైస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరిగిబాటు : మాజీమంత్రి గొల్లపల్లి

**మలికిపురం మార్చి 25,ప్రభాత వార్త :**

వైస్సార్సీపీ ప్రభుత్వం పై ప్రజల్లో తిరుగుబాటు వచ్చిందని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. లక్కవరం గ్రామంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద గ్రామశాఖ అద్యక్షులు బోనం సాయిరాం జెండాను అవిష్కరించగా మంగేన భూదేవి ఎన్టీఆర్ విగ్రహానికి గజమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎం జి గార్డెన్ లో మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో నియోజకవర్గ పరిశీలకులు ముఖ్య అతిథిగా చిటికెల రామ్మోహనరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ జాతీయ తెలుగుదేశం పార్టీ అద్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారు గొప్ప పరిపాలనా దక్షుడు, అపర చాణిక్యుడు, ప్రతి వాద భయాంకరుడు అన్నారు. ప్రపంచం మెచ్చిన నాయకుడు చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో పనిచేస్తున్నందుకు గర్వపడున్నాను అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ఈ నాలుగు సంవత్సరాలుగా ప్రజా పోరాటం చేస్తూ కార్యకర్తల ఆత్మవిశ్వాసం కోల్పోకుండా నడిపించిన గొప్ప నాయకుడు అన్నారు. ఆయన ఎన్నో అవమానాలను భరించి, పార్టీని నడిపించిన విధానం అమోఘం అన్నారు. వైస్సార్సీపీ



ప్రభుత్వం పై ప్రజలు పూర్తిగా విసుగు చెందారని దాని ఫలితమే నలుగురు శాసనమండలి సభ్యుల గెలుపు అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవడం ఖాయం అన్నారు. ఈ కార్యక్రమంలో మంగెన భూదేవి, ఎంపీపీ కేతా శ్రీనివాస్, సర్పంచ్ కోట పుష్పకుమారి, ముదునూరి చినబాబు రాజు, అడబాల సాయిబాబు, అడబాల యుగంధర్, గుబ్బల శ్రీనివాస్, ముప్పర్తి నాని, మంగెన రాధాకృష్ణ మూర్తి, రుద్రరాజు రాజా, రుద్రరాజు బంగార్రాజు, చాగంటి స్వామి, పిండి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు

# ఈనెల 28 నుండి వెంకన్న కళ్యాణోత్సవాలు

**అమలాపురం,మార్చి26,ప్రభాతవార్త :** పెళ్లిళ్ల వెంకన్నగా ఖ్యాతికెక్కిన అమలాపురం శ్రీవేంకటేశ్వర స్వామి కల్యాణోత్సవాలు ఈనెల 28నుండి ప్రారంభం కానున్నాయని ఆలయ చైర్మన్ దూడల విరీతదేవిఫణి తెలిపారు. ఈ ఉత్సవాల గోడపత్రికను ఆలయకమిటీ సభ్యులతో కలిసి ఆవిష్కరించారు.ఇందుకు సంబంధించిన వివరాలు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 28వ తేదీన స్వామివారిని పెళ్లి కుమారుడిని చేయడంతో మొదలయ్యే కల్యాణ మహోత్సవాలు ఏప్రిల్ 7వరకూ12 రోజులపాటు నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయన్నారు. అంగరంగ వైభవంగా కల్యాణం నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామని పరిసర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలిరానున్న దృష్ట్యా వేగంగాపనులు చేపడుతున్నామన్నారు. కల్యాణ మహోత్సవానికి సంబంధించి ఆలయంలో నూతనంగా నిర్మించిన శాలహారం, కల్యాణమండపం, ఆలయ గోపురాలకు రంగుల వేసే కార్యక్రమం దాదాపు పూర్తి కావచ్చా యన్నారు.ఇప్పటికే ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో ముస్తాబు చేయగా చలువ పందిళ్లు ఏర్పాట్లు జరుగుతున్నాయిని కొత్త పాలకవర్గం ఈ ఉత్సవాలను అత్యంత ప్రతీష్టాత్మకంగా తీసుకుని వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ చైర్పెర్సన్ దూడల విరీతదేవిఫణి తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయఅభివృద్ధి ప్రోత్సాహకర్త యెండూరి నాగేశ్వరరావు,ట్రస్ట్ బోర్డు సభ్యులు యెండూరి రాఘవ, నడింపల్లి వర్మ, సంసాని అబ్బు, కుసుమ శ్రీను,ముంగర ప్రసాద్,కాళే ఆధి పట్టాభిరామయ్య,భరణికాన బాబు,దూనబోయిన సూర్యచంద్రావు,ఈఓ దూనబోయిన సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.



**కార్యక్రమాల వివరాలు..** 28 తేదీ మంగళవారం ఉదయం 8.10 నిముషాలకు శ్రీ వెంకటేశ్వరస్వామివారిని పెండ్లి కుమారుడిని చేయుట,శ్రీఅమ్మవార్లను పెండ్లి కుమార్తెను చేయుట మరియు ఎదురు సన్నాహం కార్యక్రమం జరుగు తుందన్నారు.31తేదీ శుక్రవారం ఉదయం 10 గ. లకు స్వామివారి కల్యాణం,అనంతరం కల్యాణ మండపంలో దాతల సహకారంతో 10వేల మందికి భారీ అన్నసమరాధన నిర్వహిస్తామన్నారు. ఏప్రిల్ 1తేదీ శనివారం ఉదయం తీర్థము మరియు రధోత్సవం జరుగుతుందని, ఈ రధోత్సవంలో కేరళ వాయిద్యాలు,గారడి,తీన్మార్ తో భారీ బాణసంచా వంటివి ఏర్పాటు చేశామన్నారు.3వ తేదీ తెప్పోత్సవం అనంతరం,అశ్వగంధర్వ వాహనంపై గ్రామోత్సవం,5 తేదీ ఆంజనేయస్వామివారి గ్రామోత్సవం ,6తేదీ పూర్ణాహుతి,చక్రస్నానం,ఉయ్యాలసేవా కార్యక్రమంతో ఉత్సవాలు ముగింపు పలకడం జరుగుతుందని చైర్మన్, ఇఓ వివరించారు.

## మినీ వాటర్ ఫిల్టర్ ప్లాంట్ బహూకరణ

**ఆత్రేయపురం, మార్చి 26( ప్రభాతవార్త ) :** (ర్యాలి) డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి కి చెందిన అనూస్ స్వచ్ఛంద సంస్థ కు అమెరికాకు చెందిన పడాల వెంకట కృష్ణ రెడ్డి తనయుడు అదిత్ కృష్ణ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా వాళ్ళ నాయనమ్మ పడాల మంగాయమ్మ జ్ఞాపకార్థం 35వేల విలువగల మినీ వాటర్ ఫిల్టర్ ప్లాంట్ ను బహూకరించారు. ఈ ప్లాంట్ ను బాల



ఇంద్రజాలికుడు రుషిత్ స్థానిక మ్యాజిక్ హౌస్ వద్ద ప్రారంభించాడు. సంచార చలివేంద్ర ద్వార ప్రజల దాహార్తి తీర్చ నున్నట్లు సంస్థ అధ్యక్షురాలు అన్నపూర్ణ తెలిపారు. కార్య క్రమం లో గుర్రాల నాగు, ఆత్మకూరి శేషయ్య, పసలపూడి నాగేశ్వర రావు పాల్గొన్నారు.

# రాహుల్ పై అనర్హత వేటుకు వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ సత్యాగ్రహ దీక్ష

**అమలాపురం, మార్చి 26,ప్రభాతవార్త :** ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పై బిజెపి కుట్రను నిరశిస్తూ ఆదివారం అమలాపురం ఆర్ డి వో ఎదుట జిల్లా కాంగ్రెస్ పార్టీ సత్యగ్రహ దీక్ష నిర్వహించింది. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన ఈదీక్షకు ఆద్వర్యం వహించిన డాక్టర్ బిఆర్ అంబేత్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కామన ప్రభాకర్ ముందుగా మహాత్మ గాంధీ కి పూలమలవేసి దీక్ష



ప్రారంబిచారు.ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు ప్రబాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధిని అనర్హుడుగా పార్లమెంటులో తీసుకున్న నిర్ణయాన్ని వెతిరేకిస్తూ రిలే నిరాహారదీక్ష చేయటానికి నిర్ణయించటం జరిగిందన్నారు.ఈ నిర్ణయాన్ని యావత్ దేశ ప్రజలందరూ ఖండించవలసి సమయమని జోడో యాత్ర తరువాత రాహుల్ గాంధీ ఇమేజ్కి బయపడి అదికార బిజెపి తీసుకొన్న తప్పుడు నిర్ణయమని ఇది దుర్మార్గపు చర్య అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ నాయకులందరూ రాహూల్ గాందీకి అండగా ఉంటారని అవసరమైతే జైలు కెళ్ళడానికి కూడా అందరూ సిద్దంగా ఉన్నారని తెలియజేసారు.దీక్ష లో బాగంగా శిబిరం ఎదురు ఉన్న గౌతమ బుద్దుని విగ్రహానికి వినతి పత్రం అదించి ప్రధాని మోడీ కి మంచి బుద్దిని ప్రసాదించమని వేడుకొన్నారు. సాయంత్రం వరకూ సాగిన ఈ నిరశనకు అమలాపురం పట్టణ అధ్యక్షులు వంటెద్దు బాబి అధ్యక్షత వహించగా ఏఐసిసి మెంబర్ యార్లగడ్డ రవీంద్ర,,పిసిసి డెలిగేట్స్ ముషిణి రామకృష్ణారావు, ,మాచవరపు శీమన్నారాయణ,దోనిపాటి విజయలక్ష్మి, రాష్ట్ర సెల్ స్టేట్ కన్వీనర్ డాక్టర్ల దేవరపల్లి రాజేంద్ర బాబు,కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు గెడ్డం సురేష్ బాబు,ఎస్సీ విబాగం జిల్లా అధ్యక్షులు వడ్డి నాగేశ్వరరావు,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గంటి ప్రవీణ్ కుమార్ ,మండల అధ్యక్షులు కుడిపూడి శ్రీను,పోలిశెట్టి హరిబాబు, కాంగ్రెస్ సినియర్ నాయకులు చిలకపాటి శ్రీ ధర్,తోపెల్ల సుబ్రమణ్యం, వాకపల్లి రాంబాబు, జోగి అర్జున రావు, రాయుడు వెంకటరమణ,వస్కా బాబు,ముషిణి లక్ష్మణ రావు తదితరులు పాల్గొన్నారు



## కంచె చేను మేస్తే

**బిక్కవోలు ప్రభాత వార్త మార్చి 26 :** బిక్కవోలు మండలం లో ఫిష్ ఆంధ్రా షాప్ ల నిర్వహణ కు కేటాయించిన స్థలాలు చూస్తే కంచె చేను మేసినట్లు వుంది. మండలం లో ఫిష్ ఆంధ్రా షాప్ లను ప్రభుత్వం ఏర్పాటు చేస్తూ వాటిని కొంతమంది కి కేటాయించడం జరిగింది. ప్రభుత్వం తరపున దవిలేశ్వరం ఇరిగేషన్ వారు వీటికి స్థలాలు కేటాయించడం జరిగింది. బిక్కవోలు బలభద్రపురం గ్రామాలలో కాలువ వారగా ఈ షాప్ లకు స్థలం కేటాయించడం, వాటికి సంవత్సరం కు పన్నులు తో సహా రుసుము నిర్ణయించడం జరిగింది. నిజానికి వీటికి స్థలం కేటాయించడం తప్పు కాదు కానీ అర్ అండ్ బి రహదారి కి కాలువ కి మధ్య వున్న బెరం కేటాయించడం దారుణం. ఇప్పటికే అర్ అండ్ బి స్థలం ఆక్రమణకు గురి కాగా ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయము కలిగి ప్రయాణికులు, వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ స్థలం కేటాయింపు లో ఏమైనా ఇబ్బందులు ఉంటే స్థానిక పంచాయతీ అధికారులు అభ్యంతరం తెలిపి విషయం ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లాలి.బలభద్రపురం లో అటు కాలువ ను మట్టి తో పూడ్చి ఇటు అర్ అండ్ బి రోడ్ ను ఆక్రమిస్తూ ప్రజల కు ఇబ్బంది కలిగిస్తూ ఏర్పాటు చేసిన షెడ్ ను చూసి చాలా మంది కెనాల్ రోడ్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టి సొంతం గా షెడ్ లు ఏర్పాటు చేసుకోవడం జరుగుతుంది. ఫిష్ ఆంధ్రా కు కాలువ గట్టు కేటాయించి న బలభద్రపురం గ్రామ పంచాయతీ మిగిలిన ఆక్రమణ పై చర్యలు తీసుకోలేక పోతున్నారు.ప్రజలకు రక్షణ కల్పించవలసిన ప్రభుత్వమే ఈ విధంగా చేస్తే ఆక్రమణలు చేసిన వారిపై చర్యలు తీసుకొనే వారు ఎవరు అని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.



## గిరిజన మిత్ర ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**రంపచోడవరం, మార్చి. 26 ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం ఐటీడీఏ పక్కన బ్లడ్ డోనేషన్ కెంప్ మరియు ఉచిత కంటి పరీక్షలు గిరిజన మిత్ర ఫౌండేషన్ అండ్ కో అపరేటివ్ బ్లడ్ డోనర్స్ వాలంటరీ అసోసియేషన్ శ్రీ రామ్ ఐకేర్ రెటీనా సెంటర్ వారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈకార్యక్రమంలో డాక్టర్లు మాట్లాడుతూ ఈ ప్రపంచంలో అన్ని వస్తువులకు ఏదోరకంగా ప్రత్యామ్నాయ వస్తువు వుండచ్చేమో కానీ మానవ రక్తానికి ప్రత్యామ్నాయం లేదు మానవ రక్తానికి మానవ రక్తమే ప్రత్యామ్నాయం.అభంశుభం తెలియని చిన్నారులు, పాలపీకలతో ఆడుకోవలసిన చిట్టి చేతులు, కన్న తల్లితండ్రుల ద్వారా సంక్రమించిన ఈ వ్యాధి వలన సూదులతోనూ మరియు రక్తం పాకెట్లతోనూ సహవాసం చేయాల్సిన పరిస్థితి ఉంటుంది. ఈ వ్యధితో పుట్టిన పిల్లల తల్లిదండ్రుల మానసిక క్షోభ వర్ణనాతీతం. అదే... ప్రతీ పదిహేను రోజులకు ఒకసారి రక్తం ఎక్కించకపోతే మరణానికి దగ్గరయ్యే "తల్సేమియా" వ్యాధిగ్రస్త బాలబాలికల దారుణ పరిస్థితి. అందుచేత తల్సేమియా వ్యాధిగ్రస్త బాలబాలికలకు" రక్తం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నామని తెలిపారు. గిరిజనమిత్ర మెనేజింగ్ డైరెక్టర్ డా. ఉదయశ్రీనివాస్ రెడ్ క్రాస్ సొసైటీ కాకినాడ డాక్టర్ పరాశర సంజీవ్ రాణి రాజు అలీషా కో అపరేటివ్ బ్లడ్ డోనర్స్ వాలంటరీ అసోసియేషన్ సభ్యులు సుధాకర్ చంద్ర శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలు



**కొత్తపేట మార్చి 25 (ప్రభాత వార్త)** తెలుగుదేశం రాష్ట్ర అధ్యక్షులు కింజరపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు కొత్తపేటలోని వాడపాలెం గ్రామంలోని సత్యానందరావు స్వగృహం వద్ద ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ చేసి అచ్చెన్నాయుడికి శుభాకాంక్షలు తెలియజేశారు.తెలుగుదేశం పార్టీకి విశిష్ట సేవలు అందిస్తూ పార్టీకి పూర్వ వైభవం దిశగా తీసుకెళ్తున్న అచ్చెన్నాయుడి జన్మదిన వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్నాయని అన్నారు.అధినేత చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాలను శిరసా వహిస్తూ ఇటీవల జరిగన ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల విజయంలో అచ్చెన్నాయుడు కీలకపాత్ర పోషించారని అన్నారు.జగన్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని ఇబ్బందులకు గురి చేసి అక్రమ కేసులు పెట్టినా కింజారపు కుటుంబ భయపడలేదని పార్టీ కోసం,రాష్ట్ర కోసం పోరాటం చేస్తూనే వున్నారని తెలిపారు.ఆపరేషన్ చేయించుకున్న వ్యక్తి అని చూడకుండా ఇబ్బందులు గురిచేసినా పార్టీ కోసం పోరాడిన వ్యక్తి అచ్చెన్నాయుడు అని అన్నారు.రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడి ఆద్వర్యంలో తెలుగుదేశం పార్టీని విజయపధంలో నడిపిస్తామని సత్యానందరావు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు యువత తదితరులు పాల్గొన్నారు.



## జడ్డంగి వారపుసంతలో పోలీసులు తనిఖీలు

**రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం జడ్డంగి గ్రామంలో ఆదివారం వారపు సంతలో జడ్డంగి ఎస్ ఐ. షరీఫ్ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలను నిర్వహించారు. గ్రామాల్లో అపరిచిత వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు కాని, సచివాలయ పోలీసులకు కాని సమాచారం ఇవ్వాలని ఎస్.ఐ అన్నారు. పోలీసులమని బైక్ లు అడిగితే ఇవ్వవద్దని అన్నారుఉద్యోగాలను ఇప్పిస్తామని ఆధార్, బ్యాంక్ ఖాతా నంబర్లు అడిగినా ఇవ్వకూడదని తెలిపారు. ఇంటికి తాళాలు వేసి అందరూ ఒక్కసారి వెళ్లకూడదని సంతకు వచ్చిన వారికి అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో ఎస్.ఐ షరీఫ్, కానిస్టేబుల్ ప్రసాద్ రెడ్డి, ఏ. పి.ఎస్.పి పోలీసులు విధులను నిర్వహించారు.



## వలంటీరు కుటుంబానికి వైసిపి నేతలు సహాయం

**రాజవొమ్మంగి, మార్చి 26, ప్రభాతవార్త** : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం, వాతంగి పంచాయతీ, కొమరాపురం గ్రామానికి చెందిన లోసుల రాజశేఖర్ అనే వలంటీర్ కి చెందిన తాటాకు యిల్లు వర్షం కురుస్తుండగా విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో సర్వం కాలిపోవడం జరిగింది. ఆదివారం మండల వైసీపీ కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కొమరాపురం వెళ్లి వలంటీరు కుటుంబాన్ని పరామర్శించి, బియ్యం, నిత్యావసర వస్తువులు, నగదు అందజేశారు. వలంటీరు కుటుంబం వైసిపి నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సింగిరెడ్డి రామకృష్ణ, వాతంగి సర్పంచ్ భీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ యం.పి.పి జుర్రా రాజేశ్వరి, మండల కో ఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, వాతంగి ఉప సర్పంచ్ రాళ్ళగడ్డ అర్జున్, మండల సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కొంగర మురళీకృష్ణ, వాతంగి మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు, వైసిపి నేతలు అప్పాని సత్తిబాబు, దొంగర శ్రీను, యాళ్ల భాస్కరరావు, కేతా వెంకటరమణ, చింతల సుజాత, అధ్యఏజెన్సీ స్ రమేష్,. బోడారపు శివకుమార్, యాట్ల ప్రసాద్ పాల్గొన్నారు.



## డా.వినయ్ సుంకర ఫౌండేషన్ కంప్యూటర్ ట్రైనింగ్ ఇన్స్ట్యూట్ ప్రారంభం

**రాజానగరం మార్చి 26 (ప్రభాత వార్త)** : డా.వినయ్ సుంకర ఫౌండేషన్ ఆఫీస్ వద్ద దివాన్ చెరువు గ్రామం లో కంప్యూటర్ కోడింగ్ జావా ప్రోగ్రామింగ్ క్లాసెస్ కి దాదాపు 80 మంది విద్యార్థినీ, విద్యార్థులు హాజరైనారు ఈ సందర్భంగా నన్నయ యూనివర్సిటీ తెలుగు ప్రొఫెసర్ తలారి వాసు మాట్లాడుతూ ఇలాంటి సేవ దృక్పదం ఉన్న సుంకర బ్రదర్స్ మన మధ్య ఉండటం మనం చేసుకున్న అదృష్టం అని అన్నారు.వీరు చేస్తున్నది ఉచితం అనేదానికన్నా సేవ అంటేనే అర్ధం ఉంటుందని అన్నారు. ఆరంభానికి ఎంతమంది అయితే ఉన్నారో ఆఖరున సర్టిఫికెట్లు తీసుకోడానికి కూడా ఇంతే మంది ఉండాలి అని నా ఆశ అని అన్నారు. డా.వినయ్ సుంకర ఫౌండేషన్ అధినేత శ్రీ సుంకర వెంకటేశ్వరరావు మాట్లాడుతూ చాలా దూర ప్రాంతాల నుండి కూడా ఈ జావా కోడింగ్ నేర్చుకోడానికి ఆసక్తి చూపించి వస్తున్న వారికి శ్రద్దగా నేర్చుకోవాలని సూచించారు నేటి విద్యార్థులే రేపటి దేశానికి వెన్నెముకలని సూచించారు ప్రతి ఆదివారం ఉదయం 10.00 గం నుండి 1.00 వరకు ఈ క్లాస్ లు దివాన్ చెరువు,ఫౌండేషన్ ఆఫీస్ వద్ద జరుగుతాయి అని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో యాష్ రూప్ జీ పబ్లిక్ స్కూల్ ప్రిన్సిపాల్ అనురాధ,మండపేట ఎంపీ హైస్కూల్ ప్రిన్సిపాల్ సుభాషిని, మనోజ్ మీనురాయ్,రాంబాబు,ఖాదర్ సింగ్,అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు

# అడుగడుగునా నిలదీత

- ఇంటి స్థలం ఇవ్వాలని వేడుకుంటున్న లబ్ధిదారులు
- సమస్యల ఏకరువు



**అయినవిల్లి, మార్చి 26 ( ప్రభాత వార్త )** : గడపగడపకు మన ప్రభుత్వం కార్య క్రమంలో అడుగడుగునా నిలదీతలే ఎదురవు తున్నాయి.సమస్యలపై అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గంలోని ఆయా గ్రామీణ ప్రాంతాల వాసులు నిలదీస్తున్నారు. మూడేళ్ల జగన పాలనపై 'గడపగడపకు మన ప్రభుత్వం' పేరుతో తలపెట్టిన కార్యక్రమంలో అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు



అడుగడుగునా నిలదీతలు తప్పలేదు. మూడేళ్ల పాలనలో అభివృద్ధి చేయకపోవడంపై జనం నిలదీస్తున్నారు. సమస్యలను ఏకరవు పెట్టారు. దీంతో ప్రజాప్రతినిధులు ఇబ్బందులు పడ్డారు. ఎక్కడ నిలదీస్తారో, ఎక్కడ ప్రశ్నిస్తారోనన్న ఆందోళనతోనే కార్యక్రమం కొనసాగిస్తున్నారు. తమకు అనుకూలంగా ఉండే ప్రాంతాలను ఎంపిక చేసుకుని, పర్యటిస్తున్నారు. అలా పి.గన్నవరం నియోజకవర్గంలో గంటలోపే కార్యక్రమం మమ అనిపించుకుంటున్నారు. వారి తీరుపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలోకి రాకపోవడం, తమ సమస్యలు వినకపోవడం ఏంటని ప్రశ్నించారు. అధికార పార్టీలో సైతం పలుచోట్ల విభేదాలు బహిర్గతమయ్యాయి.గడపగడపకు కార్యక్రమం ప్రారంభ మైనప్పటి నుంచి ఏ ప్రాంతానికి వెళ్లినా ప్రజల నుంచి వ్యతిరేకతను ఎదురవుతూనే ఉంది.అయినవిల్లి మండలం అయినవిల్లి సచివాలయం - 2 పరిధిలో గత రెండు రోజులుగా ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు గడప గడపకు కార్యక్రమంలో పాల్గొని ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ నేపథ్యంలో ఫిషర్ మేన్ కాలనీకి చెందిన కర్రి రాము అనే యువకుడు తమ కుటుంబానికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఇళ్ళస్థలం రాకుండా గ్రామంలో కొంతమంది కార్యకర్తలు, నాయకులు అడ్డుతగిలారని ఎమ్మెల్యే చిట్టిబాబుకు ఏకరువు పెట్టారు.ఇదిలా ఉండగా ఆసమయంలో అక్కడ జరుగుతున్న సంభాషణలు స్థానిక యువకుడు తన చరవాణిలో చిత్రీకరిస్తుండగా ఎమ్మెల్యే చిట్టిబాబు అనుచరుడు దొమ్మేటి వి దుర్గారావు ఆయువకుడుపై వీడియో తియ్యొదంటూ మండిపడ్డారు.నేను ఎమ్మెల్యే చిట్టిబాబు వ్యక్తిగత ఫొటోగ్రాఫర్ పి నేనే ఫొటో , వీడియోలు తియ్యాలి ,నివ్వెందుకు తీస్తున్నావంటూ అత్యుత్సాహం ప్రదర్శించారు.దీంతో శాంతితియుతంగా జరగాల్సిన గడపగడపకు కార్యక్రమం కాస్తా రచ్చ రచ్చ అయ్యింది..గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ర్యాలీలు, కరపత్రాల పంపిణీతో ఎన్నికల ప్రచార పర్వంగా సాగింది.అధికార పార్టీలో వర్గవిభేదాలు బయట పడ్డాయి.జనం గుంపులుగా ఉండడాన్ని చూచి, ఎక్కడ నిరసన వ్యక్తమవుతుందోనని తప్పించుకు వెళ్లిపోయారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

**విభేదాలతో కొందరు వైసీపీ నాయకులు హాజరుకాలేదు** : గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని పలువురు మహిళలు నిలదీశారు.తమ గ్రామంలోకి రావాలని వారు తెగేసి చెప్పారు. దీంతో ఎమ్మెల్యే ఒకింత అసహనానికి లోనయ్యారు. నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. ప్రజలు ఎక్కడ నిలదీస్తారో, నిరసనలు తెలుపుతారోనని ముందు జాగ్రత్తగా పోలీసులను మోహరింపు జేసి కార్యక్రమాన్ని కొనసాగించారు.కులం చూడం...మతం చూడం...వర్గ విభేదాలు చూడం... అర్హులై అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం నుంచి వచ్చే లబ్ధిని అందిస్తున్నామని ఎమ్మెల్యే చిట్టిబాబు పదే పదే గడపగడపకు చెబుతున్నా ఆ పార్టీ నాయకుల్లో నెలకొన్న అంతర్గత వర్గ విభేదాల మధ్య ఎమ్మెల్యే చిట్టిబాబుకు తలనొప్పిగా మారిందని ఆ పార్టీ నేతలే బహిరంగంగా చెబుతున్నారు.కాగా నేడు ముడవ రోజు కూడా జరగనున్న గడపగడపకు కార్యక్రమంలో ఎమ్మెల్యే చిట్టిబాబును నిలదీసేందుకు మహిళలు సిద్ధంగా ఉన్నట్లు సమాచారం.

## యానం పశువుల ఆసుపత్రి ఆవరణలో పశువులు, కోళ్లు, పక్షుల ప్రదర్శన

**యానం మార్చ్ 26, ప్రభాత వార్త:** యానం నియోజకవర్గం యానం పశువుల ఆసుపత్రి ఆవరణలో పశువులు, కోళ్ల, పక్షులు ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. ఆదివారం పశు గణాభివృద్ధి ఫస్ట్ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యానం పశువుల ఆసుపత్రి ఆవరణలో పశువులు, కోళ్ల, పెంపుడు కుక్కలు, పక్షులు ప్రదర్శన నిర్వహించారు .ఈ కార్యక్రమానికి పరిపాలన అధికారి మునిస్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువులను సంరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొన్నారు.ఆవులు, గేదెలు, మేకలు తదితరవాటిని అభివృద్ధి చేయాల్సిన ఆవశ్యకత ఉందని వాటి పెంపకం ద్వారా పలు కుటుంబాలు ఆర్థికాభివృద్ధి సాధించడానికి అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ గ్రామాలనుంచి పశువులను తీసుకురావడంతో పశువుల ఆసుపత్రి అంతా సందడి నెలకొంది. ఆవుల విభాగంలో ప్రధమ బహుమతి కూరాకుల సత్తిబాబు, ద్వితీయ బహుమతి చంపటి కృష్ణంరాజు, తృతీయబహుమతి వంటెద్దు వాసుకు లభించగా, గేదెల విభాగంలో వంటెద్దు జగదీశ్వరీ, ద్వితీయబహుమతి కోనామి



లక్ష్మీనారాయణ, తృతీయబహుమతి కూరాకుల వంశీకి లభించింది. ఈ కార్యక్రమంలో వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ మెల్ల వెంకటరమణ, డాక్టర్ చెక్కపల్లి శ్రీరామ్, వివిఎస్ డాక్టర్ కె ఆండ్రు జాబకుమార్, సిబ్బంది పండు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బండారులంకలో అగ్ని ప్రమాదం

- అయిదు తాటాకిళ్ళు దగ్ధం
- రూ 5.50 లక్షలు ఆస్తి నష్టం

**అమలాపురం రూరల్, మార్చి 26, (ప్రభాతవార్త):** అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామంలో ఆదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో అయిదు తాటాకిళ్ళు దగ్ధం కాగా ఏడు కుటుంబాలు నిరాశ్రయులయ్యారు. ఈ ప్రమాదంలో రూ 5.50 లక్షలు ఆస్తి నష్టం సంభవించింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. బండారులంక గ్రామ పరిధి పేరువారి కాలనీలో చందన ఎల్ ఎన్ వివి సత్యనారాయణ ఇంట్లోని గ్యాస్ సిలిండర్ లీక్ అవ్వడంతో ఒక్కసారిగా అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. దాంతో సత్యనారాయణ ఇల్లుతో పాటు దొడ్డిపట్ల పల్లాలమ్మ తాటా కిళ్ళు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. ఆకాశపు సూర్య నాగేశ్వరరావు, కాశిన శ్రావణాంబ, కారుపర్తి రామలింగేశ్వర రావు, బల్ల సత్యనారాయణ, పడవల వెంకటేశ్వరరావు ఇళ్లు పాక్షింగా దగ్ధమయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న అగ్నిమాపక సిబ్బంది హుటా హుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.



అగ్ని ప్రమాద బాధితుడు బల్ల చంటి చాకచక్యంగా వ్యవహరించి లీకైన గ్యాస్ బండను కాలువలోకి విసిరేశాడు. దాంతో పెను ప్రమాదం తప్పింది. అయితే చంటికి స్వల్ప గాయాలు అయ్యాయి. మోటార్ సైకిళ్ళు, మగ్గాలు, నగదు, విలువైన వస్తువులు కాలి బుడిదయ్యాయి. ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, జడ్పీటీసీ పందిరి శ్రీహరి రామ్ గోపాల్, గ్రామ సర్పంచ్ పెనుమాల సునీత ఏడుకొండలు, మాజీ జడ్పీటీసీ చింతా శంకరమూర్తి, అంకం పెదరాజు తదితరులు సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. రెవెన్యూ అధికారులు కూడా సంఘటన స్థలానికి చేరుకున్నారు. తహశీల్దార్ పరమట శ్రీపల్లవి, డిప్యూటీ తహశీల్దార్ అడపా సుబ్రహ్మణ్యంలు జరిగిన అగ్ని ప్రమాదంపై ఆరా తీశారు. ప్రభుత్వపరంగా బాధితులకు 25కేజీల వంతున బియ్యం పంపిణీ చేశారు. ఇదిలా ఉంటే తహశీల్దార్ శ్రీపల్లవి అక్కడ పరిస్థితులు కళ్లారా చూసి మానవత్వంతో రూ11,000లు అగ్ని బాధితులకు అందజేసి ఆమె దాతృత్వాన్ని చాటుకున్నారు.

## వివాహిత మహిళ అనుమానాస్పద మృతి

**అమలాపురం రూరల్, మార్చి 26, (ప్రభాతవార్త):** ఒక వివాహిత మహిళ అదృశ్యమైన సంఘటన బండారులంక గ్రామంలో చోటు చేసుకుంది. పూర్తి వివరాల్లో వెళితే... అమలాపురం రూరల్ మండలం బండారులంక గ్రామ పరిధి కందులపాడు కాలనీకి చెందిన దంగేటి దివ్య( 32) ఈనెల 25వ తేదీ రాత్రి ఇంటి నుండి బయటకు వెళ్ళింది. అయితే ఆమె ఎంతసేపటికి తిరిగి రాలేదు. ఆమె కోసం చుట్టుపక్కల, బంధువుల ఇంటి వద్ద గాలించిన



ప్రయోజనం లేకపోయింది. దాంతో ఆమె భర్త దంగేటి పార్థసారథి అమలాపురం తాలూకా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. అతను ఫిర్యాదు మేరకు ఎస్ఐ అందే పరదేశి కేసు నమోదు చేసి దర్యాప్తు చెప్పట్టారు. ఆదివారం రాత్రి ఆమె ఈదరపల్లి ప్రధాన పంట కాలువలో శవమై తేలింది. మృతదేహాన్ని వెలికితీసి అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. దివ్య మృతదేహానికి పంచనామా నిమిత్తం ఏరియా ఆస్పత్రికి తరలించారు.



## చిరు పవన్ సేవా సమితి ఆధ్వర్యంలో మెగా రక్త శిబిరం

**మామిడికుదురు.మార్చి26 ప్రభాతవార్త** : రామ్ చరణ్ పుట్టినరోజు సందర్భంగా మండలం లోని అప్పనపల్లి గ్రామంలో చిరు,పవన్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు.ఈ సిబిరంలో యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు.బుద్దాల బ్లడ్ బ్యాంక్ వారికి 15 యూనిట్లు, అమలాపురం ఏరియా ఆసుపత్రికి15 యూనిట్లు మొత్తం 30 యూనిట్ల రక్తాన్ని దానం చేశారు.ఈకార్యక్రమంలో సర్పంచ్ గెడ్డం మంగ వెంకటేశ్వరరావు,సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు అడబాల తాతకాపు, వాసంశెట్టి రమణ,కడలి పద్మావతి బానోజీ, సేవా సమితి అధ్యక్షుడు గుండాబత్తుల తాతాజీ, కొమ్ముల కొండలరావు,తులా గోపాలకృష్ణ, పోతు కాశీ, కంకిపాటి నరసింహారావు,తులా నాగరాజు,పిచ్చుక చిన్న, జాలెం శ్రీనివాసరాజా తదితరులు పాల్గొన్నారు.

## భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి..

**అంబాజీపేట, మార్చి 26, ప్రభాతవార్త** : భగవద్గీత సారాంశాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, భగవద్గీతలోని శ్లోకాలు వాటి అర్థాలను విశదీకరించేందుకు శిక్షణా కార్యక్రమాలు ప్రారంభించామని ఆలయ ప్రధాన అర్చకులు పాణింగపల్లి నరసింహాచార్యులు తెలిపారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెంలో వేంచేసియున్న శ్రీ భూ సమేత శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో విష్ణు సహస్రనామం, భగవద్గీత శ్లోకాలపై శిక్షణా కార్యక్రమాన్ని ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్చకులు నరసింహాచార్యులు మాట్లాడుతూ గురువు ద్వారా పొందిన ఉపదేశానికి ప్రామాణికముంటుందని, ఎన్నో శతాబ్దాల క్రితం పంచమ వేదమని మహాత్ములచే చెప్పబడిన భగవద్గీత భక్తి, జ్ఞాన,వైరాగ్యముల యొక్క అమూల్యమైన సారమును జగద్రక్షకుడైన శ్రీకృష్ణ పరమాత్ముడు పాండవ మధ్యముడు, అర్జునునకొసంగించిన దివ్యోపదేశమన్నారు. ఈ దివ్యపదేశము అర్జునునికే కాక సమస్త మానవ కోటికి శ్రీకృష్ణ భగవానుడొసంగించిన అమృత బాండమని, గీతాసారం పఠనం ద్వారా మానవుల యందు అన్ని విధములగు దుర్గుణములు పారద్రోలి, ముక్తి మార్గమునకు మూలమై మోక్షమును ప్రసాదించునని నరసింహాచార్యులు తెలిపారు. ప్రతి ఆదివారం ఉదయం 9 గంటల నుండి 10 గంటల వరకు ఆలయ ప్రాంగణములో నిర్వహించే శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో పలువురు మహిళలతో పాటు చిన్నారులు పాల్గొన్నారు.



# శునకాలతో ప్రాణసంకటం.!

**అల్లవరం, మార్చి 26, ప్రభాతవార్త :** రాత్రివేళల్లో ఆ రోడ్డు మార్గంలో వెళ్లాలంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు.. రాత్రి అయితే చాలు రోడ్డుమీద తిష్టవేస్తున్న వీధి శునకాలతో ప్రజలకు ప్రాణసంకట స్థితిని ఎదుర్కొంటున్నారు. రాత్రి వేళల్లో కుటుంబ సమేతంగా ఏద్కైన ఫంక్షన్లకు వెళ్లి వస్తున్న క్రమంలో వెంటపడిమరీ కరుస్తున్నాయి.. దీనిపై పలు ఫిర్యాదులు అందుతున్నా కనీసం పట్టించుకోవడం లేదని ప్రజలు మండిపడుతున్నారు. అల్లవరం మండలం కొమరగిరిపట్నం గ్రామంలో గ్రామసింహాల బెడదపై కనీస చర్యలు కానరావడంలేదని అసహనం వ్యక్తంచేస్తున్నారు. జిల్లా కలెక్టరు దత్తత తీసుకున్న గ్రామంలో వీధిశునకాల బెడద నుంచి కనీస రక్షణ కరవవ్వగా స్థానిక పంచాయతీ తీరుపై ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.. అల్లవరం మండలంలోనే మేజర్ పంచాయతీ కొమరగిరిపట్నం. ఈగ్రామంలో వీధిశునకాల బెడద స్థానికులను తీవ్ర ఇబ్బందులు గురిచేస్తోంది.. రాత్రి అయితే చాలు వీధిల్లో మకాం వేస్తున్న శునకాలు ద్విచక్రవాహన దారులను వెంటపడిమరీ కరుస్తున్నాయి. ఊరి ప్రధాన రోడ్డు మార్గం పొడవునా అక్కడా ఇక్కడ అనికాదు ఎక్కడ చూసినా ఇదే తంతుగా కనిపిస్తోంది. బెండమూర్లంక సెంటర్ మొదలుకుని ద్వైవాలపాలెం వరకు ఇదే వరుస.. హైస్కూల్ వద్ద అయితే మరీ దారుణంగా తరుముతున్నాయని ప్రజలు వాపోతున్నారు. బెండమూర్లంక నుంచి సామంతకుర్రు వైపుగా రాత్రి వేళ వెళ్తున్న ఓ దంతపతుల వాహనాన్ని వెంటపడి తరిమిన క్రమంలో క్రిందపడ్డవారిని కరిచిన పరిస్థితి హైస్కూల్ వద్ద చోటుచేసుకుంది. సంతపేట మార్కెట్, దేవి సెంటర్, డైలీ మార్కెట్, పాత బస్టాండ్ సెంటర్, సుంకర వారి పాలెం, బస్టాండ్, దైవాల పాలెం ఇలా ప్రధాన రోడ్డు మార్గంలో ఎక్కడపడితే అక్కడ శునకాల బెడద తీవ్రంగా ఉండంగా ఇక గ్రామంలోని వీధుల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందని తెలుస్తోంది. గ్రామంలోని పలు పాఠశాలలు మెర్జ్ అయిన నేపథ్యంలో చాలాదూరం పాఠశాలకు చిన్నారులు వెళ్లాల్సిన పరిస్థితి ఉండగా వీధిశునకాల వల్ల తల్లితండ్రులు భయాందోళనకు గురవుతున్నారు. స్థానిక పంచాయతీ వీధిశునకాల విషయంలో ఎటువంటి చర్యలు తీసుకోకుంటే పంచాయతీ నిర్లక్ష్య ధోరణిపై న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని పలువురు హెచ్చరిస్తున్నారు.



# టేస్టింగ్ సాల్ట్‌తో డేంజర్ బెల్స్

బయట ఫుడ్స్ లో రుచుల వచ్చేందుకు అజీనామోటో (టేస్టింగ్ సాల్ట్) వాడతారు. దీనినే టేస్ట్ మేకర్ అనికూడా అంటారు. ఇందులో కెమికల్స్ కలిగిన మోనో సోడియం క్యూటామీట్ ఇమిడి ఉంటుందన్నారు. ఇది మానవ శరీరానికి, ఆరోగ్యానికి చాలా ప్రమాదకరమి తేల్చి చెప్పారు. దీనివల్ల గ్యాస్ ట్రిక్ సమస్యలు, హార్మోన్లలో సమస్యలు తలెత్తుతాయని వివరించారు. అంతేకాకుండా ఈ టేస్టింగ్ సాల్ట్ వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశాలు చాలా ఎక్కువుగా ఉన్నాయని ఆమె చెప్పారు. దీర్ఘకాలిక వ్యాధులపై కూడా ఎక్కువ ప్రభావం చూపుతుందని స్పష్టం చేశారు. దీనిని వంటకాల్లో వాడేటప్పుడు ఎవరికి అనుమానం రాకుండా సాల్ట్ లో మిక్స్ చేసి ఉపయోగిస్తున్నారని, ఈ టేస్టింగ్ సాల్ట్ చూడటానికి పట్టికి బెల్లంలా ఉంటుందని వివరించారు. కొన్ని టేస్టింగ్ సాల్స్ అయితే వైట్ కలర్ లో పౌడర్ల ల ఉంటాయన్నారు. వీటిని వంటల్లో వాడటం వల్ల మళ్లీ మళ్లీ మనం తినేలా ప్రేరేపిస్తుందన్నారు. వంటకాల్లో ఎన్ని ఐటమ్స్ కలిపినప్పటికీ ఈ టేస్టింగ్ సాల్ట్ వాడకపోతే రుచి కనిపించదు. అందువల్ల ఫంక్షన్స్, హెూటల్స్ లో ఈ టేస్టింగ్ సాల్ట్ ను తప్పనిసరిగా వాడతారన్నారు. టేస్టింగ్ సాల్ట్ ప్రమాదకరమని తెలిసినప్పటికీ బిజినెస్ కోసం ఉపయోగిస్తున్నారన్నారు. అందువల్ల ప్రతీ ఒక్కరు బయట ఫుడ్స్ కు దూరంగా ఉండాలని డాక్టర్ వెన్నెల సాహితీ సూచించారు. అవసరమైతే ఆవిరి మీద ఉడికించిన ఆహారాన్ని తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఇకనైనా ప్రాణాంతకమైన టేస్టింగ్ సాల్ట్ పట్ల భోజనం ప్రియులు తస్మాత్ జాగ్రత్త.

# నేమాం గ్రామంలో జనసేన పార్టీ జన ప్రభంజనం

రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రతి ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సదుపాయాలు ఏర్పాటులో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. గ్రామ సర్పంచ్ అక్రమ మట్టి తవ్వకాలు నిలువరించాలని డిమాండ్ చేశారు. జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ హామీ మేరకు ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలిపో నివ్వడం జరగదని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ పీఏసీ సభ్యులు ముత్తా శశిధర్, శెట్టిబత్తుల రాజబాబు రూరల్ మండలం జనసేన పార్టీ అధ్యక్షులు కరెడ్ల గోవిందు, సిరంగు శ్రీనివాస్, దాసరి శివ, పోసిన రాము, పుల్లా శ్రీను, మాదారపు తాతాజీ, పుల్లా శ్రీరాములు, సోది ముసలయ్య, అధిక సంఖ్యలో జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

### కోనసీమ తిరుమల వాడపల్లి వెంకన్న దర్శనానికి

# పోటెత్తిన భక్తులు

ఆదాయం 16 లక్షల 88 వేల 325 రూపాయలు.

( ఆలయఈఓ ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడి )





**ఆత్రేయపురం, మార్చి 26( ప్రభాతవార్త ) :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలంలో కోనసీమ తిరుమల గా ప్రసిద్ధిగాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనానికి శనివారం పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. ఈ ఒక్కరోజు స్వామివారికి 16 లక్షల 88 వేల 325 రూపాయలు ఆదాయం లభించినట్లు ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు వెల్లడించారు. ఎందరో వీఐపీలు భక్తులు స్వామిని దర్శించి స్వామి వారి అన్నదాన ట్రస్ట్ కు విరాళాలు అందించారు. ప్రముఖ సినీ దర్శకులు పూరీ జగన్నాథ్ తనయుడు ఆకాష్ స్వామివారిని దర్శించుకున్నారు. అలాగే తెల్లవారుజాము నుంచి భక్తులు వివిధ మార్గాల ద్వారా కాలినడకన సైతం వాడపల్లి గ్రామానికి చేరుకుని గౌతమి గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించి క్యూలైన్లలో



నిలబడి స్వామిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ చైర్మన్ రుద్రరాజు రమేష్ రాజు, ఆలయ ఈవో ముదునూరి సత్యనారాయణ రాజు, ఆలయ పర్యవేక్షకులు రాపాక శ్రీనివాస్, శ్రీదేవి, పొడగట్లపల్లి అన్నదాన సత్రం ఈవో ఎం రాధాకృష్ణ, సిబ్బంది రామానుజన్, ఆలయ కమిటీ సభ్యులు పేర్చర్ల సురేష్ రాజు, రెడ్డి చంటి రవి దేవి, మెర్ల వెంకటేశ్వర రావు, మన్యం భాను, ఏపుగంటి కనకారావు, శనగల సత్యనారాయణ, రొట్టె రాజబాబు, వాడపల్లి వెంకట సత్య సాయి, ఆలయ అర్చకులు సిబ్బంది భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక ఏర్పాట్లకు సహాయ సహకారాలు అందించారు. అలాగే ఆత్రేయపురం ఎస్ఐ సిహెచ్ సుధాకర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది వాడపల్లి గ్రామంలో ట్రాఫిక్ ను నియంత్రించి ఆలయం ఆవరణలో శాంతిభద్రతల అదుపునకు కృషి చేశారు.

# గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలు

## రక్తదానం చేసిన మెగా అభిమానులు




**అంబాజీపేట, మార్చి 26, ప్రభాతవార్త :** గ్లోబల్ స్టార్ కొణిదెల రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాల్లో భాగంగా ఆరవ రోజు ఆదివారం రామ్ చరణ్ అభిమానులు పలు కార్యక్రమాలు చేపట్టారు. అంబాజీపేట కొర్లపాటివారిపాలెం లోని కమ్యూనిటీ భవనంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. అమలాపురం నకు చెందిన "బుద్ధాల నాగరత్నం మెమోరియల్ బ్లడ్ బ్యాంక్" ఇన్చార్జి కె.ఆనంద్ ఆధ్వర్యంలో 40 మంది మెగా అభిమానుల నుండి రక్తమును సేకరించారు. నిబంధనల ప్రకారం ముందుగా దాతల రక్తాన్ని పరీక్షించి, గ్రూపుల వారీగా రక్తాన్ని సేకరించారు. అంబాజీపేట మండల రామ్ చరణ్ ఫ్యాన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బోనగిరి భూషణ్ నాయుడు,రామ్ చరణ్ యువశక్తి కోనసీమ ఇంఛార్జి మంచాల నోకేష్ లు మాట్లాడుతూ మెగా అభిమానుల సహకారంతో రామ్ చరణ్ జన్మదిన వారోత్సవాలను ఘనంగా నిర్మించామని, నేడు (సోమవారం) రామ్ చరణ్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసామన్నారు.రామ్ చరణ్ జన్మదిన వారోత్సవ కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని, రాబోయే రోజుల్లో మెగా అభిమానుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు. అనంతరం రక్తంలో దానం చేసిన మెగా అభిమానులకు ప్రశంసా పత్రాలతో పాటు శీతల పానీయాలు, పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ ఉమ్మడి తూర్పు జిల్లా ఉపాధ్యక్షులు శిరిగినీడి వెంకటేశ్వరరావు, మైపాల తాతాజీ, అరిగెల సూరిబాబు, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, పత్తి దత్తుడు, మేడిది సత్యనారాయణ, కామిశెట్టి పండు, తోట బాబీ, రవణం విజయ్, సుదాబత్తుల రమేష్, ఎర్రంశెట్టి నాగేంద్ర, శిరగం జగత్, రామ బాణం, పళ్ళ తేజ, రాము, మేడిది నాగారావు, మోటుపల్లి శ్రీను, నందెపు శ్రీను, బ్లడ్ బ్యాంక్ టెక్నీషియన్స్ సిహెచ్. భానుప్రసాద్, జ్యోతి, గణేష్, మహేష్ లు పాల్గొన్నారు.

# ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా నాగేశ్వరరావు



**కొత్తపేట మార్చి 26(ప్రభాత వార్త):** ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా అత్యం నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆర్యవైశ్య యువజన సంఘం ఎన్నిక స్థానిక వాసవి కనికా పరమేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు. సభకు అధ్యక్షునిగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బాబి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు జమీందారు పాల్గొన్నారు. ఈ ఎన్నికలో నూతన అధ్యక్షునిగా అత్యం నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన సంఘ అభివృద్ధికి నూతన అధ్యక్షులు తోడ్పడి సంఘ యమనిబంధనలకు కట్టుబడి ఉండాలని సేవ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట్ల ప్రభాకర్ విశ్వేశ్వరరావు, జిల్లా మెడికల్ కమిటీ చైర్మన్, వాసవి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పి కృష్ణారావు, జిల్లా సంఘ సభ్యులు తమన్న సాయి ప్రసాద్, గమిడి ఆనందు మండల ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి శ్రీ ఘుకొళ్ళపు చిన్ని కోశాధికారి కంకటాల గణేశ్వరరావు ఆర్య సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ ఘుకొళ్ళపు శ్రీనివాసు ట్రెజరర్ తమ్మన రమేషు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ యు కె లింగేశ్వరరావు కోశాధికారి కొత్త జగనాదం కంకటాల సత్యనారాయణ మూర్తిఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షునిగా నాగేశ్వరరావు ఎన్నిక. కొత్తపేట ఆర్యవైశ్య యువజన సంఘం ఎన్నిక స్థానిక వాసవి కనికా పరమేశ్వర ఆలయ ప్రాంగణంలో ఆదివారం నిర్వహించారు సభకు అధ్యక్షునిగా మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు శ్రీ ఘుకొళ్ళపు బాబి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు జమీందారు పాల్గొన్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షునిగా అత్యం నాగేశ్వరరావు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువజన సంఘ అభివృద్ధికి నూతన అధ్యక్షులు తోడ్పడి సంఘ నియమనిబంధనలకు కట్టుబడి ఉండాలని సేవ ధ్యేయంగా పనిచేయాలని సూచించారు కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కోట్ల ప్రభాకర్ విశ్వేశ్వరరావు జిల్లా మెడికల్ కమిటీ చైర్మన్ వాసవి క్లబ్ అధ్యక్షులు డాక్టర్ పి కృష్ణారావు జిల్లా సంఘ సభ్యులు తమన్న సాయి ప్రసాద్ గమడి ఆనందు మండల ఆర్యవైశ్య సంఘ కార్యదర్శి శ్రీ ఘుకొళ్ళపు చిన్ని, కోశాధికారి కంకటాల గణేశ్వరరావు, ఆర్య సంఘ ప్రధాన కార్యదర్శి ఖాకొళ్ళపు శ్రీనివాసు, ట్రెజరర్ తమ్మన రమేషు వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి ఎస్ ఎన్ యు కె లింగేశ్వరరావు కోశాధికారి కొత్త జగనాదం కంకటాల సత్యనారాయణ మూర్తి శ్రీ ఘుకొళ్ళపు గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఉత్సవమూర్తులకు వెండి కిరీటాలు బహూకరణ

**మామిడికుదురు.మార్చి26 ప్రభాతవార్త :** అప్పనపల్లి గ్రామంలో వేంచేసియున్న శ్రీ బాల బాలాజీ స్వామివారి సన్నిధిలో ఉత్సవ మూర్తులకు స్థానికులు గుడిమెట్ల నాగ వెంకట సత్య సూర్య మణికంఠ లోకేష్ గుప్త,దివ్య దంపతులు, కుటుంబ సభ్యులు 238 గ్రాముల వెండి కిరీటాలను ఆదివారం బహూకరించారు. వారికి అర్చక స్వాములు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్తపేట వాస్తవ్యులు మల్లంపల్లి అయ్యప్పరాజు, బాల త్రిపుర సుందరి జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు గోపాలకృష్ణ శాశ్వత అన్న దాన ట్రస్ట్ కు రూ.10 వేలు విరాళం గా ఇచ్చారు. వారికి స్వామివారి చిత్రపటం,లడ్డు ప్రసాదాలను ఆలయం తరపున అందించారు. ఈకార్యక్రమాల్లో ఆలయ చైర్మన్ చిట్టూరి రామకృష్ణ, కార్యనిర్వాహణాధికారి ఎం.కె.టి.నాగవరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 5వ తేదీ నుండి అడ్డతీగలలో సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

**అడ్డతీగల,మార్చి26, ప్రభాత వార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ పరిధిలో అడ్డతీగల మండల కేంద్రంలో గల స్థానిక అనంత చక్రరావు జూనియర్ కళాశాల క్రీడా ప్రాంగణంలో వచ్చెనెల 5వ తేదీ నుండి 'అడ్డతీగల సమ్మర్ క్రికెట్ టోర్నమెంట్' నిర్వహిస్తున్నట్లు టోర్నమెంట్ నిర్వాహకులు తెలియజేశారు. ఈ టోర్నమెంట్లో పాల్గొనే జట్లు వచ్చే నెల రెండో తేదీలోపు తమ జట్ల పేర్ల ను నమోదు చేసుకోవాలని తెలిపారు.

## సర్పవరం రామాలయం సప్తాహ మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు దంపతులు

అన్న ప్రసాదాన్ని వితరణ చేశారు.ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ దేవాదాయ శాఖ నుండి ఆలయపున నిర్మాణానికి నిధులు మంజూరు చేయడం జరిగిందని త్వరలోనే నిర్మాణ పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. గత 50 సంవత్సరాలుగా సప్తాహ భజనలతో గ్రామాన్ని పునీతం చేస్తున్న ఆలయ కమిటీని ఆయన అభినందించారు. తాను శాసన సభ్యులుగా ఉన్నప్పటి నుండి ఆలయ విశిష్టత తెలుసన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, ఉప సర్పంచ్ పుల్ల ప్రభాకర్ రావు, వైసిపి నేత పుల్ల చందు, వార్డు సభ్యులు పుల్ల చక్రధర్, జోకా సత్తిబాబు, ఎల్ ఎస్ వీరభద్రరాజు, వైసిపి నాయకులు పుల్ల కోటేశ్వరరావు, కొప్పిశెట్టి శేఖర్, స్థానిక నాయకులు పుల్ల శేషయ్య, పుల్ల రాంబాబు, మానేపల్లి సత్తిబాబు, పుల్లరాజు బాబు, జోకా గంగాధర్, తుమ్మలపల్లి సుబ్బారావు, రెడ్డి శ్రీను, పుల్లా రామకృష్ణ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు..

గూడాల ఫణి ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యుడు పబ్బినీడి రాంబాబు, నాయకులు దాసరి వీర వెంకట సత్యనారాయణ, గణపతి వీరరాఘవులు, బొంతు పెదబాబు,అరిగెల బలరామమూర్తి, నాగాబత్తుల వెంకట సుబ్బారావు, గుమ్మడి వెంకటేశ్వరరావు, పెదపూడి శ్రీనివాసరావు, మంద రాజేష్, రవణ%శీ% రాము, దొమ్మేటి శ్యామ్, కొప్పినీడి ఈశ్వరరావు, గంగుమల్ల వీరభద్రరావు, పళ్ళ శ్రీనివాసరావు, యడ్లపల్లి తుక్కయ్య,తిరుమునాథం హనుమంతరావు,చిక్కం పల్ల%శీ%రాజు, గుబ్బల నాగ వెంకటరమణ, ఐ టి డి పి మట్టా నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్ బాధితునికు శెట్టిబలిజ యువత ఆర్థిక సాయం

**కొత్తపేట మార్చి 26 (ప్రభాత వార్త) :** డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండల పలివెల గ్రామానికి చెందిన వీరవెంకట సత్యనారాయణ గత కొంత కాలం నుండి క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో కొత్తపేట మండల యువ శెట్టిబలిజ సంఘం వారు ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి చలించిపొయి రూ. పది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. సహకరించిన దాతలకు దన్యవాదములు తెలియజేశారు. అదేవిధంగా ఇంకా ఎవరైనా దాతలు ముందుకొచ్చి ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితిని చూసి సహాయం చెయ్యాలని కొత్తపేట మండల యువ శెట్టి బలిజ సంఘం వారు కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షుడు బొక్కా ప్రసాద్, గౌరవ సలహాదారులు కొప్పిశెట్టి వాసు, ఖండ్రిగ ఉప సర్పంచ్ కడలి పార్థ సారథి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ముషిని వెంకటరమణ, దంగేటి సాయి, జాయింట్ సెక్రటరీ రాయుడు బాబీ, ట్రెజరరీ మామిడిశెట్టి బాలాజీ,కముజు తాతాజీ,బొక్కా పళ్లంశెట్టి, కేత సతీష్ ,కముజు శ్రీను, కుడిపూడి గణపతి, వాసంశెట్టి కృష్ణమోహన్, కుడుపుడి పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



**Print and Published by** Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
**Editor :** *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps



# వేసవి కాలంలో వాటర్‌మెలన్ !

వేసవిలో ఒంట్లో నీరు తగ్గి నిస్సత్తువ ఆవహిస్తుంది. అలాంటప్పుడు వాటర్‌మెలన్ తింటే ఒంటికి చల్లదనంతోపాటు శక్తి అందుతుంది. నీటితో నిండిన ఈ పండు ఆరోగ్యంతోపాటు అందాన్ని పెంచుతుంది. వర్కవుట్ తరువాత స్నాక్‌గా తింటే సత్వరమే శక్తి వస్తుంది.

ఈ సీజన్‌లో తినదగ్గ పండ్లలో ఒకటైన పుచ్చకాయ వల్ల కలిగే లాభాలివి..

- వేసవిలో ఎండ తాపానికి ఒంట్లో కోల్పోయిన నీరు పుచ్చకాయ తినడంతో తిరిగి చేరుతుంది. దాంతో డీ హైడ్రేషన్ సమస్య ఎదురవ్వదు.
- విటమిన్ ఎ ఎక్కువ మోతాదులో ఉన్నందున కంటికి ఎంతో మంచిది.
- దీనిలోని యాంటీ ఆక్సిడెంట్లు రోగనిరోధకశక్తిని పెంచి ఇన్‌ఫెక్షన్ల నుంచి రక్షణనిస్తాయి.
- సహజ చక్కెరలతో కూడిన వీటిలో కొలెస్ట్రాల్ క్యాలరీలు తక్కువ.
- పుచ్చకాయ తింటే చిగుళ్ల ఆరోగ్యంగా ఉంటాయి. జీర్ణవ్యవస్థ మెరుగ్గా పనిచేస్తుంది.
- వాటర్‌మెలన్‌లోని విటమిన్ సి గుండె కండరాలు గట్టిపడడాన్ని నిరోధిస్తుంది. ఫలితంగా రక్తపీడనం అదుపులో ఉంటుంది. గుండె ఆరోగ్యంగా ఉంటుంది.
- పుచ్చకాయలోని లైకోపిన్ అనే శక్తిమంతమైన యాంటీ ఆక్సిడెంట్ పురుషుల్లో ప్రొస్టేట్ కేన్సర్ ముప్పును తగ్గిస్తుంది.
- విటమిన్ బి1 ఎక్కువ మోతాదులో ఉండే వీటిని తింటే నాడీవ్యవస్థ చురుగ్గా పనిచేస్తుంది.
- టేబుల్ స్పూన్ చొప్పున పుచ్చకాయ రసం యోగర్ట్ కలిపి ముఖానికి రుద్దుకుంటే చర్మం తాజాదనాన్ని పొందుతుంది.
- వీటిలోని అరుదైన అమినో ఆమ్లం సిట్రుల్లిన్, అర్జినిన్‌లు రక్తప్రసరణ వ్యవస్థను మెరుగుపరుస్తాయి.
- వర్కవుట్ తరువాత స్నాక్‌గా వాటర్‌మెలన్ తింటే కండరాల అలసట తగ్గుతుంది. చెమట రూపంలో కోల్పోయిన మెగ్నీషియం తిరిగి చేరడంతో ఎనర్జీ నిండుతుంది.
- వాటర్ మెలన్‌లోని బీటా-రకిప్టోక్జాంతిన్ కీళ్లలో వాపును నివారిస్తుంది. రుమటాయిడ్ ఆర్థరైటిస్ వచ్చే అవకాశాల్ని తగ్గిస్తుంది. ❑

# మహిళలే మహిళలకు అండగా..



మహిళల్ని హింసించడం, వారి హక్కుల్ని కాలరాయడం.. ఉత్తరాదిన చాలా గ్రామాల్లో మహిళల పట్ల ఇలాంటి పరిస్థితే కనిపిస్తుంది. సరిగ్గా 17 ఏళ్ల క్రితం ఇలాంటి సంఘటనే ఒకటి చూసింది ఉత్తర ప్రదేశ్‌కు చెందిన సంపత్‌పాల్ దేవి. భర్త, అత్తింటి వారి చేతుల్లో దెబ్బలు తింటూ హింసను మౌనంగా భరిస్తోన్న ఆ మహిళ వేదన ఆమెను ఆలోచింపజేసింది. ఈ ఆలోచన ల్లోంచి పుట్టిందే 'గులాబీ గ్యాంగ్'. 'మహిళలే మహిళలకు అండగా నిలబడగలర'న్న సిద్ధాంతాన్ని చాటుతూ మహిళా సాధికారత దిశగా ముందుకు సాగుతోన్న ఈ కమ్యూనిటీ ప్రస్తుతం దేశంలోనే కాదు. ప్రపంచవ్యాప్తంగా పాపులరైంది. ఒక ఇప్పుడు మరో ఘనతను సొంతం చేసుకుందీ మహిళా గ్యాంగ్. మహిళా సాధికారతను చాటేలా వీరు ధరించే గులాబీ రంగు చీరకు తాజాగా అరుదైన గుర్తింపొచ్చింది. త్వరలోనే ఈ చీరను లండన్‌లో ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 'ది డిజైన్‌మ్యూజియం'లో ప్రదర్శించనున్నట్లు ప్రకటించడం విశేషం. ఈ నేపథ్యంలో సంపత్‌పాల్ ప్రారంభించిన ఈ మహిళా కమ్యూనిటీ గురించి కొన్ని విశేషాలు మీకోసం.. !

ఉత్తరప్రదేశ్‌లోని తైరీ అనే గ్రామంలో పుట్టి పెరిగిన సంపత్‌పాల్.. పెళ్లి తర్వాత చిత్రకూట్ జిల్లా రౌలీ అనే గ్రామంలో స్థిరపడింది. అక్కడ పురుషాధిపత్యం ఎక్కువ భర్త, అత్తింటి వారి చేతుల్లో గృహహింస, ఇతర వేధింపులతో సతమతమవుతూ అక్కడి కొందరు మహిళలు నిత్యం నరకం చూస్తుంటారు. ఓసారి ఓ మహిళ ఇలాగే వేధింపులకు గురవడం ప్రత్యక్షంగా చూసింది సంపత్‌పాల్.



**ఆ వేధింపులకు చలించిపోయి...** ఓ భర్త తన భార్యను కనికరం లేకుండా గొడ్డును బాదినట్లు బాదుతున్నాడు. ఆమె వద్దని వేడుకున్నా తన హింసను మాత్రం ఆపట్లేదతను. అయితే మరుసటి రోజు అదే మహిళ మరో ఐదుగురు మహిళతో కలిసి వచ్చి కర్రలతో తన భర్తపై దాడి చేయడంతో ఆమె ధైర్యాన్ని చూసి కంగుతినడం ఆ భర్త వంతైంది. నిజానికి ఆ బాధితు రాలి వెనకున్న ఆ ధైర్యం మరెవరో కాదు సంపత్‌పాల్. చిన్నతనం నుంచి ఆమెలో మహిళాభ్యుదయ భావాలు ఎక్కువ. ఆ మహిళ ఒక్కర్తే కాదు.. తనలాగే చాలామంది ఇలాంటి హింసను మౌనంగా భరిస్తున్నారని తెలుసుకున్న ఆమె. ఇలాంటి మహిళలందరినీ అపర కాళీలుగా మార్చాలనుకుంది. మహిళల అణచివేతకు చరమగీతం పాడుతూ.. వారి హక్కుల్ని పరిరక్షించే గొంతుక కావాలనుకుంది. ఈ ఆలోచనలే ఆమెను 2006లో 'గులాబీ గ్యాంగ్' పేరుతో మహిళా కమ్యూనిటీని ప్రారంభించేలా చేశాయి. ఆపై క్రమంగా పదుల సంఖ్యలో మహిళలు ఈ బృందంలో చేరడంతో నెలల వ్యవధిలోనే ఇది బలమైన మహిళా కమ్యూనిటీ ఎదిగింది.

**స్వీయ రక్షణ విద్యలు ......** 'మహిళలే మహిళలు అండగా నిలబడగలుగుతారు. అన్ని విషయాల్లో వారిని ముందుండి నడిపించగలుగుతారు..' అనే సిద్ధాంతాన్ని నమ్ముతారు సంపత్‌పాల్. ఇదే సూత్రాన్ని తన 'గులాబీ గ్యాంగ్' బృందానికీ వర్తింపజేస్తున్నారామె. ఈ 17 ఏళ్ల వ్యవధిలో తన మహిళా కమ్యూనిటీని దేశంలోని ప్రతి రాష్ట్రానికి విస్తరించడమే కాదు. ఇతర దేశాల్లోనూ ఏర్పాటుచేసి.. అక్కడి మహిళలకూ అండగా నిలుస్తున్నారామె. ఈ క్రమంలో పలు కార్యక్రమాల ద్వారా.. స్వీయ రక్షణ విద్యలతో స్త్రీలతో ధైర్యాన్ని, బలాన్ని నింపడమే కాదు.. మహిళా హక్కుల పైనా వారిలో అవగాహన పెంచుతున్నారు. ప్రస్తుతం ఈ మహిళా కమ్యూనిటీలో సుమారు 11 లక్షలకు పైగా మహిళలు సభ్యులుగా ఉన్నారు. వీరందరికీ ఓ యూనిఫాం కూడా పెట్టారు సంపత్‌పాల్. గులాబీ రంగు చీర, అదే రంగు బ్లౌజ్‌తోపాటు లాఠీ సైజులో ఉన్న ఓ కర్ర కూడా అందిస్తున్నారామె. ఆ బృందంలో భాగమైన మహిళలకు ఈ కర్రతో స్వీయ రక్షణ పాఠాలు కూడా చెబుతున్నారీ డేరింగ్ లేడీ.

**ఆమె ధైర్యానికి మచ్చు తునకలు ...** స్త్రీలపై ఎక్కడ అన్యాయం జరిగినా సహించేది లేదం'టోన్న సంపత్‌పాల్.. తనదాకా వచ్చిన సమస్యల్ని ధైర్యంగా ఎదుర్కొంటుంటారు. ఓసారి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఆమెపై అక్కడి పోలీస్ అధికారి ఒకరు దుర్భాషలాడి దాడి చేయబోయాడు. దాంతో ఆమె తన లాఠీతో అతనికి బుద్ధి చెప్పింది. ఇక మరో సందర్భంలో తన ఊరి రోడ్ల దుస్థితి గురించి ఓ ప్రభుత్వ అధికారిని నిలదీసి.. అత్యవసరంగా వాటిని మరమ్మతు చేయించడంలో కీలక పాత్ర పోషించింది. ఇలా ఆమె తన ధైర్యంగా ఎదుర్కొంటుంటారు. ఓసారి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లిన ఆమెపై అక్కడి పోలీస్ అధికారి ఒకరు దుర్భాషలాడి దాడి చేయబోయాడు. దాంతో ఆమె తన లాఠీతో అతనికి బుద్ధి చెప్పింది. ఇక మరో సందర్భంలో తన ఊరి రోడ్ల దుస్థితి గురించి ఓ ప్రభుత్వ అధికారిని నిలదీసి.. అత్యవసరంగా వాటిని మరమ్మతు చేయించడంలో కీలకపాత్ర పోషించారు. ఇలా ఆమె తన ధైర్యాన్ని ప్రదర్శిస్తూ తోటి మహిళల్లో స్ఫూర్తి నింపిన సంఘటనలు చాలానే ఉన్నాయి. ❑

## చెలి చిట్కా

మసాలా దినుసులను వేయించి పొడిచేసి పెట్టుకుంటే ఎక్కువ రోజులు నిల్వ ఉంటుంది. ❑

# వీటితో గుండెకు చేటు!



వెజ్ అయినా.. నాన్ వెజ్ అయినా ఫ్రై చేసినం అంటే చాలా.. నోరూరిపోతుంది. ఫ్రై టేస్ట్‌నచ్చని వాళ్ల తక్కువమందే ఉంటారు. ఫ్రై మంచిది కాదని చెప్పినా వినకుండా లాగించేస్తుంటారు. రీసెంట్‌గా ఒక స్టడీ 'ఫ్రైడ్ ఫుడ్ తింటే.. గుండెకు ప్రమాదం.. స్ట్రోక్ కూడా రావొచ్చు.' అని వార్నింగ్ ఇచ్చింది. ఫ్రై చేసిన ఫుడ్ తింటే గుండె సమస్యలు వస్తాయని చాలామందికి తెలుసు అయితే, ఇది సాధారణ గుండె సమస్యలతోనే ఆగి పోదట! ఫ్రై చేసిన ఫుడ్ తినడం పెరిగేకొద్దీ.. స్ట్రోక్ వచ్చే చాన్స్ కూడా పెరిగిపోతుందని ఈ స్టడీలో బయటపడింది. మరీ ముఖ్యంగా వెస్టర్న్ ఫుడ్స్ కూడా ఆరోగ్యాన్ని పాడుచేస్తాయని వెల్లడైంది. ఐదు లక్షల మంది గుండె ఆరోగ్యాన్ని, ఫుడ్ హ్యాబిట్స్‌ని రికార్డ్‌చేసి ఈ స్టడీ చేశారు. ఇందులో 36 వేలమందికి హార్ట్ ఎటాక్ లేదా స్ట్రోక్ రిస్క్ పెరిగినట్టు కనుక్కున్నారు. వీళ్లంతా ఫ్రైడ్ ఫుడ్ మోతాదుకు మించి తీసుకునేవాళ్లే అని రిసెర్చర్స్ తేల్చారు. వీళ్లందరి మెడికల్ హిస్టరీని తొమ్మిదిన్నర ఏళ్ల స్టడీ చేసి ఈ నిర్ధారణకు వచ్చారు. 'నేషనల్ నేచురల్ సైన్స్ ఫౌండేషన్ ఆఫ్ చైనా' చేసిన ఈ స్టడీ 'హార్ట్ జర్నల్'లో పబ్లిష్ అయ్యింది.

**ఇవి డేంజర్ ....** ఫ్రై చేసిన ఫుడ్‌లో ఉండే కొవ్వు, ఫ్రై చేయడానికి వాడే వెజిటబుల్ ఆయిల్‌నుంచి హానికరమైన ట్రాన్స్ టీ యాసిడ్స్ రిలీజ్ అవుతాయి. ఇవి గుండెకు పనితీరుపై నెగెటివ్ ఎఫెక్ట్ చూపిస్తాయి. ముఖ్యంగా ఫ్రైడ్ చికెన్, ఫ్రెంచ్ ఫ్రై, ఎక్కువ ఉప్పువాడి ప్రిపేర్ చేసే ఫుడ్స్, షుగర్ స్వీటెడ్ డ్రింక్స్, రెస్టారెంట్‌లో తయారుచేసే ఫాస్ట్ ఫుడ్ డేంజర్ అని ఈ స్టడీ తేల్చి చెప్పింది. ❑

# ముత్యమంత సొగసు ..









బంగారం, వెండి, వజ్రాలు ఎన్నున్నా వాటిల్లో ముత్యాల అందం ప్రత్యేకం. సాధారణంగా ముత్యాలంటే గుండ్రంగా ఉన్నవే గుర్తుకొస్తాయి. కానీ.. ఇప్పుడు ఒక ఆకృతంటూ లేని కేషిపెరల్స్‌కి ఆదరణ పెరుగుతోంది. వీటితో చేసిన ఉంగరాలు, హారాలు, చెవి పోగులపై మగువలు మక్కువ పెంచుకుంటున్నారు.











# పరీక్ష హాల్‌లో..

పరీక్షల సమయంలో ఎప్పటికప్పుడు సమయం చాలా తక్కువగా ఉన్నట్లే అనిపిస్తుంది. ఎవరికైనా అది సహజమే! అందుకే ఒక ఆన్సర్ తర్వాత మరొక ఆన్సర్ వేగంగా రాసుకుంటూ వెళుతుంటారు. ఒక రకంగా అది అవసరం కూడా! కాకపోతే, ఈ క్రమంలో మనసు ఎంతో కొంత ఉద్వేగానికి లోనవుతూ ఉంటుంది. అందువల్ల..



- ఒక ఆన్సర్ రాయడం పూర్తయిన తర్వాత ఒకటి రెండు నిమిషాలు ఖాళీగా ఉండి రిలాక్స్ కావడం అవసరం. అలా ఖాళీగా ఉండడం వల్ల రెండు నిమిషాల సమయం వృథా అవుతుంది కదా అనిపించవచ్చు. కానీ, అలా ఓ రెండు నిమిషాలు ఆగి ఆలోచించడంవల్ల పదింతల లాభం కలుగుతుంది.
- మౌనంగా ఉండే ఆ రెండు నిమిషాలు మనసు పూర్తిగా స్తబ్ధంగా ఉంటుందనేమీ కాదు. ఆ తర్వాత రాయబోయే ప్రశ్నను పరిశీలిస్తూ ఉంటుంది. ఆన్సర్‌లోని అంశాల గురించి మనసు ఆలోచించుకుంటుంది. ఆలోచనా క్రమంలో ఏదైనా తేడా ఉంటే సరిచేసుకుంటుంది.
- ఆ ఒకటి రెండు నిమిషాల విరామంవల్ల కలిగే మరో ప్రయోజనం కూడా ఉంది అదేమిటంటే, అంత బాగా రాయలేని వాటిని స్పష్టంగా గుర్తించి, బాగా రాయగలిగే వాటిని ఎంచుకోవడం ఆ విరామంలో సాధ్యమవుతుంది.
- ఆన్సర్‌కూ ఆన్సర్‌కూ మధ్య తీసుకునే ఆ స్వల్ప విరామంవల్ల మనసు తేలిక పడుతుంది. ఆ తర్వాత రాయబోయే ఆన్సర్‌ను మరింత ప్రభావవంతంగా రాసే శక్తి కలుగుతుంది.
- వీలైతే, ఆ విరామ సమయంలో బలంగా శ్వాస తీసుకుని వదిలితే మరింత మంచిది. అలా చేయడంవల్ల ఒత్తిడి తగ్గి, పరీక్షల్ని మరింత ఉత్సాహంగా రాయగలిగే మనోబలం ఏర్పడుతుంది. ❑

# మహాశివుడి దర్శనం

మహాశివుణ్ణి నేరుగా చూడాలనుకుంటున్నారా? అదెంతో సులభం. భౌమేశ్వరుడు భూమి, ఉదకభవుడు జలం, రుద్రుడు అగ్ని, ఉగ్రుడు, వాయువు, భీముడు ఆకాశం, పశుపతి మనలో ఉండే ఆత్మ, ఈశానుడు సూర్యుడు, మహాదేవుడు చంద్రుడు.



ఈ ఎనిమిదీ శివుడి అష్ట రూపాలు వీటిలో పశుపతిని దర్శించేందుకు మాత్రమే తీవ్ర కృషి అవసరం. మిగిలిన ఏడు రూపాలూ రూపాలూ నిత్యం మనం చూసేవే. ఇక వరాహకల్పం 7వ వైవస్వతంలో శివుడు శ్వేతాచార్యుడిగా, రెండో ద్వాపరాంతంలో సుతారుడనే యోగిగా, మూడో ద్వాపరంలో దమనుడనే రుషిగా జన్మించాడు. అలా సుహోత్రుడు, కంకుడు, లోకాక్షి, దధివాహనుడు, రుషభుడు. ఇలా ఒక్కో ద్వాపరంలో అవతారాలు దాల్చాడు. రానున్న 19 ద్వాపర యుగాల్లో శివుడు వరుసగా తపోధన, అత్రి, బలి, గౌతమ, వేద, శిర, గోకర్ణ, గుహవాసు, శిఖండి, మాలి, అట్టహాసుడు, దారకుడు, లాంగలీశ, శ్వేతయోగి, శూలి, దండి, సహిష్ణు, సోమవర్మ, కులీశ పేర్లతో అవతరించాడు. శివపురాణం ప్రకారమైతే శివుడికి 116 అవతారాలున్నాయి. దేవుళ్లకు ఇన్ని అవతారాలు ఎందుకనే సందేహం కలగొచ్చు. 'ఏకం సత్ విప్రా బహుధా వదంతి' అన్నారు. పరమాత్మ తనను భిన్నమైన రూపాల్లో చూసుకుంటాడు. సర్వజీవుల్లో తనను ప్రతిఫలింప చేసుకుంటాడు. 'సర్వం ఖల్విదం బ్రహ్మ' అన్నారు కదా! అంటే లోకంలో ఉన్నదంతా బ్రహ్మమేనని భావం. ❑



ఆధ్యాత్మికం

# ఎత్తు చెప్పులు బాగున్నా కానీ..

చెప్పులు లేకుండా నడవడం ప్రస్తుత రోజుల్లో అసాధ్యం. అలాగని ఏదో సాదాసీదా రకాల్ని ఎంచుకునే తరం కాదిది. ఎప్పటికప్పుడు వచ్చే కొత్త ట్రెండ్‌లను ఫాలో అవడం మామూలే అయినా.. వాటిల్లో ఎత్తు చెప్పులదే హవా. వీటిని వాడటంలో జాగ్రత్తలు తీసుకోకపోతే ఇబ్బందుల పాలవకతప్పదు. అవేంటంటే..

- ఎత్తు మడమల చెప్పుల ఎంచుకునేటప్పుడు సహజంగా చేసే పొరబాటు సరైన సైజున్నవి తీసుకోకపోవడం,. డిజైను నచ్చిందనో, ట్రెండీగా ఉందనో ఏదో ఒకటి కొనుక్కుంటారు. వయసు, కాలం వంటివి ఆధారంగా పాదాల పరిమాణం మారుతూ ఉండొచ్చు. అలాంటిదేదైనా గమనిస్తే కచ్చితంగా దాన్ని మార్చాల్సిందే. కొనేప్పుడే వాటిని ఓ సారి వేసుకుని సౌకర్యంగా ఉన్నాయో లేదో గమనించుకోండి.
- ఎత్తు చెప్పులు చూడ్డానికి ఎంత బాగున్నా అవి ఎత్తు పెరిగే కొద్దీ వాటి భారం పాదాలపై పడుతుందని మరిచిపోవద్దు. ఒక అంగుళానికి మించి ఉన్నవాటి జోలికిపోక పోవడమే మంచిది.
- ఎత్తుమడమల చెప్పుల్ని తరచూ వాడుతుంటే.. అవి పాదం సహజ ఆకృతిని మార్చేప్రమాదం ఉంది. అలానే శరీర బరువుని పాదాలు సరిగా బ్యాలెన్స్ చేసుకోలేకపోవడం వల్ల వెన్నెముక కింది భాగంలో ఒత్తిడి పెరుగుతుంది. మోకాళ్ల నొప్పులు మొదలవుతాయి.

వీలైనంతవరకూ పాయింట్ హీల్స్ రకాలు కాకుండా.. పాదం బరువుని సమానంగా ఆన్చుకునేలా.. వెడ్జెస్ తరహావీ ఎంచుకుంటే మేలు.

- హైహీల్స్‌ను ఇరవై నిమిషాలకు మించి వేసుకోకూడదు ముఖ్యంగా గర్భిణులు వాడకూడదు. పద్దెనిమిదేళ్ల కంటే తక్కువ ఉన్నవారు వీటికి దూరంగా ఉండాలి. రోజంతా వాటితో ఉండాల్సి వచ్చినప్పు ఏ మాత్రం అవకాశం ఉన్నా.. వాటిని వదిలి పాదాలను ముందుకు వంచడం, మడమ గుండ్రంగా తిప్పడం చేయండి. ❑



## చదువులో విశ్రాంతి అవసరమే !

అదే పనిగా చదివితే పాఠాలు గుర్తుండిపోతాయి. అనుకుంటే పొరపాటు. చదువుతో వేడెక్కే బుర్రకు మధ్యలో విశ్రాంతి ఇస్తూ ఉండాలి. వీలైతే కొంత వినోదాన్నీ అందించాలి. ఇందుకోసం...

**సరదాగా :** పరీక్ష టైమ్‌టేబుల్‌లో కూడా స్టడీ బ్రేక్స్ ఉంటూ ఉంటాయి. అలాంటప్పుడు స్టడీ అవర్స్‌లో కూడా బ్రేక్స్‌లేకపోతే ఎలా? కాబట్టి బ్రేక్‌లో భాగంగా స్నేహితులతో కలిసి సరదాగా డిన్నర్‌కు వెళ్లవచ్చు. పరీక్షల ఒత్తిడి నుంచి మనసును మళ్లించే సరదా కబుర్లలో మునిగితేలవచ్చు.

**వ్యాయామం :** పరీక్ష రాస్తున్నంత మాత్రాన వ్యాయామం మానుకోనవసరం లేదు. మనసు హుషారుగా ఉండాలంటే శరీరం కూడా చలాకీగా ఉండాలి. కాబట్టి జీమ్‌కు వెళ్లే తీరిక లేకపోతే, కనీసం పరుగు, నడకలను ఆశ్రయించాలి. ఇష్టమైన టేబుల్ టెన్నిస్, బాడ్మింటన్ ఆటలు ఆడాలి.

**హాట్ చాక్లెట్ :** చాక్లెట్ ఫ్లేవర్ మెదడును చురుగ్గా పనిచేయిస్తుంది. కాబట్టి అరుదుగా అయినా, వేడి వేడి చాక్లెట్ డ్రింక్ తాగుతూ ఉండాలి. ❑

# 'భోళాశంకర్' లేటెస్ట్ అప్‌డేట్

టాలీవుడ్ లెజండరీ హీరో మెగాస్టార్ చిరంజీవి హీరోగా తమన్నా హీరోయిన్‌గా నటిస్తున్నతాజా చిత్రం 'భోళాశంకర్'. ఈచిత్రంలో కీర్తి సురేష్ మెగాస్టార్‌కు సోదరిగా నటిస్తోంది.. ఈచిత్రం షూటింగ్ దర్శకుడు మోహర్ రమేష్ ఫుల్‌స్వింగ్‌లో కంటిన్యూ చేస్తున్నారు. తాజాగా కీలక సాంగ్స్ ను కూడ యూనిట్ కంప్లీట్ చేసింది. తాజాగా మేకర్స్ ఓ సాలిడ్ అప్‌డేట్‌ను అందించారు..




ప్రస్తుతం ఓ ఇంట్రెస్టింగ్ స్టైలిష్ యాక్షన్ సీక్వెన్స్‌ను తెరకెక్కిస్తున్నట్టు తెలిపారు. ఈ సీక్వెన్స్‌ను ప్రముఖ ఫైట్‌మాస్టర్స్ రామ్‌లక్ష్మణ్ మాస్టర్స్ సారథ్యంలో ప్లాన్ చేస్తున్నట్టు తెలిపారు. అంతేకాదు దీనికి సంబంధించి దర్శకుడు, ఫైట్ మాస్టర్స్ ఓ వీడియోను రిలీజ్ చేశారు. ఆగస్టు 11న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు తీసుకురావటానికి సన్నాహాలు చేస్తున్నారు.

# టాటా ఐపిఎల్ 2023 కోసం 'నటసింహ'తో స్టార్ స్పోర్ట్స్ అసోసియేట్

టాటా ఐపిఎల్2023ని టివిలో ప్రసారం చేసేందుకు హక్కులు కలిగిన స్టార్‌స్పోర్ట్స్ క్రికెట్ అభిమానులకు వినోదాన్ని అందించేందుకు స్టార్ హీరో నందమూరి బాలకృష్ణతో భాగస్వామ్యమైంది.. ఎపి, తెలంగాణ వంటి కీలక మార్కెట్లలో క్రికెట్‌ను మరింతగా జనాల్లోకి తీసుకెళ్లంతోపాటు




క్రీడలపట్ల ప్రజాదరణ పెంచుకోవటానికి స్టార్‌స్పోర్ట్స్ చేస్తున్న ప్రయత్నంలో ఈ అసోసియేషన్ ఒక భాగం.. దాదాపు 50 ఏళ్ల తన సినీ ప్రస్థానం ఉన్న బాలకృష్ణకు క్రికెట్ అంటే అభిమానం.. కాగా క్రీడలను, వినోదాన్ని మిక్స్ చేసి ఇన్‌క్రెడిబుల్ యాక్షన్, ఆట అన్‌స్టాపబుల్ ద్వారా స్టార్‌స్పోర్ట్స్ ప్రేక్షకులకు సరికొత్త స్థాయిలో వినోదాన్ని అందించనుంది.. ఇండియాలో అత్యధికంగా వీక్షిస్తున్న

# పదేళ్లకోసారి ఇలాంటి సినిమాలు వస్తాయి

నటుడు ఆదిత్య ఓం గురించి సినీ ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు.. లాహిరి లాహిరి లాహిరి సినిమాతో సినీఎంట్రీ ఇచ్చిన ఆయన ఆ తర్వాత పలు తెలుగు,తమిళ, హిందీ చిత్రాల్లో నటించి హీరోగా, విలన్‌గా తనమార్క్ చూపించారు. 2018లో మాసాబ్ అనే హిందీ చిత్రానికి దర్శకత్వం కూడ వహించారు. తనలోని మరో టాలెంట్‌ను బయటపెట్టారు. తాజాగా రెండు ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ఉత్తమ నటుడిగా అవార్డు అందుకున్నారు. ఇపుడు హీరోగా ఓపెన్ ఫీల్డ్ మీడియా పతాకంపై డాక్టర్ శ్రీపెతకంశెట్టి సతీష్‌కుమార్ నిర్మాతగా ఆడారి మూర్తి సాయి దర్శకత్వంలో తెరకెక్కిన 'దహనం' చిత్రం ఈనెల 31న విడుదలకానుంది. ఈసందర్భంగా టీజర్‌ను



విడుదల చేశారు.. ఆదిత్య ఓం చెప్పే డైలాగ్‌తో ట్రైలర్అద్భుతంగా ఉంది.. బైరాగి, పూజారి, ఊరి పెద్ద చుట్టూ జరిగే కథ ఈచిత్రం కథాంశమని ట్రైలర్ చెబుతోంది.. కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు వైవిఎస్ చౌదరి మాట్లాడుతూ, ఆదిత్య ఓ నిర్మాతలకు అనుగుణంగా నటిస్తాడని, ఈ పోస్టర్‌ను చూస్తుంటే కళ్లు, కంటిబొమ్మల్లోనూ సంఘర్షణను చూపించారని అన్నారు.. ఎంతో అంకితభావంతో ఆయన పనిచేస్తారని అన్నారు. అందరూ అద్భుతంగా నటించారన్నారు. ఈ చిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.. ఆదిత్య ఓం మాట్లాడుతూ, ప్రతి శుక్రవారం సినిమాలు వస్తాయని, కానీ దహనం లాంటి సినిమాను ఏ పదేళ్లకోఒకసారి చూస్తుంటామని అన్నారు. దర్శక, నిర్మాతలకు థాంక్స్ అన్నారు.. ఇది కమర్షియల్ సినిమా కాదని, ప్యాషన్‌తో తీసిన ప్రాజెక్టు అని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు ఆడారి మూర్తి, నిర్మాత డాక్టర్ శ్రీపెతకంశెట్టి సతీష్‌కుమార్, ప్రసన్నకుమార్, డిస్ట్రిబ్యూటర్ ఆదినారాయణ,మాదాల రవి, తమ్మారెడ్డి భరద్వాజ, దామోదర ప్రసాద్, ఎఫ్‌డిసి ఛైర్మన్ అనిల్ కుర్మాచలం, జూపూడి ప్రభాకరరావు తదితరులు ప్రసంగించారు.

# 'పోలీస్ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్'

మంత్ర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై హీరో రక్షిత్ అట్లూరి, గొల్లపాటి నాగేశ్వరరావు దర్శకత్వంలో విశ్వేశ్వరశర్మ, రాజరాయ్‌లు నిర్మిస్తున్న చిత్రం పోలీస్ స్టేషన్ ప్రైవేట్ లిమిటెడ్.. చిత్రం పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లోని రామానాయుడు స్టూడియోస్‌లో జరిగాయి. ఈసినిమా తొలి సన్నివేశానికి కార్తికేయ డైరెక్టర్ చందు మొండేటి క్లాప్ ఇచ్చారు. ప్రముఖ నిర్మాత ప్రసన్నకుమార్ కెమెరా స్విచ్చాన్ చేశాను.. పూజా కార్యక్రమాల అనంతరం యూనిట్‌మీడియాతో మాట్లాడింది.. చిత్ర దర్శకుడు నాగేశ్వర



రావు మాట్లాడుతూ, ఈసినిమా కథ చాలా కొత్తగా ఉంటుందన్నారు. ఇలాంటి కథతో ఏసినిమా రాలేదన్నారు. కొత్త కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న సస్పెన్స్ యాక్షన్‌డ్రామా అననఆనరు. పోలీసు నేపథ్యంలో ఈసినిమా ఉంటుం దన్నారు. ఏప్రిల్ 15 నుంచి ఈసినిమా రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం అవుతుందని అన్నారు. హీరో రక్షిత్ మాట్లాడుతూ, డిఫరెంట్‌కాన్సెప్ట్‌తో వస్తున్న చిత్రమన్నారు. ఈ మూవీ అన్నివర్గాల వారిని అలరిస్తుందనే నమ్మకం ఉందన్నారు.. ఒక మంచి టీమ్‌తో కలిసి చేస్తున్న చిత్రమన్నారు. నిర్మాత విశేశ్వరశర్మ మాట్లాడుతూ, మా డైరెక్టర్ ఒక కొత్త కాన్సెప్ట్‌తో కథాంశంతో ఈచిత్రాన్ని నిర్మిస్తున్నట్టు తెలిపారు. కథ చాలా బాగుంటుందని అన్నారు. త్వరలో మరిన్ని వివరాలు తెలియజేస్తామన్నారు.. యుఅండ్ఐ అధినేత పద్మనాభరెడ్డి తదితరులు మాట్లాడారు.




## మహేష్‌బాబు-త్రివిక్రమ్ హ్యాట్రిక్ కాంబో

# అసలుసిసలైన సంక్రాంతి మూవీగా ..

సూపర్‌స్టార్ మహేష్‌బాబుతో ప్రముఖ దర్శకుడు త్రివిక్రమ్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో గతంలో 'అతడు', 'ఖలేజా' వంటి క్లాసిక్ హిట్స్ సంగతి తెలిసిందే.. ఇపుడు వీరిద్దరి కలయికలో రాబోతున్న హ్యాట్రిక్ మూవీ 'ఎస్ఎస్ఎంబి 28' (వర్కింగ్ టైటిల్).. ప్రముఖ నిర్మాణ సంస్థ హారిక అండ్ హాసిని క్రియేషన్స్ బ్యానర్‌లో ఎస్.రాధాకృష్ణ (చినబాబు) భారీ బడ్జెట్‌తో ప్రతిష్టాత్మకంగా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈచిత్రంలో పూజాహెగ్డే, శ్రీలీల హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఈచిత్రం ప్రకటించినటప్పటి నుంచి ప్రేక్షకుల్లో భారీ అంచనాలు ఏర్పాడ్డాయి.. ప్రస్తుతం చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది.. తాజాగా ఈచిత్రం కొత్త విడుదల తేదీని మేకర్స్ అనౌన్స్‌చేశారు.. ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్న ఈచిత్రం సంక్రాంతికానుకగా 2024 జనవరి 13న ప్రపంచ వ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల చేయబోతున్నట్టు తెలుపుతూ యూనిట్ ఆదివారం సాయంత్రం ఓకొత్త పోస్టర్‌ను విడుదల చేసింది.. సూపర్‌స్టార్ సరికొత్త మాస్ అవతార్‌లో జనవరి 13, 2024 నుంచి ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో అలరించనున్నారు..అంటూ మేకర్స్ విడుదలచేసిన పోస్టర్ అసలు సిసలైన సంక్రాంతి సినిమాను తలపిస్తూ విశేషంగా ఆకట్టుకుంటోంది. పోస్టర్‌ను చూస్తుంటే ఇది మిర్చి యార్డులో జరిగే యాక్షన్ సన్నివేశమని తెలుస్తోంది.. మిర్చియార్డులో కొందరికి బుద్ధిచెప్పి.. కళ్లద్దాలు, నోట్లో సిగరెట్‌తో గుంటూరు మిర్చి ఘాటుని తలపిస్తూ స్టైల్‌గా నడిచొస్తున్న మహేష్ బాబు మాస్‌లుక్ ఆకట్టుకుంటోంది.. తమన్ ఈచిత్రానికి సంగీతం అందిస్తున్నారు.




న్యూ ఫొటో లుక్: తమన్నా భాటియా

# భోజ్‌పురి నటి హోటల్ గదిలో ఆత్మహత్య



భోజ్‌పురి నటి ఆకాంక్ష దుబే ఆత్మహత్యకు పాల్పడింది.. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో ఓ హోటల్‌లో ఆమె ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది పోలీసులు అనుమానాస్పద మృతిగా కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. రాత్రి షూటింగ్ ముగించుకుని ఆమె హోటల్‌కు చేరుకుందని సిబ్బంది తెలిపారు. అయితే ఆకాంక్ష మరణానికి కొన్ని గంటల ముందు ఓ వీడియో సాంగ్ స్వయంగా తనే సోషల్ మీడి యాలో షేర్ చేసింది.. ఆకాంక్ష సింగ్ 1997 అక్టోబర్ 21న యుపిలోని మీర్జాపూర్‌లో జన్మిం చింది.. సోషల్‌మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈమెకు డ్యాన్స్‌ఎంతో ఇష్టం.. ఇన్‌స్టాలోరీల్స్ చేసేవారామె. ఇన్‌స్టాలో ఆమెకు దాదాపు 17 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.

# 'శాకుంతలం' 3డీ ట్రైలర్ లాంచ్ డేట్




స్టార్ హీరోయిన్ సమంత రూత్‌ప్రభు ప్రధానపాత్రలో నటిస్తున్న చిత్రం 'శాకుంతలం' గుణశేఖర్ ఈచిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈచిత్రంపై ఇప్పటికే సర్వత్రా ఆసక్తి నెలకొంది.. ఈచిత్రం నుంచి విడుదలైన ప్రచార చిత్రాలకు ప్రేక్షకుల నుంచి అనూహ్య స్పందన వచ్చింది.. తాజాగా ఈచిత్రానికి సంబంధించి 3డి ట్రైలర్ రిలీజ్ డేట్‌పై మేకర్స్ క్లారిటీ ఇచ్చారు. ఈట్రైలర్‌లాంచ్ ఈవెంట్ తేదీ, ప్రదేశాన్ని ఫిక్స్‌చేశారు. మార్చి 28న సాయంత్రం 5 గంటలకు హైదరాబాద్‌లలోని ప్రసాద్ ఐమ్యాక్స్‌లో రిలీజ్ చేయనున్నారు.. దేవ్ మోహన్ కీలకపాత్రలో నటించారు. ఈచిత్రాన్ని గుణ టీం వర్క్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మింస్తున్నారు. మెలోడీ బ్రహ్మ మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈచిత్రం ఏప్రిల్ 14న వరల్డ్‌వైడ్‌గా థియేటర్లలో విడుదల కానుంది.

# షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేసిన పవర్‌స్టార్

పవర్‌స్టార్ పవన్‌కళ్యాణ్, సాయిధరమ్‌తేజ్ తొలిసారిగా కీలక పాత్రల్లో కలిసి నటిస్తున్న తాజా చిత్రం ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది.. సముథ్రఖని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీ తమిళంలో మంచి విజయం అందుకున్న 'వినోదయ సిత్తం'కు ఇది తెలుగు రీమేక్ చిత్రం.. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంస్థ నిర్మిస్తోంది.. ఈచిత్రం లో కేతిక శర్మ, రోహిణి, బ్రహ్మానందం, తనికెళ్ల భరణి, సుబ్బరాజు, ప్రియా ప్రకాష్ వారియర్,రాజా చెంబోలు ఇతరపాత్రల్లో నటిస్తు



న్నారు. తాజాగా టాలీవుడ్ సమా చారం ప్రకారం ఈమూవీలో ఆదివారంతో పవన్‌కల్యాణ్ తన పార్ట్ షూటింగ్‌ను కంప్లీట్ చేసినట్టు తెలిసింది.. ఈ చిత్రం కోసం ఏకంగా 22 రోజులు డేట్స్ కేటాయించారని తెలిసింది.. ఇదిలా ఉండగా పవన్‌కి దర్శకుడు సముద్రఖని ఒక సన్నివేశం విషయమై సూచనలిస్తున్న ఫొటో ప్రస్తుతం సోషల్‌మీడియాలో వైరల్ అవుతోంది. ఈచిత్రానికి తమన్ సంగీతం అందిస్తున్నారు. జూలై 28న ఈచిత్రం గ్రాండ్‌గా విడుదలకానుంది.

# కిరణ్ అబ్బవరం 'మీటర్' ట్రైలర్ డేట్ ఫిక్స్

యంగ్ అండ్ ప్రామిసింగ్ హీరో కిరణ్ అబ్బవరం 'వినరో భాగ్యము విష్ణు కథ' మూవీతో తన కెరీర్‌లో బిగ్గెస్ట్ హిట్ అందుకున్నారు.. ఇపుడు ఓ మాస్ ఎంటర్‌టైనర్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ఆ చిత్రమే 'మీటర్'.. ఈచిత్రాన్ని దర్శకుడు రమేష్ కాదూరి



తెరకెక్కిం చారు.. కోలీవుడ్ యంగ్ హీరోయిన్ అతుల్య రవి నటిస్తోంది.. అలాగే ఆమె ఈ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వనుంది. ఈసినిమాపై సాలిడ్ అప్‌డేట్ వచ్చింది. ఈచిత్రానికి సంబం ధించిన ట్రైలర్‌ను ఈనెల 29న రిలీజ్ చేస్తున్నట్టు మేకర్స్ తెలిపారు. ఆల్‌రెడీ టీజర్‌తో సరికొత్త మాస్ టోన్ చూపించిన మేకర్స్ ఇపుడు ట్రైలర్‌తో ప్రేక్షకులకు ట్రీట్ ఇవ్వనున్నారు. సాయికార్తీక్ సంగీతం అందిస్తున్నారు. క్లాప్ ఎంటర్‌టైన్‌మెంట్స్ నిర్మాణం వహిస్తోంది.. ఈచిత్రాన్నిమైత్రీ మూవీ మేకర్స్ సమర్పణలో ఏప్రిల్ 7న ప్రేక్షకుల ముందుకు

# 'మేమ్ ఫేమస్' టీజర్

లహరి ఫిల్మ్స్,చాయ్‌బిస్కెట్ ఫిల్మ్స్ కలిసి నిర్మిస్తున్న మరో ఆసక్తికరమైన చిత్రం మేమ్ ఫేమస్.. ఇటీవల ఫస్ట్‌లుక్ విడుదలైంది.. సుమంత్ ప్రభాస్ ప్రధానపాత్రలో నటిస్తున్నారు. అంతేకాదు దర్శకత్వం వహిస్తున్నారు. మణి ఏగుర్ల, మౌర్య చౌదరి, సార్య, సిరి రాసి ఇతర పాత్రల్లో నటిస్తున్నారు. అనురాగ్‌రెడ్డి, శరత్, చంద్రు మనోహరన్ కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు.. తెలంగాణ మంత్రి మల్లారెడ్డిముఖ్యఅతిథిగా పాల్గొని టీజర్‌ను విడుదల చేశారు. ఒక గ్రామంలోని ముగ్గురు




నిర్లక్ష్యపు స్నేహితులు తమ తల్లిదండ్రులు తిడుతున్నప్పటికీ జీవితాన్ని పూర్తిగా ఆస్వాది స్తుంటారు.. ఆ ముగ్గురూ ఫేమస్ పదాన్ని తరచుగా వాడుతుంటారు. వారు ఫేమస్ కాదు ఫేమస్ చేయమని చెబుతుంటారు.. టార్న్ జీన్స్ ఎపిసోడ్ 13వ రోజు వేడుక, ఒక ఫంక్షన్‌లో ఫొటో గ్రాఫ్‌లకు ఫోజులివ్వటంతో టీజర్‌లోని వినోద్మాతకంగా ఉన్నాయి.. మేమ్ ఫేమస్ నాన్‌స్టాప్ హిలేరియస్ ఎంటర్‌టైనర్‌గా ఉండబోతోందనితెలుస్తోంది. సుమంత్ ప్రభాస్, మణిఏగుర్ల, మౌర్య చౌదరి స్నేహితులుగా నవ్వులు పూయించారు. సినిమాకు దర్శకత్వం వహించిన సుమంత్ ప్రభాస్ వినోదానికి తగినంత స్కోప్ ఉన్న సబ్జెక్టును ఎంచుకున్నారు. శ్యామ్ దూపాటి సినిమాటోగ్రఫీ అందించారు.. మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ, ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరు కుంటున్నానని అన్నారు. కష్టపడితే ఆటోమేటిక్‌గా ఫేమస్ అవుతారని అన్నారు.. ట్రైలర్ అద్భుతంగా ఉందన్నారు. కార్యక్రమంలో సుహాస్, సుమంత్ ప్రభాస్, అనురాగ్, శరత్, చంద్రు మనోహర్ మాట్లాడారు. ఈచిత్రాన్ని జూన్ 2న ప్రపంచ వ్యాప్తంగా విడుదల చేయనున్నట్టు మేకర్స్ తెలిపారు.

# సూరత్ కోర్టులో రాహుల్ లాయర్ ఎవరు?



**న్యూఢిల్లీ, మార్చి 26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వం రద్దు అంశం ఇపుడు దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. మోదీ అనే ఇంటిపేరు పై ఆయన చేసిన వ్యాఖ్యల కారణంగా నమోదైన పరువు నష్టం కేసులో సూరత్ కోర్టు జైలుశిక్ష విధించిన విషయం తెలిసిందే. ఈ కేసును నాలుగేళ్లుగా రాహుల్ తరఫున వాదించిన లాయర్ ఎవరు? అనే అంశం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. సూరత్ కోర్టులో రాహుల్ తరఫున వాదించిన లాయర్ పేరు కిరిట్ పాన్‌వాలా. ఆ నగరంలో పేరుమోసిన క్రిమినల్ లాయర్లలో ఆయన కూడా ఒకరు. ఆయన వాదించిన కేసుల్లో విజయం సాధించినవే ఎక్కువ. 1953లో జన్మించిన పాన్‌వాలా 1976లో ఎల్‌ఎల్‌బి పూర్తి చేసి 1978 నాటికి న్యాయవిద్యలో మాస్టర్స్ చేశారు. దాదాపు 45 సంవత్సరాలకు పైగా ఆయన న్యాయవాద వృత్తిలో ఉండి 1600 కేసులను వాదించారు. అంతేకాదు పాన్‌వాలా సూరత్‌లోని నవయుగ్ కామర్స్ కళాశాల, నవయుగ్ న్యాయవిద్య కళాశాల, విటి చోక్సీ లా కాలేజ్‌లో అధ్యాపకుడిగా పనిచేస్తున్నారు. ఆయన సత్యమేవ జయతే అనే పుస్తకం కూడా రాశారు. అంతేకాదు నర్మదా తీరా వారీ జాతా పాసే' చిత్రాన్ని నిర్మించారు. దీనికి చాలా అవార్డులు వచ్చాయి. 2019 మార్చి 5వ తేదీన రాహుల్‌పై బిజెపి నేత పూర్ణేష్ మోదీ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. నాటి నుంచి ఆ కేసులో తీర్పు వచ్చే వరకు కిరిట్ పాన్‌వాలానే రాహుల్ తరఫున వాదనలు వినిపించారు. ఈ కేసుకు సంబంధించి రాహుల్ మూడు సార్లు కోర్టుకు హాజరయ్యారు. 2021 అక్టోబర్‌లో చివరిసారిగా తాను నిర్దోషినని వాంగ్మూలం ఇచ్చారు. మరోవైపు ప్రతివాదులు రాహుల్ వివాదాస్పద ప్రసంగం కాపీని సిడి, పెన్‌డ్రైవ్ రూపంలో న్యాయస్థానానికి సమర్పించి రాహుల్ మోదీ అనే ఇంటిపేరును కించపరిచినట్లు ఆరోపించారు. ఈ కేసులో రాహుల్‌ను దోషిగా తేల్చి న్యాయస్థానం శిక్షను విధించింది.

# రన్‌వే చివర కూలిపోయిన కోస్ట్‌గార్డ్ ట్రైనీ హెలికాప్టర్



**కోచి, మార్చి 26:** కోస్ట్‌గార్డ్‌కు చెందిన హెలికాప్టర్ ఒకటి రన్‌వేపైనే కుప్ప కూలింది. నెడుంబస్సేరిలోని కోచి ఎయిర్‌పోర్టు సమీపంలోనే శిక్షణ హెలికాప్టర్ కూలిపోయినట్లు అధికారులు గుర్తించి హుటాహుటిన అక్కడకు వెళ్లారు. తేలికపాటి అధునిక హెలికాప్టర్ ధృవ్ ముగ్గురు ట్రైనీ పైలెట్లను తీసుకువెళుతూ రన్‌వే చివరి ప్రాంతంలో కూలిపోయిందని ప్రాథమిక సమాచారం. ఒకరికి తీవ్ర గాయాలు కాగా మరో ఇద్దరు పైలట్లు ఎలాంటి గాయాలు లేకుండా తప్పించుకోగలిగారు. మధ్యాహ్నం 12.24 గంటలకు ఈ ప్రమాదం జరిగిందని దీనితో కార్యకలాపాలను రెండు గంటలపాటు నిలిపివేసారు. రన్‌వే నుంచి కూలిన హెలికాప్టర్‌ను తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు. విమానాల కోసం రన్‌వేను తిరిగి ప్రారంభించేముందు సమగ్ర తనిఖీ చేయాల్సి ఉందని ఎయిర్‌పోర్టు అధికారులు చెప్పారు. ముగ్గురు పైలెట్లలో ఒకరికి చేయి విరిగినట్లు తెలుస్తోంది.వెంటనే సమీపం లోని ఎయిర్‌ఫోర్స్ ఆసుపత్రికి తరలించారు. మిగిలిన ఇద్దరికీ ఎలాంటి గాయా లు కాలేదు. కాగా హెలికాప్టర్‌ప్రమాదంలో ఎలాంటి మంటలు కూడా రాలేదని కోస్ట్ గార్డ్‌ప్రకటించింది. రెండు గంటల తర్వాత మళ్లీ మామూలుగా కార్యకలాపాలన్నీ ప్రారంభం అవుతాయని వివరించారు.



# భోజ్‌పురి నటి ఆకాంక్ష ఆత్మహత్య

**వారణాసి, మార్చి 26:** భోజ్‌పురి భాషలో పలు యాడ్‌లకు మోడల్‌గాను నటించి తర్వాత నటిగా పలు చిత్రాల్లోనటించిన ఆకాంక్ష దూబె వారణాసిలోని ఒక హోటల్‌లో మృతిచెంది ఉండటాన్ని పోలీసులు గుర్తించారు. 25 ఏళ్ల ఈ నటి ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమికంగా పోలీసులు గుర్తించారు. ఆమె మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం తరలించామని తెలిపారు. నివేదిక అందిన తర్వాత మరింత సమగ్ర సమాచారం తెలుస్తుందని, ఆమె మరణానికి మూలకారణం తెలుస్తుందని సీనియర్‌పోలీస్ అధికారి తెలిపారు. హోటల్ గదిలో వేలాడుతూ కనిపించిందని దీనితో హోటల్ సిబ్బందిపోలీసులకు సమాచారం అందించారు. భోజ్‌పురి సినిమా, మ్యూజిక్ ఆల్బమ్స్, అనేక చిత్రాల్లో నటించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆకాంక్షకు మంచి ఫాలోయింగ్ ఉంది. ఆమె రూపొందించిన వీడియోలు కూడా మంచి ప్రాచుర్యం పొందాయి.

# ప్రపంచదేశాల్లో 68.33 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

## 68.26 లక్షలకు చేరుకున్న మరణాలు

**జెనీవా, మార్చి 26:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు మళ్లీపెరుగుతున్నాయి. వివిధరకాల వేరియంట్లతో ప్రజలు మరింతగా భయపడుతున్నారు. వీటికితోడు ఇన్ఫ్లుయెంజా కేసులు కూడా భారీగా నమోదవుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా ఆదివారం నాటికి 68.33 కోట్లమందికి వైరస్‌సోకి 68.26 లక్షలమందిచనిపోయారు. మరో 40,090 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.62కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.02 కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.76 కోట్లమందికి కరోనాసోకితే 20.28 లక్షలమందిచనిపోయారు. మరో 6444 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.32 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.80 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.55 కోట్లకుపైగా కేసులుంటే వాటిలో 16.20 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 7314 కేసులపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 12.10 కోట్లకుపైగా నమోదుకాగా మరో 28.77లక్షలమందిపరిస్థితి ఇప్పటికీ విషమంగానే ఉంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.51 కోట్లకుపైగా కేసులునమోదుకాగా 15.40 లక్షలమరణాలుసంభవించాయి. మరో 15,549 కేసుల్లో పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.97 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.38 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.82 కోట్లకుపైగా కేసులుంటే వాటిలో 13.52 లక్షల మరణాలు నమోదయ్యాయి. మరో 10,172 కేసులు ఆసుపత్రుల్లో విషమపరిస్థితుల్లో ఉన్నట్లు తేలింది. రికవరీలు 6.63కోట్లకుపైగా ఉంటే మరో 5,22,617 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కేసులునమోదుకాగా వారిలో 2,58,645 మందిచనిపోయారు. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,69,781మందిపరిస్థితి విషమంగా ఉంది.

# బిఎంసి ఎన్నికల్లో థాకరేను చిక్కుల్లోకి నెట్టాలని బిజెపి

## బిఎంసి కాగ్ నివేదికను ప్రవేశపెట్టిన ఆర్థిక మంత్రి ఫడ్నవిస్



**ముంబయి:మార్చి 26:** బృహన్‌ముంబయి ఎన్నికలు సమీపిస్తుండటంతో శివసేన థాకరే వర్గాన్ని ఇరుకునపెట్టేందుకు మహారాష్ట్ర మున్సిపాలిటీ కాగ్‌నివేదికను అసెంబ్లీలోపెట్టేశారు. బిఎంసిలో తొమ్మిది విభాగాలు 12,023 కోట్ల రూపాయలపనులకు సంబంధించిన టెండర్లలో అవకతవకలు జరిగాయన్న నివేదికను ఇపుడు అసెంబ్లీలో డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ ప్రవేశపెట్టారు. ఆర్థికమంత్రి కూడా అయిన ఫడ్నవిస్ కాగ్‌నివేదిక కేవలం ట్రైలర్‌మాత్రమేనని, ఈ నివేదికల్లోని అంశాలనుచూస్తే అవినీతి భారీ ఎత్తున కొనసాగిందని తెలుస్తున్నట్లు పేర్కొన్నారు. బిఎంసిలో స్వార్థపూరిత ఉద్దేశ్యంతోనే వీటిని కొనసాగించారన్నారు. కరోనాకు ముందున్న వర్క్ ఆర్డర్లు, ప్రాజెక్టులనే కాగ్ ఆడిట్‌చేసిందని, 2019 నవంబరునుంచి 2022 జూన్‌వరకూ ఆడిట్‌నివేదికలు అందించిందని తెలిపారు. శాసనసభలో వీటిని ప్రవేశపెట్టిసభ్యుల డిమాండ్‌మేరకు ఈ ఆడిట్‌లో ప్రస్తావించిన కొన్ని అవినీతి అంశాలపై చర్చించడం జరుగుతుందన్నారు. ఆ తర్వాతనే ఈ నివేదికను పరిశీలన కమిటీకి పంపిస్తామని, ఆ తర్వాతమళ్లీ సభకు వస్తుందన్నారు. బిఎంసి అనూహ్యంగా 20 పనులను 214.48 కోట్లవిలువైనవాటిని ఎలాంటి టెండర్లు లేకుండానే కేటాయించినట్లుతెలుస్తోంది, రెండు శాఖలకు సంబంధించి ఈపనులకు టెండర్లే లేవని వెల్లడించారు. విజిలెన్స్ మార్గదర్శకాలను కూడా ఉల్లంఘించి కొనుగోళ్లు జరిగాయని ఆయన అన్నారు. 64 పనుల్లో కాంట్రాక్టు ఒప్పందాలుకూడా లేవని వీటి విలువ 4755.94 కోట్లవరకు ఉన్నట్లు తెలిపారు. బిఎంసిలోని ఐదు శాఖల్లో ఈ అవకతవకలు జరిగాయన్నారు. బిఎంసి టెండరింగ్ విధానంలో పారదర్శకత లోపించిందని, అన్నిశాఖల్లోను ఇదే తంతుగా సాగిందని కాగ్ ఎత్తిచూపించిందని ఫడ్నవిస్ వెల్లడించారు. అవకతవకలు జరిగిన బిఎంసి ఈ కాంట్రాక్టర్లపై ఎలాంటిచర్యలు తీసుకోలేదని 13 పనుల్లో 3355.57 కోట్ల విలువైన పనులు థర్డ్‌పార్టీ ఆడిట్లు లేకుండానే పనులు పూర్తిచేసారని, క్వాలిటీ, క్వాంటిటీ తనిఖీలు లేవని అన్నారు. ఈపనులపై దర్యాప్తు విచారణ జరిపించాలా వద్దా ఏ సంస్థద్వారా దర్యాప్తుజరిపించాలన్న అంశంపై ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండేతో చర్చిస్తామని అన్నారు. బిఎంసికి ఎన్నికలు ఏసమయంలోనైనా ప్రకటిస్తారని అందుకే ముందుగా బిజెపి ఉద్ధవ్‌థాకరేను చిక్కుల్లోపెట్టేందుకు కాగ్‌రిపోర్టు అస్త్రాన్ని వినియోగించిందని రాజకీయ పరిశీలకులు చెపుతున్నారు. ఇడి వంటికేంద్ర సంస్థలతో దర్యాప్తుజరిపిస్తామని ఇప్పటినుంచే బెదిరిస్తోందని థాకరే వర్గీయులు చెపుతున్నారు. అయితే ఆనాడు స్థాయిసంఘంలో ఉన్న సభ్యులు, స్థాయీ సంఘం కమిటీ ఛైర్మన్, కీలక కార్పొరేటర్లు మొత్తంగా ఇపుడు మహారాష్ట్ర సిఎం ఏక్‌నాథ్‌సిండే ఆధ్వర్యంలోని శివసేన శిబిరంలో ఉన్నారు. దీనితో ఇపుడు బిఎంసి ఆడిట్‌నివేదికపై ఫడ్నవిస్ ఏవిధంగా ముందుకువెళతారన్నది వేచి చూడాలి.

# ముస్లిం రిజర్వేషన్లను పునరుద్ధరిస్తాం

## కర్నాటకలో కాంగ్రెస్ హామీ




**బెంగళూర్, మార్చి 26:** త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న కర్నాటకలో ముస్లింల రిజర్వేషన్లపై అధికార బిజెపి, ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ మధ్య మాటల యుద్ధం ప్రారంభమైంది. కర్నాటకలో ఒబిసి కోటా కింద కల్పించిన 4 శాతం రిరర్వేషన్లను రద్దు చేస్తున్నట్లు ఇటీవలే అక్కడి బిజెపి ప్రభుత్వం ప్రకటించింది. కాగా, వచ్చే ఎన్నికల్లో తాము అధికారం చేపట్టిన వెంటనే ముస్లింల రిజర్వేషన్లను పునరుద్ధరిస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చింది. కర్నాటక పిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ ముస్లింలకు కల్పిస్తున్న 4 శాతం రిరజర్వేషన్లను రద్దు చేయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ఆస్తిని పంచినట్లు రిజర్వేషన్లను పంచవచ్చునని బిజెపి ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన విమర్శించారు. రిజర్వేషన్లు పొందడం మైనార్టీల హక్కు అని ఆయన అన్నారు. ముస్లింలకు తొలగించిన రిజర్వేషన్లను వొక్కళిగలు, వీరశైవ లింగాయత్‌లకు ఇస్తామని బిజెపి చెబుతుండగా, వాటిని ఆ వర్గాల వారు తిరస్కరిస్తున్నారని శివకుమార్ అన్నారు.

# అవయవ దానంపై పెరుగుతున్న అవగాహన



## ఐదువేలనుంచి 15వేలకుపైగా అవయవదానం రిజిస్ట్రేషన్లు

## అన్ని ప్రభుత్వరంగాల్లో నారీశక్తికి ప్రోత్సాహం

## శాంతిపరిరక్షక దళంలోను మహిళా బెటాలియన్

## మన్‌కీబాత్‌లో ప్రధానిమోడీ

**న్యూఢిల్లీ, మార్చి 26:** దేశంలో అవయవ దానంపై అవగాహన పెరుగుతున్నదని, మరింతగా దాతలు ముందుకు వస్తున్నారని ప్రధానమంత్రి నరేంద్రమోడీ పేర్కొన్నారు. ఒక వ్యక్తి అవయవాలను దానంచేయడంద్వారా ఎనిమిది మందికిప్రాణదానంచేసినట్లవుతుందని ఆయన అన్నారు. మన్‌కీబాత్ 99వ ఎపిసోడ్ సందర్భంగా ఆదివారం ఆయన రేడియోలో మాట్లాడుతూ అవయవదానానికి సంబంధించిన పరిమితులను కూడా సడలించి కొన్ని నిబంధనలను కూడా తొలగించినట్లు మోడీ చెప్పారు. అవయవదానానికి ఉన్న వయోపరిమితి 65 ఏళ్లను కూడా తొలగించామని, అలాగే దేశంలో ఎక్కడినుంచి అయినా సరే అవయవదానంకోసం రిజిష్టరుచేసుకోవచ్చని మోడీ వివరించారు. 2013 నాటికికేవలం ఐదువేల కేసులు మాత్రమే అవయవదానంకోసం రిజిస్టరు అయ్యాయని, అదే 2022 చివరినాటికి 15వేలకుపైగా రిజిస్ట్రేషన్లుజరిగాయని అన్నారు అవయవదానం ద్వారా ఎనిమిది తొమ్మిదిమందికి ప్రాణదానం చేసినట్లవుతుందని మోడీ గుర్తుచేసారు. మరణించిన తర్వాత అవయవాలను దానంచేసిన కుటుంబాలను ఈసందర్భంగా ప్రధాని గుర్తుచేసారు. అమృత్‌సర్ కేంద్రంగా ఉన్న దంపతులు 39 రోజులక్రితం చనిపోయిన తమ కుమార్తె అవయవాలను దానంచేసేందుకు ముందుకువచ్చి పలువురికి స్ఫూర్తినిచ్చారన్నారు. ఇలాంటి దాతలవల్లనే జీవిత ప్రాధాన్యత అర్థం అవుతుందని, ఇప్పటికీ దేశంలో అనేకమంది అవయవదాతలకోసం వేచిచూస్తున్నారని, ఆరోగ్యకర జీవితానికి ఇదొక మంచి కార్యాచరణ అని అన్నారు. ఇందుకోసం ఒకే విధమైన పాలసీని కూడా తీసుకు వస్తున్నట్లు తెలిపారు. కొవిడ్ కేసులు పెరుగు తున్నాయని, ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని కోరారు. స్వచ్ఛ ఇంధనరంగంలో భారత్ ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ప్రాధాన్యతను సాధించిందని అన్నారు. సౌర ఇంధన వ్యవస్థలో లక్ష్యాలను సాధించామని దేశంలో సౌర విద్యుత్ జిల్లాగా ఏర్పడిన మొట్టమొదటి జిల్లాగా దయ్యూ నమోదయిందని మోడీ పేర్కొన్నారు. సోలార్ ప్యానెళ్లద్వారా మరింతగా విద్యుత్‌ను దయ్యూలో ఉత్పత్తిచేస్తున్నారని, అవసరానికి మించి ఉత్పత్తి అవుతున్నదని, ఈ సోలార్‌ప్రాజెక్టు వల్ల 52 కోట్ల రూపాయలు ఆదా అయ్యాయని, పర్యావరణానికి కూడా మేలుజరిగిందనిఅన్నారు. ప్రభుత్వం నారీశక్తిని మరింతప్రోత్స హిస్తోందని, భారత అభివృద్ధి బాటలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆయన అన్నారు. తొలిమహిళా లోకోపైలట్ సురేఖా యాదవ్ ఇపుడు వందేభారత్ నడిపిన తొలి మహిళా పైలట్‌గా నిలిచారని ఆసియాలోనే ప్రథమ మహిళగా గుర్తింపుపొందారన్నారు. ది ఎలిఫెంట్ విష్పరర్స్ డాక్యుమెంటరీని నిర్మించి ఆస్కార్ అవార్డుసాధించిన నిర్మాత గునీత్ మోంగా, దర్శకురాలు కార్తీకి గోన్సాల్వెజ్ దేశప్రతిష్టను ఆస్కార్‌స్థాయికి తీసుకెళ్లారని కొనియాడారు. అలాగే ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాల్లో మహిళలు తుర్కియే భూకంపంలో విస్తృత సేవలు అందించారన్నారు. ఐక్యరాజ్యసమితి శాంతిపరిరక్షక దళాల్లో మహిళా ప్లాటూన్‌ను కూడా భారత్ ఏర్పాటుచేసిందన్నారు. కాశీ తమిళ్ సంగమమం ద్వారా వారణాసి తమిళనాడులమధ్య అనుబంధాలు పెంపొందాయని గుర్తుచేసారు. అలాగే రానున్న ఏప్రిల్‌నెల 17 నుంచి 30 తేదీలమధ్య సౌరాష్ట్ర తమిళ్ సంగమమం నిర్వహిస్తామని మోడీ చెప్పారు. ఇలాంటి కార్యక్రమాలే ఏక్‌భారత్ శ్రేష్టభారత్‌కు స్ఫూర్తినిచ్చేవిధంగా ఉంటాయన్నారు. ముఘల్ చక్రవర్తులను తిప్పికొట్టిన అస్సామీస్ జనరల్ లచిత్ బోర్ఫుఖాన్‌పై నిర్వహించిన వ్యాసరచనపోటీల్లో 45 లక్షలమంది వ్యాసాలను పంపించారని, గిన్నిస్‌బుక్‌ల్లో రికార్డు అయిందని అన్నారు. 23 భాషలనుంచి వ్యాసాలు వచ్చాయని ప్రధాని పేర్కొన్నారు. కాశ్మీర్‌లో సాగుచేస్తున్న కుంకుమ పువ్వుకు ఇపుడు దేశంలోనే కాకుండా విదేశాల్లోకూడా భారీ డిమాండ్ ఉందని, దీనివల్ల జమ్ముకాశ్మీర్‌లోని భద్రావత్ ప్రాంతాలరైతులకు ఎంతో గిట్టుబాటు అవుతుందన్నారు. అలాగే కుప్వారాలో మహాశార్ద ప్రాచీన ఆలయాన్ని ఇటీవలే ప్రారంభించారన్నారు. శారదాపీఠ్‌ను సందర్శించే మార్గంలోనే ఈ దేవాలయం నిర్మితమయిందని స్థానిక ప్రజలే ఈ దేవాలయ నిర్మాణానికి సహకరించారన్నారు. వచ్చేనెలలో జరిగే మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్‌కు ప్రజలు సలహాలు సూచనలు ఇవ్వాలని మోడీ సూచించారు.

# సునామీలను పుట్టించే ఆయుధం తయారీ

## ఉత్తర కొరియా కిమ్ జాంగ్ హెచ్చరిక



**ప్యాంగాంగ్, మార్చి 26:** కొత్త ఆయుధాలను ఎప్పటికప్పుడు తయారుచేస్తూ ప్రపంచంలో ఉత్తర కొరియా ప్రకంపనలు సృష్టించడం మామూలే. ఇప్పుడు తాజాగా మరో అణు ఆయుధంతో ముందుకొచ్చింది. ఏకంగా సునామినే పుట్టించగల అండర్ వాటర్ డ్రోన్‌ను తయారు చేశారు. కొత్త ఆయుధాలను ఎప్పటికప్పుడు తయారుచేస్తూ ప్రపంచంలో ఉత్తర కొరియా ప్రకంపనలు సృష్టించడం మామూలే. ఇప్పుడు తాజాగా మరో న్యూక్లియర్ ఆయుధంతో ముందుకొచ్చింది. ఏకంగా సునామినే పుట్టించగల అండర్ వాటర్ డ్రోన్‌ను తయారు చేశారు. అయినా ఈ ఆయుధాన్ని విజయవంతంగా పరీక్షించామని ఉత్తర కొరియా ప్రకటించింది. ఈ ఆయుధం వల్ల భారీ సునామీలు పుట్టించి తీరంలో నౌకాశ్రయాలను, సముద్రం మధ్యలో శత్రు నౌకలను నాశనం చేయగల సామర్థ్యం తమకు ఉందని తెలిపింది. తమ దేశం రేడియోయాక్టివ్ సునామీని సృష్టిస్తుందని ఆ దేశ అధ్యక్షుడు కిమ్‌జోంగ్ ఉన్ హెచ్చరిక సందేశం పంపించాడు. ఒకవేళ అదే నిజమైతే రష్యా తర్వాత అత్యధిక అణు సామర్థ్యమున్న రెండో దేశంగా ఉత్తర కొరియా మారుతుంది. ఇలాంటి డ్రోన్లను ప్రయోగిస్తే సముద్ర మట్టం అనుహ్యంగా పెరిగి పరిసర ప్రాంతాలను పూర్తిగా ముంచెత్తే అవకాశం ఉంటుంది. అమెరికాపై అణుదాడి సామర్థ్యాన్ని పెంచుకునేందుకు ఉత్తరకొరియా ప్రయత్నిస్తుందనేది ఆ దేశం చేసే కసరత్తులు చూస్తే తెలుస్తోంది. పరీక్షలో న్యూక్లియర్ వార్‌హెడ్‌లతో అతికించిన క్రూయిజ్ క్షిపణులు కూడా ఉన్నాయని అధికారిక కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ తెలిపింది. సముద్రం నీటి అడుగున డ్రోన్ పేలుడుకు ముందు దాని తూర్పు తీరంలో దాదాపు 60 గంటలపాటు ప్రయాణించిందని నార్త్ కొరియా పేర్కొంది. దక్షిణ కొరియాతో సంయుక్తంగా సైనిక విన్యాసాలకు పాల్పడితే తాము పసిఫిక్ మహాసముద్రాన్ని ఫైరింగ్‌రేంజ్‌గా మారుస్తామని ఉత్తరకొరియా హెచ్చరించింది. అయితే ఆ డ్రోన్‌కు అంత సామర్థ్యం లేదని కొంత మంది నిపుణులు చెబుతున్నారు. అమెరికాతో సంయుక్త సైనిక విన్యాసాలు చేస్తున్న దక్షిణ కొరియాను బెదిరించేందుకే ఇలాంటి ప్రకటన చేసి ఉంటారని భావిస్తున్నారు.

# అనర్హత వేటుతో ట్విటర్ బయోను మార్చిన రాహుల్ గాంధీ

**న్యూఢిల్లీ, మార్చి26:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన అనంతరం రాహుల్ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. గతంలో మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎంపి అని ఉండగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీపై పార్లమెంటు సభ్యునిగా అనర్హత వేటు పడిన అనంతరం రాహుల్ తన ట్విటర్ బయోలో మార్పులు చేశారు. గతంలో మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, ఎంపి అని ఉండగా ఇప్పుడు దానిని మెంబర్ ఆఫ్ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్, డిస్‌క్వాలిఫైడ్ ఎంపిగా మార్చుకున్నారు. ప్రధాని నరేంద్ర మోడీని ఇంటిపేరుతో దూషించిన కేసులో మార్చి 23న సూరత్ కోర్టు రాహుల్‌గాంధీకి రెండేళ్ల జైలు శిక్ష విధించిన క్రమంలో ఆయనపై అనర్హత వేటు పడింది. అయితే రాహుల్ సుప్రీంకోర్టులో ఈ తీర్పును సవాలు చేస్తూ ఇంకా ఎటువంటి పిటిషన్ దాఖలు చేయలేదు. మరోవైపు రాహుల్‌గాంధీపై అనర్హత వేటు వేయడాన్ని నిరసిస్తూ ఈ రోజు కాంగ్రెస్ దేశవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతోంది. ఢిల్లీలోని రాజ్‌ఘాట్ వద్ద సత్యాగ్రహ దీక్షను ప్రారంభించింది. పోలీసుల అనుమతి లేనప్పటికీ దీక్షలో కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున్‌ఖర్గే, పార్టీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ, సీనియర్ నేత జైరాంరమేష్, కెసి వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు. దీంతో ఆ ప్రాంతంలో పోలీసులు భారీగా మోహరించారు. రాజ్‌ఘాట్ వదనద 144 సెక్షన్ అమల్లో ఉందని ఇప్పటికే పోలీసులు తెలిపారు. కాగా రాహుల్ గాంధీపై అనర్హత వేటుకు సంఘీభావంగా దేశవ్యాప్తంగా గాంధీ విగ్రహాల ఎదుట నిరసన చేపట్టాలని కాంగ్రెస్ పిలుపునిచ్చింది.

# జైలునుంచి వస్తే నాప్రాణాలకు ముప్పు

## సబర్మతిజైలులో భీష్మించుకున్న గ్యాంగ్‌స్టర్ ఆతిక్ అహ్మద్

**సాబర్మతి:మార్చి 26:** గ్యాంగ్‌స్టర్‌గా చెలామణి అయి రాజకీయాల్లోకివచ్చిన మాజీ ఎంపి మాజీ ఎమ్మెల్యే ఇపుడు తనకు ప్రాణహాని ఉందని భయపడుతున్నాడు. గుజరాత్‌లోని సాబర్మతిజైలులో ఉన్న ఆతిక్ అహ్మద్‌ను ట్రాన్సిట్ వారంటపై ఉత్తరప్రదేశ్ కోర్టులో హాజరుపరిచేందుకు యుపి పోలీసులు జైలు అధికారులవద్దకు వచ్చారు. అయితే యుపి పోలీసులు తనను తీసుకెళ్లడంద్వారా రోడ్డుప్రమాదం తరహాలో కానీ లేదా ఎన్‌కౌంటర్ అయినాచేస్తారని ఆతిక్ అహ్మద్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసి తాను జైలు దాటి బయటకు వెళ్లనని తనకు మినహాయింపు ఇవ్వాలని, విడియోకాన్ఫరెన్స్‌ద్వారా విచారణ జరిపించాలని అభ్యర్థించాడు. ఉమేష్‌పాల్ కిడ్నాప్ హత్యకు సంబంధించి ఆతిక్ అహ్మద్‌పై నమోదయిన కేసులో విచారణజరుగుతోంది. ఈనెల 28వ తేదీ కోర్టుకు హాజరుకావాల్సి ఉంది. ఈకేసులో కీలక నిందితుడు ఈనెల్లోనే ఎన్‌కౌంటర్‌లో హతుడయ్యాడు. 60 ఏళ్ల మాజీ ఎంపి సుప్రీంకోర్టు ఉత్తర్వులమేరకే యూపినుంచి గుజరాత్ సాబర్మతి జైలుకు తరలించారు. ఇపుడు జైలునుంచి బయటకు రానని మొండికేసి కూర్చున్నాడు. బిఎస్‌పి ఎమ్మెల్యే రాజుపాల్ హత్యకేసులో ఆతిక్ అహ్మద్‌ప్రధాన నిందితుడు. 2005లో ఈ హత్యజరిగింది. అలాగే ఈకేసులో కీలక సాక్షి ఉమేష్‌పాల్ హత్యకేసులో కూడా ఆతిక్ అహ్మద్ నిందితుడే. ఉమేష్‌ను కిడ్నాప్‌చేసి ఆ తర్వాతవిడిచిపెట్టారు. విచారణ చివరిరోజున అంటే ఫిబ్రవరి 24 వతేదీ ఉమేష్‌ను హత్యచేసారు. ఈ సంఘటనపై యుపి ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించి రాష్ట్రంలో క్రైమ్ సిండికేట్లను ధ్వంసంచేస్తామని కార్యాచరణ ప్రారంభించారు. ఈనెల 14వ తేదీ ఉమేష్‌పాల్‌పై మొదటి బుల్లెట్‌ప్రయోగించాడని చెపుతున్న విజయ్‌చౌదరి అలియాస్ ఉస్మాన్‌ను ప్రయాగరాజ్‌పోలీసులు ఎన్‌కౌంటర్‌చేసారు. మాజీ ఎంపి, ఐదుసార్లు ఎమ్మెల్యేగాపనిచేసిన ఆతిక్ అహ్మద్‌పై ఉత్తరప్రదేశ్‌లో సుమారు 100కుపైగా కేసులు నమోదయ్యాయి. ఇపుడు ఆతిక్‌ను రక్షించేందుకు ఆయన తరపు లాయర్లు ఉత్తరప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలుచేయనున్నారు. విడియో కాన్ఫరెన్స్‌ద్వారా విచారణజరిపించాలని అభ్యర్థించేందుకు పిటిషన్ దాఖలుచేస్తున్నారు. అంతేకాకుండా జైలునుంచి బయటికి తీసుకువస్తే సుమారు 30 గంటలపాటు ప్రయాణంచేయాల్సి ఉంటుందని, మధ్యలోపోలీసులు ఎన్‌కౌంటర్ అయినా చేయవచ్చని, లేదా రోడ్డుప్రమాదం సృష్టించి అయినా తమ క్లయింట్‌కు ప్రాణహాని తలపెట్టవచ్చని ఆయన పిటిషన్ దాఖలుచేసారు. అందువల్ల జైలునుంచి విచారణకు హాజరయ్యేందుకు మినహాయింపునిచ్చి విడియోకాన్ఫరెన్స్‌ద్వారా విచారించేందుకు అనుమతించాలని ఆయన పిటిషన్ దాఖలుచేసారు. అలాగే కోర్టు నిర్ణయాన్ని కూడా విడియోకాన్ఫరెన్స్ విచారణలోనేప్రకటించాలని న్యాయవాది విజ్ఞప్తిచేసారు.



# ఒక్కరోజులో కరోనా కేసులు 1890, మృతి ఏడుగురు

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,47,04,147

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చ్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 1890 కేసులు నమోదయ్యాయి. మృతి ఏడుగురు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,47,04,147కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,63,883 మంది కోలుకోగా 9433 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,831కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.79 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,41,457కి చేరగా,79,91,066 మంది వరకు కోలుకున్నారు.1,48,435మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,33,605కి చేరింది.అందులో 67,59,694మంది కోలుకున్నారు.71,600మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,76,139కి చేరింది.అందులో 40,35,135 మంది కోలుకున్నారు.40,321మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,96,110కి చేరింది.అందులో 35,57,478 మంది కోలుకున్నారు. 38,050 మంది మరణించారు.

# నిన్న రాహుల్..ఇక సంజయ్‌రౌత్ వంతు

## సభా హక్కుల ఉల్లంఘన కింద అనర్హతవేటుకు కసరత్తు

**ముంబయి, మార్చి 26:** దొంగలందరికీ మోడీపేర్లే ఎందుకుంటాయో అన్న ఎన్నికలప్రచారం వ్యాఖ్యలపై రాహుల్ గాంధీ అనర్హత వేటు పొందిన తర్వాత ఇపుడు శివసేన థాకరే వర్గం రాజ్యసభ సభ్యుడు సంజయ్‌రౌత్‌పైనా అనర్హత వేటు సిద్ధం అవుతోంది. రాష్ట్ర అసెంబ్లీ సభ్యులందరినీ దొంగల ముఠా అని చోర్ మండల్ అని వ్యాఖ్యలుచేసినందుకుగాను రౌత్‌పై సభా హక్కుల ఉల్లంఘన తీర్మానాన్ని ప్రవేశపెట్టి ఆమోదించారు. అయితే రౌత్ రాజ్యసభ సభ్యులు కావడంతో ఈ తీర్మానాన్ని రాజ్యసభ ఛైర్మన్‌కు పంపించి తదుపరి చర్యలు తీసుకోవాలని అసెంబ్లీస్పీకర్ నర్వేకర్ రాజ్యసభ ఛైర్మన్‌ను కోరారు. అయితే సంజయ్‌రౌత్ మాత్రం తన వ్యాఖ్యలు తప్పుగా ప్రచారంలోకి వచ్చాయని, బాలాసాహెబ్ స్థాపించిన శివసేననుంచి 40 మంది ఎమ్మెల్యేలు షిండేవర్గంలోకి వెళ్లి థాకరేను వెన్నుపోటు పొడిచారని, వారిని మాత్రమే తాను దొంగలముఠా అని పేర్కొన్నట్లు తెలిపారు. అసెంబ్లీలో అందరినీ తాను దొంగల ముఠా అని ఎప్పుడూ అనలేదని అన్నారు. అయినప్పటికీ కూడా ఎమ్మెల్యేల డిమాండ్‌తో సభా హక్కుల ఉల్లంఘన తీర్మానం ప్రవేశపెట్టి ఆమోదించారు. ఇందుకోసం ముందు రౌత్ వ్యాఖ్యలకు వివరణ ఇవ్వాలని కోరినట్లు నర్వేకర్ తెలిపారు. పదేపదే వ్యవధి కావాలనికోరారని, తర్వాత సంజయ్‌రౌత్‌ఇచ్చిన వివరణ కూడా సంతృప్తికరంగా లేదని అందువల్లనే సభా హక్కుల ఉల్లంగన తీర్మానం ఆమోదించి ఈ తీర్మానాన్ని చర్యలనిమిత్తం రాజ్యసభ ఛైర్మన్‌కు పంపించినట్లు తెలిపారు.

# ప్యారిస్ కొంగను సాకిన యువకునికి అటవీశాఖ సమన్లు

## కొంగను స్వాధీనంచేసుకుని పక్షుల కేంద్రంలో వదిలిన అధికారులు

**అమేథి, మార్చి 26:** ఫిలిప్పీన్స్‌కు చెందిన అరుదైన కొంగ ఒకటి తీవ్ర గాయాలపాలయి తన వ్యవసాయ క్షేత్రంలో పడి ఉంటే సపర్యలుచేసి ఏడాదిగా కుటుంబసభ్యునిగా చూసుకుంటున్న యువకునికి అటవీశాఖ నోటీసులు జారీచేసింది. అంతేకాకుండా ఆతనిపై కేసునమోదుచేసి ఏప్రిల్ 4వ తేదీ హాజరుకావాలని సమన్లు జారీచేసారు. ఈనెల 21వ తేదీ ఉత్తరప్రదేశ్‌లోని అమేథి జిల్లాలోని మందఖా గ్రామస్తుటు ఆరిఫ్‌ఖాన్ గుర్జార్ ఈ కొంగను చేరదీసి బతికించాడు. ఇపుడు రానురాను కొంగ ఆతనితోపాటే ఆతని పొలాలకు కూడా వెళుతోంది. ఒక కుటుంబసభ్యురాలిగా మారిపోయింది. ఈ సమాచారం ఆనోటా ఈనోటా విన్న రాయ్‌బరేలి డివిజన్ అటవీశాఖ అధికారులు వెంటనే గ్రామానికి వచ్చి సారస్‌కొంగను తమ వెంట తీసుకునిపోయి సమస్‌పూర్ శాంక్చువరీలో వదిలిపెట్టారు. దీనివల్ల ఆ కొంగ ఇపుడు స్వేచ్ఛావాతావరణంలో జీవిస్తుందని వారంటున్నారు. వన్యమృగసంరక్షణ చట్టంలోని సరైన సెక్షన్లప్రకారం ఆతనిపై కేసునమోదుచేస్తామన్నారు. ఈ కొంగను తీసుకెళ్లిన మరుసటిరోజే సమాజ్‌వాదిపార్టీ చీఫ్ అఃలేష్ యాదవ్ మాట్లాడుతూ అటవీశాఖ అధికారుల చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. ప్రధాని నివాసంలో ఉన్న నెమళ్లను తీసుకెళ్లే ధైర్యం ఏ అదికారికి అయినా ఉందా అని ప్రశ్నించారు. మీడియాతో మాట్లాడుతున్న సమయంలో అఃలేష్ వెంట గుర్జార్‌కూడా ఉన్నాడు. ఎర్రటి తలతో ఉన్న ఈ అరుదైన కొంగతో గుర్జార్‌స్నేహాన్ని తాను స్వయంగాచూసానని, ఎలాంటి హాని తలపెట్టకుండా కుటుంబసభ్యురాలిగాచూస్తుంటే ఇపుడు వారిని విడదీశారని దుయ్యబట్టారు.






Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.